తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75, పేజీలు : 10+6 వెల : 8.00




పూర్తిగా కాలిన బస్సు

# టైరు పేలి బస్సు దగ్ధం: ప్రయాణికులు క్షేమం

**శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శింగనమల మరువకొమ్మ సమీపంలో శనివారం తెల్లవారు జామున ఒక ప్రైవేట్ బస్సు టైరు పేలి పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికుల తెలిపిన వివరాల మేరకు.. బెంగుళూరు నుంచి బనగానపల్లికి వెళ్తుండగా శింగనమల పరిధిలో తాడిపత్రి ప్రదాన రహదారిపై అకస్మాత్తుగా టైరు అంటుకోవడంతో బస్సు డ్రైవర్ గమనించి తెల్లవారు జామున 3:45 సమయంలో బస్సులో ఉన్న 29 మంది ప్రయాణికులను సురక్షితంగా బస్సు నుంచి దించేశారు. అనంతరం ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు.

# సిఎం జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారు..

≫ సిఎం జగన్‌కు దమ్ముంది, తన పాలనపై నమ్మకం ఉందందన్నారు. అందుకే ఏడు లక్షల మంది సర్వేలో పాల్గొంటున్నా రన్నారు. ప్రజలంతా మాప్రభుత్వానికి మద్దతు తెలపుతున్నారన్నారు. గృహసారధులు జగనన్న సైనికుల మాదిరిగా పని చేస్తున్నారన్నారు. సీఎం జగన్ మీదనమ్మకంతో అన్ని వర్గాల వారు ఉన్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ పట్ల ప్రజల్లో మంచి నమ్మకం ఉందన్నారు. వాలంటీర్ల సేవలను వారు మెచ్చుకుంటున్నారన్నారు. గతంలో ఏఆఫీసు చుట్టూ తిరిగినా పనిజరగలేదని ప్రజలు చెప్తున్నా రన్నారు. జగనన్న పాలనలో గడప దాటకుండానే అన్ని పనులు వాలంటీర్లు ద్వారా జరుగుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న స్టిక్కర్లు మీద చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇక్కడ కూడా కుళ్ళుతో పడిచస్తున్నారన్నారు. ఓ 10ఇళ్ళకు టీడీపీ, జనసేన కార్యకర్తలు వెళ్ళి స్టిక్కర్లు అంటించి. వాటిని తమ ప్రసారమాధ్యమాల్లో చూపించి విషప్రచారానికి పాల్పడుతున్నారు. తమ సెల్ఫ్‌గోల్‌ను తామే చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రానికి పట్టిన రాచపుండు చంద్రబాబు అన్నారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కుని హైదరాబాద్‌నుంచి పారిపోయి వచ్చాడన్నారు. యువతకు నిరుద్యోగ భృతి, రైతులకు రుణమాఫీ పేరుతో మోసం చేసాడన్నారు. జగన్ తనపాలనలో అందరికి న్యాయం చేసాడన్నారు. అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు.

# గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ హత్య

## ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ఆగంతకుల కాల్పులు : ముగ్గురు షూటర్ల అరెస్ట్

**లఖ్నో, ఏప్రిల్ 15:** ఉత్తర్‌ప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్య కేసులో నిందితుడు గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ హత్యకు గురయ్యాడు. అతీక్‌తోపాటు అతని సోదరుడు అష్రఫ్‌ను కూడా ఆగంతకులు కాల్చి చంపారు. జైలు నుంచి మెడికల్ చెకప్ కోసం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా..గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం ఈ సంఘటన జరిగింది. కాల్పులు జరిపిన ముగ్గురు షూటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో మాన్‌సింగ్ అనే పోలీస్ కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతీక్ కుమారుడు అసద్‌ను గురువారం పోలీసులు ఎన్‌కౌంటర్‌లో హతమార్చిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌తోపాటు అతీక్ అనుచరుడు గుల్హామ్ కూడా హతమయ్యాడు. ఝాన్సీలో రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టిఎఫ్) పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో వారిద్దరూ హతమయ్యారు. ఆ సమయంలో అతీక్ అహ్మద్‌ను ప్రయాగ్‌రాజ్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 284236
2nd Prize Rs.7000/- 43196
3rd Prize Rs.3500/-
09979 22083 28343 47577 49643
52776 70999 85321 96320 99215
4th Prize Rs.200/-
0036 3368 4292 4376 4612 5135 8334
9143 9441 9535
5th Prize Rs.100/-
0627 2608 4076 4299 5037 5695 8139
8706 9151 9518
6th Prize Rs.50/-
0156 1837 3347 4802 6145 8145 9141
0278 1979 3354 5006 6341 8201 9164
0358 2047 3417 5070 6497 8265 9228
0559 2069 3423 5186 6712 8363 9350
0565 2156 3455 5374 6834 8434 9529
0648 2344 3537 5407 7504 8482 9533
0706 2401 3684 5562 7539 8615 9553
0928 2576 3781 5581 7575 8648 9614
1165 2578 3802 5584 7596 8697 9803
1353 2649 3845 5698 7605 8727 9868
1542 2898 3847 5703 7926 8901
1562 3013 4022 5790 7928 8914
1660 3092 4476 6032 8000 9080
1806 3228 4560 6049 8022 9113
1811 3241 4708 6109 8031 9120

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 128648
2nd Prize Rs.7000/- 46057
3rd Prize Rs.3500/-
05405 05847 12004 13842 30503
32227 32414 54142 67308 87338
4th Prize Rs.200/-
0960 1628 1861 2887 2940 3869 7085
8363 8677 9812
5th Prize Rs.100/-
1229 2573 3299 3478 3958 5020 6525
8546 9212 9298
6th Prize Rs.50/-
0224 2111 3317 5475 6567 8049 9232
0310 2174 3350 5484 6596 8105 9236
0752 2274 3601 5486 6614 8239 9328
0772 2334 3762 5602 6701 8334 9337
0983 2473 4088 5784 6823 8385 9395
1081 2581 4129 5901 7166 8399 9508
1194 2596 4179 5948 7227 8443 9526
1292 2635 4587 6141 7249 8516 9635
1380 2706 4620 6174 7365 8767 9893
1406 2782 4632 6219 7416 8790 9955
1496 2800 4709 6298 7440 8854
1504 2841 4744 6329 7502 8967
1571 2909 5041 6403 7581 8981
1783 2982 5181 6457 7607 9014
2100 3129 5189 6516 7617 9120

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 314795
2nd Prize Rs.7000/- 20227
3rd Prize Rs.3500/-
14032 16730 27586 28385 57819
58224 60307 65826 83786 93931
4th Prize Rs.200/-
1253 3474 3950 4804 6462 6467 7987
8324 9016 9412
5th Prize Rs.100/-
0478 0951 2406 2876 3250 5458 5985
6342 7034 7387
6th Prize Rs.50/-
0012 1207 2018 3811 5126 7424 8762
0271 1278 2037 3840 5177 7530 8993
0327 1301 2133 3851 5263 7581 8995
0379 1316 2183 3874 5349 7607 9049
0422 1362 2300 3903 5635 7728 9072
0429 1363 2449 4023 5793 7944 9155
0454 1588 2453 4098 5921 7997 9272
0625 1597 2505 4124 6128 8104 9695
0655 1624 2590 4265 6172 8226 9809
0752 1639 2638 4288 6186 8274 9966
0810 1654 2713 4811 6279 8280
0831 1745 2854 4854 6331 8334
0890 1866 3344 4960 6337 8338
0938 1921 3525 5084 6831 8353
1097 1986 3710 5100 6918 8535

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 573587
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
04215 23877 35193 35479 44005
58381 59353 65490 69976 95111
4th Prize Rs.200/-
0038 0089 0816 1863 5969 6850 8418
8939 9078 9334
5th Prize Rs.100/-
0278 0559 2415 2486 3110 5272 6527
6948 7550 8093
6th Prize Rs.50/-
0033 2124 3913 5126 5966 7455 9159
0035 2125 4033 5241 6272 7888 9347
0252 2387 4223 5291 6285 8022 9437
0462 2431 4266 5312 6414 8181 9463
0499 2446 4454 5361 6490 8189 9569
0728 2641 4532 5414 6565 8343 9596
1025 2648 4560 5429 6899 8359 9653
1079 2669 4591 5486 7057 8395 9674
1184 2825 4606 5528 7075 8762 9808
1222 2968 4648 5538 7149 8844 9943
1600 3029 4659 5552 7163 8884
1662 3364 4866 5617 7193 8979
1677 3641 5038 5683 7278 8982
1897 3788 5061 5685 7371 9077
1940 3814 5117 5783 7447 9094

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 452639
2nd Prize Rs.7000/- 42503
3rd Prize Rs.3500/-
08394 34930 59450 66614 69906
72262 73097 78604 79202 94819
4th Prize Rs.200/-
0388 1447 3201 4701 6317 6645 6859
7252 7735 9313
5th Prize Rs.100/-
1631 1804 2939 4055 5399 5814 6402
6628 6896 8879
6th Prize Rs.50/-
0032 1140 2574 4438 6558 7634 8453
0064 1232 2805 4461 6562 7643 8531
0110 1285 2847 4480 6564 7676 8692
0329 1437 3136 4672 6617 7717 8761
0449 1784 3643 4700 6664 7789 9271
0494 1794 3651 4808 6832 7847 9395
0554 1855 3668 4813 6854 7852 9423
0570 1936 3705 4847 6934 7853 9620
0638 2014 3719 4975 7308 7880 9649
0652 2015 3818 5089 7407 7948 9995
0733 2125 3908 5119 7546 7952
0747 2185 4107 5149 7553 8183
0832 2214 4138 5312 7555 8187
0879 2368 4396 5603 7570 8368
1085 2490 4404 5896 7614 8382

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 827452
2nd Prize Rs.7000/- 46715
3rd Prize Rs.3500/-
01315 12109 13912 30530 39253
46251 59689 80210 90244 95156
4th Prize Rs.200/-
0475 0776 1303 2699 5391 5625 6687
7441 8604 9902
5th Prize Rs.100/-
0401 1515 2307 4153 7321 8260 8523
8634 9089 9622
6th Prize Rs.50/-
0138 1928 3018 4784 6169 7391 8253
0166 2000 3085 4847 6184 7410 8450
0221 2034 3117 4969 6254 7467 8589
0335 2072 3186 5061 6277 7482 8639
0511 2134 3352 5063 6365 7526 8830
0575 2191 3368 5222 6373 7678 9017
0647 2237 3605 5229 6505 7682 9235
0674 2396 3818 5407 6837 7768 9609
0750 2491 4122 5469 6842 7804 9859
0899 2564 4355 5518 6871 7818 9914
1418 2642 4403 5525 6905 7906
1477 2644 4518 5667 6960 7965
1634 2696 4536 6008 7043 8073
1677 2773 4634 6135 7155 8117
1766 3010 4732 6138 7192 8161

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 985175
2nd Prize Rs.7000/- 88304
3rd Prize Rs.3500/-
03157 36916 39360 64964 69087
72191 77324 78849 89883 94659
4th Prize Rs.200/-
0780 0830 1839 2179 3208 3714 4501
7079 7085 9922
5th Prize Rs.100/-
1022 1203 1822 3389 3816 3941 4235
4653 8242 8806
6th Prize Rs.50/-
0026 1255 2848 4296 5819 7883 9201
0108 1353 3134 4339 5853 8016 9233
0274 1385 3172 4489 5869 8051 9256
0275 1631 3262 4601 6620 8153 9392
0308 1709 3267 4691 7041 8160 9444
0369 1730 3299 4711 7083 8364 9482
0439 1752 3374 4830 7119 8435 9623
0717 2065 3394 4891 7155 8711 9631
0720 2076 3674 5027 7361 8794 9701
0824 2099 3696 5051 7406 8846 9815
0919 2538 3819 5117 7532 8866
0959 2611 3942 5192 7657 8994
0987 2612 4046 5200 7765 9112
1071 2661 4081 5236 7815 9178
1121 2843 4176 5465 7860 9184

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 551760
2nd Prize Rs.7000/- 81885
3rd Prize Rs.3500/-
00537 04022 16605 31008 39346
39459 55939 69023 85406 97483
4th Prize Rs.200/-
0206 2331 3656 4381 4724 6317 6416
6708 7050 8674
5th Prize Rs.100/-
0525 1489 4632 4877 5612 5778 8004
8722 9084 9365
6th Prize Rs.50/-
0376 1555 2919 3909 5169 7585 9136
0500 1560 3185 4203 5362 7640 9168
0514 1608 3213 4332 5450 7691 9292
0587 1920 3248 4343 5657 7727 9298
0672 2361 3397 4449 5686 7765 9379
0817 2362 3471 4506 5713 7775 9394
0850 2435 3513 4575 5826 7800 9457
0887 2500 3520 4642 5899 7874 9709
1002 2645 3526 4666 5991 8329 9981
1011 2754 3570 4829 6105 8822 9984
1064 2774 3576 4845 6581 8844
1074 2794 3595 4952 6632 8857
1126 2800 3642 4958 6900 8871
1349 2812 3764 5097 7006 8885
1453 2857 3797 5129 7154 9114

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 858544
2nd Prize Rs.7000/- 77965
3rd Prize Rs.3500/-
09376 29119 34360 61641 76447
87429 87793 89410 92121 98339
4th Prize Rs.200/-
0257 4083 4454 5525 6496 6527 7971
8040 9341 9525
5th Prize Rs.100/-
0518 2702 3502 3562 3817 4189 6735
7575 7997 8787
6th Prize Rs.50/-
0027 2152 3077 5216 6082 7377 9031
0118 2271 3139 5228 6123 7531 9092
0211 2495 3207 5424 6137 7973 9108
0230 2501 3305 5465 6429 8026 9134
0260 2528 3439 5470 6467 8080 9136
0349 2554 3653 5552 6534 8166 9385
0672 2610 3803 5571 6721 8171 9396
0865 2619 4064 5611 6738 8211 9507
0937 2669 4115 5639 6787 8308 9929
1203 2706 4574 5715 6857 8399 9954
1240 2906 4644 5781 7024 8468
1795 2952 4704 5907 7028 8566
1910 2997 4733 5934 7097 8577
2073 3005 4852 5980 7152 8630
2122 3058 5141 6046 7187 8676

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 734204
2nd Prize Rs.7000/- 46668
3rd Prize Rs.3500/-
06998 08168 09985 28402 29278
37186 39279 49941 56078 65008
4th Prize Rs.200/-
1314 1735 2094 2239 3987 6661 6688
7440 8176 8618
5th Prize Rs.100/-
0352 1969 2127 4177 4396 4699 7421
7874 8232 9026
6th Prize Rs.50/-
0029 1586 3114 4250 5588 6921 8735
0038 1685 3118 4335 5686 7005 8862
0146 1881 3122 4439 5721 7042 8872
0276 2132 3155 4549 5778 7355 8906
0319 2143 3258 4740 5790 7373 8908
0431 2191 3317 4758 6184 7523 9081
0566 2300 3363 4796 6270 7891 9354
0819 2401 3497 4799 6400 7897 9730
0870 2516 3596 4916 6422 7973 9890
0913 2552 3662 5054 6495 7975 9983
1283 2606 3712 5108 6581 8018
1467 2754 3725 5118 6585 8085
1484 2773 3772 5124 6655 8334
1486 2944 3927 5283 6818 8355
1517 2997 4037 5291 6891 8651

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 735809
2nd Prize Rs.7000/- 81719
3rd Prize Rs.3500/-
13665 24619 35348 46707 57513
68206 79519 79919 81428 92135
4th Prize Rs.200/-
2362 2429 3018 3800 4383 5848 5913
5987 6803 7050
5th Prize Rs.100/-
0485 1101 1650 2454 2716 3039 3717
4086 8564 9219
6th Prize Rs.50/-
0002 1114 2223 4023 6031 7696 8882
0005 1239 2236 4031 6140 7748 8920
0212 1468 2329 4188 6172 8058 8943
0428 1486 2334 4223 6689 8068 8984
0433 1488 2440 4224 6784 8074 9114
0651 1539 2534 4357 6796 8211 9277
0661 1636 2755 4663 6832 8281 9305
0668 1711 2978 4721 6961 8373 9729
0688 1764 3456 4986 7065 8379 9940
0689 1770 3489 5045 7257 8470 9944
0776 1829 3597 5395 7327 8496
0795 1899 3720 5738 7348 8508
0866 2109 3757 5866 7427 8574
0872 2147 3758 5916 7562 8694
0891 2210 3780 6018 7591 8751

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 434826
2nd Prize Rs.7000/- 67607
3rd Prize Rs.3500/-
12670 23275 23601 34569 45121
56522 56877 78322 89631 91332
4th Prize Rs.200/-
1256 1966 2972 3240 3548 4872 6856
7735 8226 9838
5th Prize Rs.100/-
0415 1101 1489 2907 3798 5709 5986
6167 6861 9255
6th Prize Rs.50/-
0229 1632 2865 4342 6357 7723 8864
0327 1730 2947 4398 6560 7728 8869
0403 1751 3017 4746 6770 7803 8995
0446 1777 3128 4787 6880 8052 9077
0465 1795 3132 5236 6889 8135 9387
0662 1846 3136 5265 6977 8194 9571
0856 1938 3201 5284 6993 8218 9638
0921 2354 3284 5399 7017 8295 9816
0967 2361 3421 5447 7032 8390 9849
1012 2445 3441 5570 7365 8397 9951
1064 2512 3461 5573 7394 8466
1089 2564 3937 5611 7415 8474
1440 2596 3965 5644 7460 8624
1511 2659 4301 5933 7467 8703
1619 2792 4321 5975 7623 8760

# రాష్ట్రంలో 3ఐటి కాన్సెప్ట్ సిటీలు

≫ జాతీయ స్థాయిలో కీలక గుర్తింపును పొందామన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలోను మంచి ఫలితాలను సాధించే దిశలో మనం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. కొపర్తి ఎలక్ట్రానిక్ పార్కును వేగవంతంగా అభివృద్ధి చేసే దిశలో కార్యాచరణ ఉండాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రం నుంచి ఐటీ నిపుణులను, ఎలక్ట్రానిక్స్‌లో నిష్ణాతులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్పోరేట్ రంగాలు గుర్తించే రీతిలో తీర్చిదిద్దాల్సి వుందన్నారు. దీంతో పాటుగా రాష్ట్రీయ మార్కెటింగ్ పెరగాలన్నారు. తద్వారా రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందడం జరుగుతుం దన్నారు. మన యువతకు అనుహ్యంగా ఉపాధిరంగంలో గుర్తింపు లభిస్తోందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతి చెందాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ, కొత్తగా వస్తున్న ఐటీ, ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు. దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థనుపూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్క్ ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు .సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్ తీసుకుని వెళ్ళేవిధంగా ఆలోచన చేసి ముందుకు సాగాలన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ .క్లౌడ్‌కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలాజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. దేశంలోనిఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు తెలిపారు.

# పద్మావతి వైద్యకళాశాల అభివృద్ధికి రూ.53.62కోట్లు


≫ఈ అనుమతి 2020 జనవరికి ముగిసిం దన్నారు. రెన్యువల్ చేసుకోవడానికి టిటిడి దరఖాస్తుచేసింది. ఎప్‌సిఆర్‌ఎ, రాష్ట్ర దేవాదాయశాఖ చట్టాల మధ్యఉన్న సాంకేతిక కారణాల వల్ల విరాళాల డిపాజిట్లపై వచ్చే వడ్డీని చూపించడంలో కొన్ని అభ్యంతరాలు తెలిపారు. ఇది సాంకేతిక కారణమని, లైసెన్స్ రెన్యూవల్‌కు చెల్లించిన 3కోట్ల రూపాయలు నిధులను తిరిగి పొందడానికి కేంద్ర హోంశాఖ ద్వారా కృషి చేస్తున్నామని ఛైర్మన్ వివరించారు. ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మేనెల 3నుండి 13వతేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇక టిటిడి అవసరాలకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12రకాల ఉత్పత్తులతో శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యం సమర్పించడం జరుగుతోందన్నారు. ఇకపై నిత్యాన్నప్రసాదాలకు ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని, ఇందుకు ధరల నిర్ణయంపై రైతుసాధికారసంస్థ, మార్క్‌ఫెడ్‌తో చర్చించేందుకు టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సనత్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కమిటీ ఏర్పాటు చేశారు. వేసవిలో భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తారని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. వేసవి సెలవుల్లో సామాన్యభక్తులకు సర్వదర్శనం సంతృప్తికరంగా కల్పించడమే తమ ధ్యేయమని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూ సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు కేటాయింపు కుదిస్తామన్నారు. తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతువారధి పనులకు ఇప్పటివరకు టిటిడి వాటాగా 287కోట్ల రూపాయలు విడుదలచేశామని, అవసరమైన నిధులను మంజూరుచేయడానికి బోర్డు ఆమోదించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డితెలిపారు. జూన్‌నెల 15తేదీకి శ్రీనివాససేతు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# బిజెపిని ఓడించడమే అసలైన దేశభక్తి

≫మ్యానికి నాలుగు మూల స్తంభాలైన లౌకిక వాదం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం అనే ఈ నాలుగు అంశాలకు ముప్పు వాటిల్లిందని చెప్పారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన గవర్నర్ వ్యవస్థ, సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వంటి వ్యవస్థలను రాజకీయ అంగాలుగా మారిపోయాయని చెప్పారు. తమకు అనుకూలంగా ఎవరు లేకపోయినా వారికి వ్యతిరేకంగా ఇవి పనిచేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను సైతం బిజెపిపై వాటిని వినియోగించుకుని తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కర్ణాటక, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మైనార్టీ ప్రభుత్వంగా ఉన్నప్పటికీ ఇతర పార్టీల నేతలను తీసుకుని అధికార పగ్గాలను చేపట్టిందని గుర్తు చేశారు. ఆర్థిక విధానాల్లోనూ కేంద్రం పేదలకు కొట్టి పెద్దలకు కట్టబెట్టే చర్యలు చేపడుతోందని విమర్శించారు. పేదలపైన భారాలు పెంచుతూ కార్పోరేట్ సంస్థలకు ఈ ఏడు సంవత్సరాల కాలంలో రూ.11 లక్షల కోట్లు మాఫీ చేసిందని గుర్తు చేశారు. పేదల ఆదాయాలు గణనీయంగా పడిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎనిమిది సంవత్సరాల్లో ఒకసారి కూడా కనీస వేతనాల్లో పెరుగుదల లేదని చెప్పారు. నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోయిం దన్నారు. ఇంత పెద్ద ఎత్తున అసమానతలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ప్రజల మధ్య మత విద్వేషాన్ని రగిల్చే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోందన్నారు. కర్ణాటకలోనూ ఇదే రకంగా మత విద్వేషాగ్నిని రగిల్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే బిజెపిని ఓడించడమే మార్గమని చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఉమేష్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు వరలక్ష్మి, ప్రకాష్, చిక్‌బళ్లాపురం, జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి... హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్15:** హైదరాబాద్ నగరం నడిబొడ్డున అత్యంత ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తూ... దేశ వ్యాప్తంగా ప్రశంసల పరంపర కొనసాగుతుంది. బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగి ఒక్కరోజైనా కాలేదు. ఇంతలో అవార్డును సొంతం చేసుకుంది. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నమోదు అయింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికేట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేరు మీద రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సమర్పించారు. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్థానం పొందటం అభినందనీయమని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. దేశ, విదేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులు ప్రసార మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు చెబుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రపంచ టూరిజం స్పాట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ, జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్, హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ డైరెక్టర్స్ శ్రీకాంత్, సుమన్ పల్లె తదితరులు పాల్గొన్నారు.



# లలితా జ్యుయెలరీలో బ్రహ్మాండమైన వజ్రాభరణాల ఎగ్జిబిషన్

## హైదరాబాద్, సోమాజిగూడలో తయారీ ధరకే వజ్రాభరణాలు, క్యారెట్‌కు రూ.4వేలు తగ్గింపు

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** హైదరాబాద్ కనీవిని ఎరుగని స్థాయిలో అతిపెద్ద వజ్రాభరణాల ప్రదర్శన ఇది బ్రేస్‌లెట్ జుమ్కీలు, ఉంగరాలు, వివాహసెట్ నగలు కొలువుతీరాయి కస్టమర్లు నాణ్యమైన వజ్రా భరణాలను తక్కువధరకు కొనుగోలు చేసేవిధంగా లలితా జ్యువెల్లరి ఈ వెసులుబాటును కల్పిస్తోంది. అరుదైన కలెక్షన్లు కలిగిన ఈ ఎగ్జిబిషన్ మిమ్మల్ని అమితంగా ఆకర్శిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రదర్శన ప్రతే ్యక ఏంటంటే వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ.4వేల తక్కువ అంతేకాకుండా ఇప్పటికే ఉన్న అతి తక్కువ వీఏ ఛార్జీలను ఇంకా తగ్గించాం వీఏ రూ. 999 మాత్రమే చిన్న ఉంగరాలు నుంచి పెద్ద నెక్లస్ వరకు అలాగే చెవిపోగులనుంచి బ్రేస్‌లెట్ గాజుల వరకు ప్రతి ఆభరణం ఎంతో ప్రత్యేకంగా తయారు చేసినవే హైదరాబాద్ కే మణిమాణిక్యంగా నిలిచే ప్రదర్శన ఇది. అన్ని నగలు వీవీఎస్ 1 క్వాలిటీ మరియు వీవీఎస్ క్వాలిటీతో ఉన్నవే ఈ-ఎఫ్ కలర్‌గ్రేడ్ కలిగినవి జి-హెచ్ వంటి తక్కువ గ్రేడ్ వజ్రాభరణాలను విక్రయించడం లేదు. లలితా జ్యువెల్లరి కస్టమర్ల కోసం స్నేహపూర్వకంగా బై బ్యాక్ పాలసీని అందిస్తోంది. వజ్రాభరణాలను 100 శాతం మార్చుకొవచ్చు. నగలుగా అయితే 90 శాతం నగదుగా 85 శాతం బైబ్యాగ్ వసతి కలదు.

# ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు

≫ అలానే టెక్కలిలో అఫ్‌షోర్ పనులు పూర్తిగా నిధులు కేటాయింపు, పాతపట్నం పరిధిలో గొట్టా బ్యారేజ్ వద్ద వినియోగించుకునేలా ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసిన వైనం. ఇవన్నీ కూడా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, పిరియా విజయ, పార్టీ పరిశీలకులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

**సిఎం పర్యటన విజయవంతం చేయాలి:** అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి మరియు ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ పేర్కొన్నారు. ఈ నెల 19న జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద నిర్మించనున్న పోర్టు శంకుస్థాపనకు బుధవారం విచ్చేస్తున్న సంగతి విధితమే. ఇందులో భాగంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో కలిసి శనివారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, అదనపు ఎస్పి టిపి.విఠలేశ్వర్, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ డాక్టర్ జి.జయదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటియాజమాన్య సంస్థ, మెప్మా పథక సంచాలకులు డాక్టర్ డి.వి. విద్యాసాగర్, జి.వి.చిట్టిరాజు, ఎం.త్రినాధరావు, రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కె.కాంతిమతి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త డాక్టర్ ఆర్.జయప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సాగర్ కుడికాలువకు నేటి నుంచి నీరు విడుదల

## -మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.. గత నాలుగు రోజులుగా ఈ విషయంపై సిఎం కార్యాలయ అధికారులు, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, తెలంగాణ అధికారులతో చర్చలు జరిపామన్నారు.. రెండు సార్లు సిఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసి మాట్లాడారన్నారు. పంట ఎండిపోతే, రైతులు ఆవేదన చెందుతారని, రైతుమోము మాడిపోతే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని , రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు.. రైతులు నష్టపోతే విలవిలలాడతామని అన్నారు. ప్రతిపక్షాలు వ్యక్తిగత విమర్శలు చేశారని ఆయన మండిపడ్డారు..ఆనాటి సిఎం చంద్రబాబు నోటుకు ఓటు కేసులో భయపడి మన భక్కులను వదిలేశారని విమర్శించారు. కొందరు కావాలని విమర్శిస్తున్నట్టు నేను మౌనంగా లేనని, కృష్ణా నీటి విడుదల అనేది రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. నీటి విడుదల కొంత ఇబ్బందికర పరిస్థితులు తలెత్తటంతో చర్చలు సఫలం అవ్వటానికి కొంత సమయం పట్టిందన్నారు. ఎల్లపుడూ రైతులకు అండగా ఉంటామన్నారు.. మంత్రితోపాటు రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కరరెడ్డి, పార్టీ రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, పల్నాడు జిల్లా వైకాపావాణిజ్యవిభాగం అధ్యక్షుడు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, మర్రి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

# బండి సంజయ్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్15:** తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. దేశంలోనే అత్యంత ఎత్తులో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకున్న సందర్భంగా బండి చేసిన విమర్శలు అర్థరహితమన్నారు. తనకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక... పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. టెన్త్ పేపర్ లీకేజీ ఘటనలో పట్టపగలు పట్టుబడిన దొంగ బండి సంజయ్ అని, దళితుల జనోద్ధారణ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించే నైతిక అర్హత ఆయనకు లేదన్నారు.

## వారం - వర్జ్యం

16-4-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
ఏకాదశి సా.05-01; శతభిషం తె.03-11
వర్జ్యం ఉ.11-30 ల 12-59
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సమస్యలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** వృధా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మిథునం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**సింహం:** విద్యార్థులకు విజయం. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం.

**ధనుస్సు:** విద్యార్థులకు విజయం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులుంటాయి.

**కుంభం:** పని వత్తిడి ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75, పేజీలు : 10+6వెల : 8.00

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం, 13 మంది మృతి 13లో
జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

## బిజెపిని ఓడించడమే అసలైన దేశభక్తి



### రాజ్యాంగ వ్యవస్థలన్నీ రాజకీయ అంగాలుగా మారాయి

### సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో :** బిజెపి హయాంలో ప్రజాస్వామ్యం రద్దు చేయబడుతోందని సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బిజెపిని ఓడించి దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎ న్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం ఉదయం బాగేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి డాక్టర్ అనిల్‌కుమార్ సిపిఎం అభ్యర్థిని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బాగే పల్లి పట్టణంలో నేషనల్ కాలేజీ నుంచి కెబిహెచ్‌గ్రౌండ్స్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనకు నియోజకవర్గం పరిధిలని అనేక గ్రామాల నుంచి పిల్లలు, 80 ఏళ్ల ముసలి వాళ్ల వరకు ఎర్రజెండాలను చేతపట్టుకుని కదం తొక్కారు. సిపిఎంకు జై అంటూ.. అనిల్ కుమార్‌ను గెలిపించుకుందామంటూ నినాదాలుచేస్తూ సాగిన ప్రదర్శనతో బాగేపల్లి పట్టణం ఎరుపెక్కింది. అనంతరం సిపిఎం చిక్‌బళ్లాపూర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో జెడిఎస్ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, మహ్మద్ నూరుల్లా సభల్లో పాల్గొని మద్దతునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏచూరి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో నున్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా రద్దుచేసే విధంగా ముందుకు పోతోందని విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వా ≫2

## రాష్ట్రంలో 3ఐటి కాన్సెప్ట్ సిటీలు

### పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో ఏర్పాటు

### భారీగా పెట్టుబడులకు ముందుకు వస్తున్న దేశ, విదేశీ సంస్థలు

### విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వర్సిటీ నిర్మాణం: సిఎం జగన్



**విజయవాడ.ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో ఐటి కాన్సెప్ట్ సిటీల నిర్మాణానికి సంబంధించి ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం పురోగతి దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వీటిలో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై దృష్టి సారిం చింది. విశాఖపట్టణం,తిరుపతి,బెంగుళూరుకు సమీపంలో ఉండే ప్రాం తంలోను ఈ సిటీలు ఏర్పాటు చేస్తున్నారు.రాష్ట్రంలో ఐటిరంగంలో యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేదిశలో మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు.అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల యువతకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో ఐటి సిటీలను ఏర్పాటు చేస్తున్నారు.ఇందుకు సంబంధించి ఐటి,పారిశ్రామిక రంగా లకు చెందిన అధికారులకు సీఎం జగన్ మౌలికాదేశాలు జారీ చేసారు. విశాఖ నగంలో ఇటీవల రెండురోజుల పాటు జీఐసీ సందర్భంలో పలు రాష్ట్రాలు, దేశాలకు చెందిన సంస్థలు ఐటి రంగంలో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.ఆ దిశలో ఆయా సంస్థలు అవగాహన ఒప్పందాలకు సైతం సిద్ధపడ్డాయి, అందువలన ఐటి సిటీలు ఏర్పాటు చేసే మూడు చోట్ల రెండు వేల ఎకరాల విస్తీరణలో స్థలాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులతో ఇంటార్ట్ అయిన సందర్భాలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందించారు.ఈ క్రమంలో అధికారులతో సీఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు.నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు. ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబంధించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. ఐటి పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు.అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం అమలు చేస్తున్నామనే విషయం అందరికి తెలియాలన్నారు. వర్క్ ఫ్రం హోమ్ కాన్సెప్ట్‌పై ఇప్పుడు అవరెనెస్ పెరిగిందన్నారు,ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి,సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్నివిధాలుగా సహకారమందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో జీఐసీలో భారీగా పెట్టుబడుల పెట్టేందుకు విదేశీ,దేశీయ సంస్థలు ముందుకు వచ్చాయన్నారు.గ్రీన్ ఎనర్జీ రంగంలోను, ఐటరంగంలోను,ఇతర ప్రాధాన్యత రంగాల్లో ఎంఓయులు జరిగాయన్నారు. పర్యాటక రంగాల్లోను పెట్టుబడులకు ముందు వచ్చారన్నారు. ఏరంగంతోనైనా ఇన్ఫర్మేషన్ టెక్నాలాజీ రంగం అనుసంధానమయ్యే సందర్భాలున్నాయన్నారు.నూతన పరిశ్రమలో 75శాతం అవకాశాలు స్థానికలకు కల్పిస్తున్నారు.కేంద్రం పారిశ్రామికరణ దిశలో మనం చేస్తున్న కృషిని అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం 45నెలల వ్యవధిలో మనం అనేక రంగాల్లో ≫2



## ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు

### మా విధానంలో మార్పేమీ లేదు

### ప్రజాప్రయోజనాలకే పెద్దపీట

### మీడియాతో మంత్రి బొత్స

**శ్రీకాకుళం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విషయంలో మా పార్టీ, ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేశారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని ఆనందమయి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్, శాసనసభాపతి తమ్మినేని సీతారాం, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు హాజరయ్యారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ వద్దని కోరుతూ ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ పలుమార్లు కేంద్రానికి నివేదించారని అన్నారు. పక్క రాష్ట్రం వాళ్లు హడావిడి చేయగానే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గిందంటూ అసత్య ప్రచారాలు చేయడంలో విపక్షాలకు విజ్ఞత ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌పై గతంలో జరిగిన హత్యాయత్నంపై కోడికత్తి పేరుతో చంద్రబాబునాయుడు, ఎల్లోమీడియా మళ్లీ కథలు అల్లి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. గతంలో చంద్రబాబుపై అలిపిరిలో మావోయిస్టులు దాడి చేశారని చెబితే మేము ఏమైనా కాదన్నామా? మీకు మీరుగా బాంబులు వేయించుకున్నారన్నామా? పదవుల కోసం, అధికారం కోసం కొత్తకథలు అల్లే మీకు ఆ సానుభూతి ఏమైనా పని చేసిందా?అని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తుంటారని ఎవరు తమకు మేలు చేస్తారో? ఎవరు కీడు చేస్తారో వివేకంతో గ్రహించి ఎన్నికల్లో ఓట్లు వేస్తారని అందువల్లే గత ఎన్నికల్లో మీకు ఘోర పరాజయం తప్పలేదన్నారు. భావనపాడు పోర్టుని ఈ ప్రభుత్వం ఆదానికి అప్పగించేస్తోందని ఎల్లో మీడియాలో రాయిస్తున్న రాతలకు చంద్రబాబు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పోర్టు గురించి ఎందుకు బాధ్యతగా ఆలోచించలేదని అన్నారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం ఆలస్యం అవుతుందనే రైతులు ప్రయోజనాల కోసం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయిస్తుంటే దానిపై కూడా అవగాహన లేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా కలతలతోనే అధికారాన్ని సాధించడానికి అలవాటు పడిపోయిన చంద్రబాబుకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కలవరపాటుకు గురి చేస్తున్నాయని అన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసం నిరుపమానమైనదని, అందువల్లే జగనన్న మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వే అప్రతిహతంగా కొనసాగుతోందని అన్నారు. తమ ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించే కార్యక్రమం ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే చేస్తుందని కృష్ణదాస్ అన్నారు. అంతకు ముందు పార్టీ ముఖ్యులతో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఈ నెల 19న సిఎం వైఎస్ జగన్ ఈ జిల్లాలో రెండు బృహత్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్నారని అన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి లేదు లేదు అని పదే పదే విపక్షాల ప్రచారం చేస్తున్నాయని, దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇవాళ మనం మాట్లాడకపోతే తప్పు చేసిన వారమవుతామని అన్నారు.ఇప్పటికి జిల్లాలో ఇచ్ఛాపురం మొదలుకుని రణస్థలం వరకు వివిధ రూపాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇచ్ఛాపురంలో డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు, పలాసలో ఢిర్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు, ≫2



## కృష్ణా కలెక్టరుగా పి.రాజాబాబు

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా కలెక్టరుగా పి,రాజాబాబు నియమితులచ్చారు. ఇటీవల ఐఏఎస్ అధికారుల బదిలీల సందర్భంలో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పని చేస్తున్న రాజాబాబును కృష్ణాజిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసింది.కలెక్టర్‌గా ఆయనకు ఇది తొలిపోస్టింగ్, రాజాబాబు శనివారం మచిలీపట్టణం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత గలకృష్ణాజిల్లా కలెక్టరుగా తొలిసారి బాధ్యతలు తీసుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలైన నవరత్నాలు, సంక్షేమ కార్యక్రమాలుఅమలులో అర్హులందరికి లబ్ధి చేకూర్చేలా కృషిచేస్తానన్నారు.ప్రజాప్రతి నిధులు అధికారులను సమన్వయం చేసుకుని కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో ఉన్నతస్థానంలో నిలబెట్టుటకు తన శాయశక్తులా కృషిచేస్తామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమరంగాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.

## భావనపాడు పోర్టుతో ఉత్తరాంధ్ర వెలుగులు

### 19న సిఎం జగన్‌చే నిర్మాణ పనులు ప్రారంభం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా భావనపాడు సాగరతీరాన చేపట్టనున్న పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానుందని అభివృద్ధి వెలుగులు మరింతగా విరజిమ్ముతాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పోర్టు నిర్మాణంతో భావనపాడుపోర్టు ఐదు రాష్ట్రాల ఎగుమతులు దిగుమతులకు కేంద్రం కానుందని అన్నారు. తొలిదశలో రూ. 4,361,91కోట్ల వ్యయంతో నాలుగు బెర్తులు నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో తొలిదశలో 23.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో పోర్టుపూర్తిస్థాయిలో సేవలందించనుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచే ఈనెల 19 నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. దేశ అత్యుత్తమ పంటల బీమా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని దేశంలో అత్యుత్తమ పంటల బీమా పథకంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ క్రాస్ ప్రామాణికంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమాకింద యూనివర్సిటీలో కవరేజ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన తెలిపారు.నోటిఫైడ్ పంటలకు 100శాతం బీమా, పంటబీమాలో పూర్తి అంకిత భావంతో జగన్ ప్రభుత్వం సేవలందిస్తోందని అన్నారు. ఏపీ స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఫసల్ బీమాలో మార్పులు చేసినట్లు కేంద్రం వెల్లడించిందని అన్నారు. ఇన్నోవేషన్ కేటగిరిలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించినట్లు తెలిపారు.

**గుం టూరు మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి:** గుంటూరు మిర్చికి అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకొని మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డ ఏర్పాటు చేయాలని ఈమేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కోరుతున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు.



గుంటూరు మిర్చిలో బ్యాడిగి, తేజ, సన్నం రకాలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో రైతుల ఆదాయం 20 శాతం పెరిగిందన్నారు. ప్రత్యేక బోర్డు ఏర్పాటు ద్వారా గుం టూరు మిర్చి అభివృద్ధి ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

**వడగాలులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:** దేశంలో వివిధ ప్రాంతాల్లో వడగాలులు ఇప్పటికే ప్రభావం చూపుతున్నాయని ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి కోరారు. వడదెబ్బ తగలకుండా డాక్టర్లు సూచించిన జాగ్ర త్తలు పాటించాలని ప్రత్యేకించి చిన్నారులు, వయోధికులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

## సిఎం జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారు..

### వాగ్దానాల అమలులో సిఎం మెగా సర్వే చేపట్టారు: మంత్రి రోజా



**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఎంతో విశ్వసనీయత్తో అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దని ఏపీ క్రీడా పర్యాటక,సాంస్కృతిక శాఖల మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేసారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసారు కనుకనే మెగా సర్వేని చేపట్టారన్నారు.ఇందుకు అనుహ్యాంగా జనాదరణ లభిస్తోందన్నారు.ఇది చారిత్రాత్మక ప్రజా మద్దతు అన్నారు. విపక్షనేత తమ ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేని స్థితిలో ఉన్నాడన్నారు. చంద్రబాబు స్వార్ధపరుడు,తన స్వప్రయోజనాలను తప్ప ఇతరు సంక్షేమాన్ని ఆయన ఆకాంక్షిం చడన్నారు. అందుకే ప్రజలు ఆయన తిరస్కరించారన్నారు. భవిష్యత్తులో ఆయన అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు.శనివారం వైఎస్సాసీపీ కేంద్రకార్యాలయంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమంపై జరిగిన మీడియా సమావేశం సందర్భంగా ఆమె పలువురు మహిళా కార్యకర్తలతో ముచ్చటించారు. వారితో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం గురించి ఆరా తీసారు.అనంతరం రోజా మాట్లాడుతూ చంద్రబాబు తన కార్యక్రమాల్లో సీఎం జగన్‌ను ఉద్దేశించి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు.అక్కసుతో పిచ్చిపట్టినట్లు వ్యహరిస్తున్నాడన్నారు.రాష్ట్రానికి పట్టిన దరిద్రం,చీడ ఎవ్వరో ప్రజలకు తెలుసునన్నారు.అందుకే చంద్రబాబును, ఆయన కొడుకును ప్రజలు వదిలించుకున్నారన్నారు. గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్నింటి దాదాపుగా సీఎం జగన్ పూర్తి చేసారన్నారు. చంద్రబాబు 2014లో అధికారంలోకి వచ్చే సందర్భంలో ఏమీ వాగ్దానాలు చేసారు,ఎన్నింటి అమలు చేసారో చెప్పాలన్నారు.దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు తన ఎన్నికల మానిఫెస్టో తీసుకుని రావాలన్నారు. తమ మ్యానిఫెస్టో ఆయన ముందుం చుతామన్నారు.రెండు కలిపి ప్రజల ముందు ఉంచితే, అప్పుడు ఎవరితో సెల్ఫీ తీసుకుంటారో చూద్దామన్నారు. తమ సవాల్‌ను స్వీకరించే కలిగే స్థయిర్యం చంద్రబాబుకు ఉందా? అన్నారు. మెగాసర్వే చేయడానికి దమ్ముండలన్నారు. ≫2

## పద్మావతి వైద్యకళాశాల అభివృద్ధికి రూ.53.62కోట్లు

### ఢిల్లీలోని ఎస్వీకళాశాల ఆడిటోరియంకు రూ.4కోట్లు

### ఎపిపిఎస్‌సి ద్వారా శాశ్వత అధ్యాపకుల నియామకం

### టిటిడి బోర్డు నిర్ణయాలు



శనివారం తిరమల అన్నమయ్యభవనంలో సమావేశమైన టిటిడి బోర్డు

**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని దేశరాజధాని ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి పనులకు 4కోట్ల రూపాయలు మంజూరుకు పాలక మండలి ఆమోదం తెలిపింది. తిరుపతిలో స్విమ్స్ ఆస్పత్రి పరిధిలోని పద్మావతి మహిళ వైద్యకళాశాలలో టిబి, చెస్ట్,స్కిన్ ఇతర ఔసోలేషన్ వార్డులు ఏర్పాటుకు, స్టాఫ్‌క్వార్టర్స్,హాస్టళ్ళ నిర్మాణానికి 53.62కోట్లు రూపాయలు మంజూరు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుస్తున్న అన్ని విద్యాసంస్థల్లో శాశ్వతంగా బోధన సిబ్బంది నియామకాలను ఏపిపిఎస్‌సి ద్వారా చేపట్టేందుకు ఆమోదించారు. ఇప్పటికే కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న బోధన సిబ్బందిని కొనసాగిస్తూనే రెగ్యులర్ పోస్టులను భర్తీచేయడానికి ఆమోదం. శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పోకల అశోక్‌కుమార్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. దాదాపు ఐదుగంటలకుపైగా జరిగిన పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వైద్యకేంద్రంగా మారిన తిరుపతిలోని స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న పద్మావతి వైద్య కళాశాలను పూర్తిస్థాయిలో వైద్యఅవసరాలకు తగ్గట్లు సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్యకళాశాలలో టిబి, చెస్ట్, స్కిన్ ఇతర ఔసోలేషన్ వార్డులు ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరుచేయడం జరిగిందన్నారు. తిరుపతి అలిపిరి వద్ద మార్కెటింగ్ గోదాముల నిర్మాణానికి 18కోట్ల రూపాయలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి 14కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కొత్తఢిల్లీలోని ఎస్వీకళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి చేయడానికి అవసరమైన పనులకు 4కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఆమోదించారు. ఎఫ్‌సిఆర్ఎ విదేశీవిరాళాల స్వీకరణ చట్టం ప్రకారం విదేశీభక్తులనుండి విరాళాలు స్వీకరించడానికి టిటిడికి అనుమతి ఉందని, ≫2



## 13 ప్రాంతీయ భాషల్లోనూ సిపిఎఫ్ పరీక్ష

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** హిందీ, ఇంగ్లీష్‌తోపాటు మరో 13 ప్రాంతీయ భాషల్లోనూ కేంద్ర సాయుధ పోలీస్ బలగాల(సిఏపిఎఫ్) కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ) పరీక్ష నిర్వహణకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపింది. సిఏపిఎఫ్‌ల్లో స్థానిక యువతకు అవకాశాలు కల్పించడంతోపాటు ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా చొరవతో ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు హోంశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. హోంశాఖ తాజా నిర్ణయంతో అభ్యర్థులు ఇప్పటికే ఉన్న హిందీ, ఇంగ్లీష్‌తోపాటు తెలుగు,అస్సామీ, బెంగాలీ, గుజరాతీ,మరాఠీ, మలయాళం, కన్నడ, తమిళం, ఒడియా, ఉర్దూ,పంజాబీ, మణిపురి, కొంకణి భాషల్లో పరీక్ష రాసేందుకు వీలుంటుంది.

2024,జనవరి 1నుంచి ఇది అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాదిమంది అభ్యర్థులు తమ మాతృభాష(ప్రాంతీయ భాష)లో పరీక్ష రాసేందుకు వీలుంటుంది. దాంతో, వారి ఎంపిక అవకాశాలు మెరుగుపడ్తాయని హోంశాఖ పేర్కొంది. సిఏపిఎఫ్ కింద సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఐటిబిపి, ఎస్ఎస్‌బి, ఎన్ఎస్‌జి, అస్సాం రైఫిల్స్ వస్తాయి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్షల్లో సిఏపిఎఫ్ కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ) ఒకటి.

మొత్తం మీద విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఏపీ, తెలంగాణా నాయకుల నడుమ మాటల యుద్ధంజోరుగా సాగుతుంది. ఈ పరిణామాలు ఎటుదారి తీస్తాయో తెలుసుకోవాల్సి ఉంది. ఈ పరిణామాల మధ్య విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం మరోసారి కీలక ప్రకటన చేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపలేదని కేంద్రం స్పష్టం చేసింది. విశాఖ ప్రైవేటీకరణను ఆపినట్లు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టివేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం కంపెనీ సహకారంతో ప్రైవేటీకరణ కొనసాగుతుందని కేంద్రంస్పష్టం చేసింది. ఆర్ఐఎన్ఎల్ ప్రక్రియలో ఎలాంటి ప్రతిష్టంబన లేదని స్పష్టం చేసింది. అయితే ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ తాత్కాలికంగా ఆగుతుం



దని బిజెపి ఎంపీ జీవిఎల్ నరసింహారావు అంటున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణాంశంలో కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే అవకాశం ఉందని జనసేన పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. స్టీల్‌ప్లాంటుకు సంబంధించి వైజాగ్‌లో బీఆర్ఎస్, బీజెపీల నడుమ జెండాల యుద్ధం జరుగుతుంది. ప్లాంట్ ప్రవేటీకరణ విషయంలో బిఆర్ఎస్ తాము విజయం సాధించామంటూ విశాఖలో జెండాలు ఫ్లెక్సీలు కట్టింది. దాంతో బీజెపి ఆ జెండాలను పీకీ తన జెండాలను కట్టింది. ఈ విషయంలో ఈ పార్టీల నడుమ వివాదం తీవ్రస్థాయిలో ఉంది. అయితే స్టీల్‌ప్లాంట్ కార్మికులు ప్రైవేటీకరణపై ఉద్యమం కొనసాగిస్తూనే ఉన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగనట్లేనా?

**ఘంటా విజయకుమార్**

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణాంశానికి తాత్కాలికంగా తెరపడింది. ఇప్పట్లో ఆ ప్రైవేటీకరణ ఆలోచన లేదని కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రకటించారు. ఇదే సందర్భంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ రాజకీయంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇది క్రమంగా ఎటుదారి తీస్తుందోననే సందేహాలకు ఆస్కారం కల్పిస్తూ ముందుకు సాగుతుంది. సుమారు రెండేళ్ల క్రితం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ అంశాన్ని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం తీవ్రంగానే స్పందించిందనే చెప్పాలి. ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ నేరుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణాంశంపై ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. కేంద్రానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది. ప్లాంట్ నిర్వహణ బాధ్యతను రాష్ట్రానికి అప్పగించాలని సూచించింది. దాదాపు రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ అంశంపై కార్మిక సంఘాలు, వామపక్షాలు ఉద్యమాలు సాగిస్తున్నాయి. అధికార వైకాంగ్రెస్ పార్టీ, విపక్షం టీడీపీ ఈ అంశంపై తమదైన శైలిలో స్పందిస్తున్నాయి. ఇక సీఎం ఢిల్లీ వెళ్ళి ప్రధానిని కలిసిన సందర్భంలోను ఇదే విషయాన్ని ప్రస్తావించింది. స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేసిన పరిస్థితి. అయితే ప్రభుత్వం కేంద్రంతో ఘర్షణ వైఖరితో కాకుండా మెతక వైఖరిని అనుసరిస్తున్నందునే కేంద్రం స్టీల్ ప్లాంట్ అంశంలో వెనక్కితగ్గడం లేదని విపక్షాలు తీవ్ర ఆరోపణ చేస్తున్నాయి. ఈ క్రమంలో విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఈవోఐ) ను ఆహ్వానించారు. దాని బిడ్డింగ్‌లో పాల్గొనాలని తెలంగాణా ప్రభుత్వం భావించింది. తద్వారా విశాఖ ప్రైవేటీకరణను నియంత్రిస్తామని తెలంగాణా మంత్రి కెటిఆర్ ప్రకటించారు. ఇంతవరకు బాగున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న నిబంధనలను అనుసరించి బిడ్డింగ్‌లో పాల్గొన కూడదు. అందుకని సింగరేణి సంస్థలో అత్యధిక వాటాలున్న తెలంగాణా ఆ సంస్థద్వారా బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధపడింది. వాస్తవానికి బిడ్డింగ్ ఈనెల 15లోపల పూర్తి చేయాల్సివుంది. ఈ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగకుండా తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ రాష్ట్ర ఆర్థికమంత్రి హరీష్‌రావు ప్రకటించడంతోపాటు కొన్ని వివాదస్పద వ్యాఖ్యలు చేసారు. పైపైచ్చు స్టీల్ ప్లాంటుకు చెందిన వాళ్ళు తెలంగాణాలో ఆధార్‌కార్డులు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ మాత్రమే కేంద్రం చర్యలను ప్రతిఘటించింది. విశాఖస్టీల్‌ను ప్రైవేటీకరించకుండా ఆపగలదన్నారు. ఈ ప్రకటనలపై ఆంధ్రామంత్రులు, ఎంపీలు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సీఎం జగన్ విస్తృత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తమ వ్యవహారంలో తెలంగాణా జోక్యం అవసరంలేదన్నారు. ముందు సింగరేణి ప్రైవేటీకరణను నియంత్రించుకోవాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల




హక్కు అని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు. ఈ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం జగన్ కేంద్రానికి లేఖలు రాసారన్నారు. ఏపీ అసెంబ్లీ సైతం ఈ అంశంపై తీర్మానం చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై అమర్నాథ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నేతల ఏమీ మాట్లాడుతున్నారో, వారికైనా అవగాహన ఉందా అన్నారు. ఆ పార్టీ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు అనుకూలమో, వ్యతిరేకమో స్పష్టం చేయాలన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలాపాల్గొంటారన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్‌కు సంబంధించి నిబంధనలను అతిక్రమించి విశాఖ ఉక్కుపరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా జరిగే ఈవోఐల్లో ఏలా పాల్గొంటురన్నారు. బిఆర్ఎస్ చీప్ ట్రిక్స్ కట్టిపెట్టాలన్నారు. ఏపీలో రాజకీయాలు చేద్దామనుకుంటే చూసి ఊరుకునే స్థితిలో లేమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదనే విషయంపై బిఆర్ఎస్‌కు అసలు అవగాహన ఉందా అన్నారు. ఇందుకుసంబంధించి ఏడాదిన్నర క్రితమే కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ మెమోరాండం జారీ చేసిందని తెలిపారు. ప్రైవేటీకరణకు తమ పార్టీ, ప్రభుత్వం తాము వ్యతిరేకమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఇదే తమ ప్రభుత్వ నినాదమన్నారు. సీఎం జగన్, మా ప్రభుత్వానికి విశాఖ ఉక్కుకు సంబంధించి తమ విధానాలు తమకున్నాయన్నారు. విశాఖకు మైన్స్ కేటాయింపు అంశం తదితరాలపై తమకు ఒక విధానం ఉందన్నారు. ప్లాంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానాలున్నాయన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు అవగాహన రాహిత్యమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ నిర్మాణాత్మక ప్రతిపాదనలను చేసారని ఏపీ ప్రభుత్వ సలహదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటుగా, ప్రధాని మోడీతో కుడా చాలాసార్లు సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలనే ఇవాలా కేటీఆర్ కుడా చెప్పారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో తెలంగాణా పాల్గొనబోతుందా? అని ఆయన ప్రశ్నించారు. తాము స్టీల్ ప్లాంట్ వయబులిటి గురించే ఆలోచిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ టెండర్‌లో చాలా పరిమితులన్నాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజల సెంటిమెంట్ అని సజ్జల అన్నారు. సంక్షేమ పథకాలను విపక్షాల ఓర్చుకోలేకపోతున్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై విపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగానే స్పందించారు. విశాఖ స్టీలు ఆంధ్రుల సెంటిమెంటన్నారు. చవకబారు ఎత్తుగడలతో ఈ వ్యవహారంలోచోటు చేసుకోవద్దని కెటీఆర్, హరీష్‌రావులను హింసించారు. తెలంగాణా అంశాలను పరిష్కరించుకోవాలన్నారు. ఆ రాష్ట్రం నుంచి భారీగా ఇక్కడకు వలస వస్తున్న తెలంగాణీయులకు అండ కల్పించడంటున్నారు. పశుసంవర్ధక శాఖామంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర పదజాలంతోధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో వైజాగ్‌స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి ఫగ్గన్‌సింగ్ కలస్తే కీలక వ్యాఖ్యలు చేసారు. విశాఖ పోర్టు కళావాణిలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాకు హజరైన ఫగ్గన్ సింగ్ కులస్తే " ఇప్పటికిప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలని అనుకోవడం లేదని స్పష్టం చేసారు. దీనిపై ప్రస్తుతానికి ముందుకెళ్ళడం లేదని తెలిపారు. దానికంటే ముందు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటడ్ (ఆర్ఐఎన్ఎల్)ను బలోపేతం చేసే పనిలో ఉన్నట్లు వివరించారు. స్టీల్‌ప్లాంట్‌లో కొన్ని కొత్త విభాగాలు ప్రారంభి స్తున్నట్లు వెల్లడించారు. ముడిసరుకు పెంపొందించే ప్రక్రియపై దృష్టిపెట్టామన్నారు. పూర్తిస్థాయి సామర్థ్య మేరకు ప్లాంట్ పనిచేసే ప్రక్రియ జరుగుతొందన్నారు. దీనిపై ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చిస్తామన్నారు. ఆర్ఐఎన్ఎల్ అధికారులతో బేటీ అవుతున్నామన్నారు. తెలంగాణా ప్రభుత్వం బిడ్డింగ్‌లో పాల్గొనడం ఓ ఎత్తుగడ మాత్రమేనన్నారు. ఆయన ప్రకటనతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు సంబంధించిన ఒక ప్రక్రియ తాత్కాలికంగా నిలిచినట్లయింది. ఈ నేపథ్యంలో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నడుమ అగ్గిరాజుకునే విధంగా మాటల యుద్ధం ఆరంభమైంది. భారత రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) ఎత్తుగడ ఫలితంగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందంటూ ఆ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. షరామాములే తంతులో కెటీఆర్, హరీష్‌రావు స్పందించారు. కేంద్రంతో కొట్లాడే శక్తి తమ ముఖ్యమంత్రి కేసీఆర్‌కుమాత్రమే ఉందనివారు వ్యాఖ్యానించారు. తమ కొట్లాట ఫలితంగా విశాఖ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కుతగ్గిందని వ్యాఖ్యానించారు. దీనిపై ఆంధ్రామంత్రులు తీవ్రస్థాయిలోధ్వజమెత్తారు. ఈ విషయంలో తాము తీవ్రంగానే వ్యవహరించామన్నారు. ప్రైవేటీకరణను నియంత్రించేందుకు అండగా నిలిచామని, స్టీలుప్లాంటుఉద్యోగుల ఆందోళనకు ప్రభుత్వం నేరుగా మద్దతునిచ్చిందని తెలిపారు. తమరాష్ట్రప్రజల ఆత్మబలిదానంతో నిర్మించిన ప్లాంట్‌నుప్రైవేటీకరణకు ఎన్నడూ అంగీకరించమని స్పష్టంచేసారు. మాజీమంత్రి పేర్ని వెంట్రామయ్య ఈ వ్యవహారంపై తెలంగాణా దిగజారి మాట్లాడుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టు విషయంలో తీసుకున్న స్థిరమైన వైఖరి కారణంగా కేంద్రం స్టీల్ ప్రాజెక్టు ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గిందన్నారు. ●

రాజస్థాన్

# ‘పైలట్’ తంత్రం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇద్దరు ‘రాజ’ యోధులు మళ్లీ కత్తులు దూసుకుంటున్నారు. ఒకరు ప్రస్తుత సిఎం అశోక్ గెహ్లాట్, మరొకరు సిఎం పదవి కోసం కలలుకంటున్న సచిన్ పైలట్. ఒకవంక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో వారిద్దరు ఇలా కలహించుకోవడం కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పిని తెస్తోంది. పైలట్, గెహ్లాట్‌ల మధ్యవైరం కొత్తది కాకపోయినా, ఇప్పుడు కొత్త కోణంలో కనిపిస్తోంది. గెహ్లాట్ ధోరణిని పైలట్ ప్రశ్నించడం కాంగ్రెస్ వర్గాలలో కలవరం కనిపిస్తోంది. ముఖ్య మంత్రి పదవిలో ఉన్న గెహ్లాట్ గతంలోను ఇటువంటి అసమ్మతులను ఎదుర్కొన్నా, పైలట్ రూపంలో ఎదురవుతున్న అసమ్మతి ఆయనకు కొరకరాని కొయ్యగా మారింది. అవినీతి నాయకులపై తగిన చర్యలు తీసు కొనడంలో గెహ్లాట్ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారనీ, ముఖ్యంగా మాజీ సిఎం వసుంధారా రాజె అవినీతి విషయంలో గెహ్లాట్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ పైలట్ ఆరోపణ. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెహ్లాట్ కొన్ని ఆరోపణలు చేశారు. అప్పటి అధికార బిజెపి నేతలు దాదాపు 45వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడినట్లుగా ఆరోపిస్తూ, తాము అధికారంలోకి వస్తే ఆస్కామ్‌లపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. నాలుగున్నరేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి గెహ్లాట్ సిఎం అయ్యారు కానీ, ఇచ్చిన హామీలు చేసిన ప్రకటనలు అమలు కాలేదనీ, బిజెపి నేతల విషయంలో గెహ్లాట్ మెత్తగా వ్యవహరిస్తున్నారనీ విమర్శిస్తున్న పైలట్ ఈ మధ్య దూకుడు పెంచి ప్రతి రోజు గెహ్లాట్ లక్ష్యంగా ఏదోఒక ఆరోపణ చేస్తున్నారు. గెహ్లాట్ బిజెపి నేతలతో కుమ్మక్కవుతున్నారనేది పైలట్ ప్రధాన ఆరోపణ. కానీ రాహుల్, సోనియా గాంధీల అభిమానం సంపాదించుకొన్న గెహ్లాట్ బిజెపి నేతలతో కుమ్మక్కవుతారా? అనేది పెద్ద సందేహం. గతవారం ప్రధాని మోడీ రాజస్థాన్‌లో మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌నుప్రారంభిస్తూ ‘గెహ్లాట్ నాకు మంచి ఫ్రెండ్’ అనడంతో ఇప్పుడు అది కూడా అందరిలో సందేహాలను రేకెత్తిస్తోంది.

పైలట్ ఆరోపణలు పెంచిన సమయానికి ప్రధాని అలా అనడం కాకతాళీయమే అయినా, గెహ్లాట్ విషయంలో అందరిలోను సందేహాలు పెరుగుతున్నాయనే అనిపిస్తుంది. గెహ్లాట్‌కు వ్యతిరేకంగా పైలట్ ఆందోళనలుఎంతవరకు వెళ్లాయంటే గతసోమవారం (10, ఏప్రిల్) ఆయన జైపూర్‌లో నిరసనదీక్ష కూడా చేశారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు, గ్రూపుతగాదాలు, మామూలే అయినా, ఇలాంటి ఆందోళనలు కొంత విచిత్రమే అని చెప్పాలి. అధిష్టానం వద్దని వారించినా పైలట్ ఈ దీక్షను చేపట్టడం గమనించవలసిన అంశం. జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్ద పైలట్ చేపట్టిన ఈ దీక్షను పార్టీలోని ఇతరులెవరూ మద్దతు ప్రకటించకపోవడం కూడా గమనించవలసిన అంశం. ఆయనకు మద్దతు నిచ్చే ఎమ్మెల్యేలు కూడా దీక్షా స్థలి వద్దకురాలేదు. అయితే వారిని రావొద్దని పైలట్ చెప్పారంటూ కొందరు ప్రకటనలు చేశారు కానీ అవి అంతనమ్మశక్యంగా లేవు. రాజస్థాన్ నాయకత్వ సమస్యను పరిష్కరించాలంటూ తనదీక్ష ద్వారా పైలట్ కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేప్రయత్నం చేశారని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం నుంచి ఒక్క ప్రకటనకూడా పైలట్ దీక్షపై రాలేదంటే, ఆయనను పార్టీ అంతగా పట్టించుకోవడం లేదనే అనిపిస్తుంది. అటు బిజెపి కూడా పైలట్ కంటె గెహ్లాట్‌కే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నట్లుగా కనిపిస్తోంది. గత సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో పైలట్-గెహ్లాట్ వివాదం మరోసారి రచ్చకెక్కింది. గెహ్లాట్‌ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుని చేస్తారనీ, ఆ వెంటనే పైలట్‌ను రాజస్థాన్ లో పార్టీపగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జరిగింది. కానీ తాను సిఎం పదవి నుంచి వైదొలగితే, దానిని ఆక్రమించే పైలట్ తనకు మరింత సమస్యగా మారుతాడని భావించిన గెహ్లాట్ అధిష్టానాన్ని ఒప్పించి రాజస్థాన్‌లోనే ఉండిపోయారు. తర్వాత మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ అధ్యక్షుని చేశారు. ఆ సందర్భంలోనూ పైలట్‌కు ‘పదోన్నతి’ లభించకపోవడంతో, ఆయనలో అసంతృప్తి మరింతగా పెరిగిపోయి గెహ్లాట్ పట్ల వ్యతిరేకతను అనేక రెట్లు పెంచింది. గెహ్లాట్, పైలట్ విషయంలో ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రశ్న తలెత్తినప్పుడు కాంగ్రెస్ మొగ్గు గెహ్లాట్‌వైపే ఉంటుందనడంలో సందేహంలేదు. గెహ్లాట్ తమ ఎరకుచిక్కనప్పుడు, ఆయనను బలహీనపరచడమే లక్ష్యంగా బిజెపి వ్యూహం పన్నిందనీ, పైలట్‌ను అందుకు పావుగా ఉపయోగించుకొంటున్నదనీ వినిపిస్తోంది. గెహ్లాట్ బిజెపివైపు రాకపోయిన పక్షంలో, ఆయన విజయావకాశాలను దెబ్బతీయడానికి పైలట్‌ను ఆపార్టీ ఉపయోగించుకొంటున్నదనే వాదన కూడా బలంగానే వినిపిస్తోంది. గత ఎన్నికలలో కోల్పోయిన అధికార పీఠాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలన్నదే బిజెపి లక్ష్యం. అయితే అది గెహ్లాట్ బలహీనపడితేనే సాధ్యమవుతుంది. చాలా సీనియర్ నేతగా గెహ్లాట్‌కురాజస్థాన్‌లో విశేషమైన ఆదరణే ఉంది. అందుకే ఆయను తమ వైపు తిప్పుకొనడమో, కాని పక్షంలోబలహీనపరచడమో లక్ష్యంగా బిజెపి వ్యూహం నడుపుతోంది. దీక్ష చేపట్టిన పైలట్ కాంగ్రెస్ అధిష్టానం చర్యతీసుకుంటే, ఆయన్ని ఆహ్వానించడానికి ఆప్, ఆర్ఎల్‌పి ఎదురుచూస్తున్నాయి. పైలట్ బిజెపిలోకి వెళ్తే ఆయన చాలా వెనుకబడవలసి వస్తుంది గనుక ఆయన ఆప్రయత్నం చేయక పోవచ్చు. కానీ గెహ్లాట్‌ను బలహీనపరచడంలో బిజెపికి ఆయన అవసరం ఎక్కువఉంటుంది. ఈ ఎత్తుగడలు రాబోయేరోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతాయో చూడాలి. బిజెపికికూడా అగ్రనేతలు పలువురు ఉన్నారు. కాంగ్రెస్, బిజెపిమధ్య జరిగేపోరును ఉపయోగించుకొని ప్రయోజనం పొందాలనుకునే ఆప్‌వంటి పార్టీలు ఎంతవరకు విజయవంతమవుతాయో చూడాలి. ●



సచిన్ పైలట్

బొలీవియా

# లిథియం ట్రయాంగిల్ కోసం అగ్రరాజ్యాల పోటీ!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని అత్యంత ఆధునిక టెక్నాలజీ పోకడలు అమలవుతున్న దేశాల్లో అమెరికా, చైనా దేశాలే ముందుంటాయి. ఆ తర్వాతనే దేశాలైనా వాటితో పోటీపడుతుంటాయి. ఇపుడు విద్యుత్‌కార్లలో వినియోగించే లిథియమ్ ఖనిజ నిల్వలకోసం ఈ దేశాలు పోటీ పడుతున్నాయంటే రానున్న కాలంలో చైనా మరింత దూకుడుగా లిథియమ్ వనరులున్న దేశాలపై ఫోకస్ పెడుతుందన్నది నిష్కర్షగా చెప్పుకోవచ్చు. బొలీవియా, అర్జెంటీనా, చిలీ ఈ మూడుదేశాల్లోనే ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 60శాతం ఉన్నట్లు భూగర్భఖనిజవనరుల సర్వేలు వెల్లడించడంతో ఇపుడు పెద్దదేశాలన్నీ ముఖ్యంగా బొలీవియాపై ఫోకస్‌పెట్టాయి. విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీకోసం వినియోగించే ఈ ఖనిజం భవిష్యత్ ఇంధన అవసరాలను సులువుగా తీరుస్తుందని నిపుణులు విశ్లేషించడమే ఈ పెద్దదేశాల ఆరాటానికి కారణం. అన్నింటికంటే చైనా ఈ లిథియం నిక్షేపాలపైనే కన్నేసింది. ప్రపంచంలో దొరికే 60 శాతం నిక్షేపాలు లాటిన్ అమెరికా దేశాల్లోనే ఉన్నాయి. వీటిలో బొలీవియాలో మరింత అదనంగా ఉన్నాయి. అర్జెంటీనా, చిలీ, అమెరికా, ఆస్ట్రేలియా, మెక్సికో ఆ తర్వాతస్థానాల్లో ఉన్నాయి. భారత్‌లోని జమ్ము కాశ్మీర్‌లో కూడా 5.9 మిలియన్ టన్నుల లిథియం నిల్వలున్నట్లు సర్వేల్లో వెల్లడిఅయింది. దీన్నిబట్టిచూస్తే ఇపుడు పెద్ద దేశాలన్నీ కూడా బొలీవియాపైనే దృష్టి పెట్టాయి. లిథియం తవ్వకాలు భారీ ఉత్పత్తిలో బొలీవియా మొదటిస్థానంలో ఉంది. వాస్తవానికి బొలీవియాలో 21మిలియన్ టన్నులంటే 2.1 కోట్లటన్నులున్నాయి. అర్జెంటీనాలో 1.93 కోట్ల టన్నులు, చిలీలో 96లక్షల టన్నులు లభిస్తున్నట్లుఅంతర్జాతీయ సర్వేలు గుర్తించాయి. ఆతర్వాత స్థానాల్లోనే ఆస్ట్రేలియా, చైనా, కాంగో, కెనడా, జర్మనీ, మెక్సికో, బ్రెజిల్ దేశాలున్నాయి. రానున్న కాలంలో సుస్థిర ఇంధన లక్ష్యాల సాధన కోసం ప్రత్యామ్నాయ ఇంధన వనరులకు ప్రాధాన్యత ఏర్పడింది. వీటిలో భాగంగానే ఇపుడు ఈ మూడు లాటిన్ అమెరికా చిన్నదేశాలపై అమెరికా, చైనా దేశాలు కన్నేశాయి. ఈ వరుసలో ప్రస్తుతం అమెరికాకంటే చైనా ముందంజలో ఉంది. రానురాను టెక్నాలజీ సాయం, పెట్టుబడులు ఒప్పందాలతో చైనా మరింత దూకుడుగా వ్యవహరిస్తుండటంతో ఇపుడు అమెరికాకు మరింత ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఈ మూడు దేశాలను లిథియం ట్రయాంగిల్‌గా చెపుతుంటారు. వీటిపైనే ఇపుడు అమెరికాకంటే చైనా మరింత దూకుడుగావ్యవహరిస్తోంది. వాస్తవానికి లిథియం ఇంధన వనరులకోసం చైనావిదేశాలపై ఎక్కువ ఆధారపడుతోంది. ఆర్థికభద్రత, జాతీయభద్రతపైనా ప్రభావంచూపించే అవకాశం ఉన్న చిన్నదేశాలు తమ అర్థికసుస్థిరతకు చైనాను అంగీకరించక తప్పడం లేదు. ఇపుడు అదేకోవలో ఈ మూడుదేశాల్లో వెలువడే లిథియం ఇంధనం వెలికితీతకు ఆదేశాల కంపెనీలతో చైనా ఒప్పందాలు చేసుకోవడంతోపాటు జాయింట్ సెక్టార్ కంపెనీలు కూడా ఏర్పాటుచేస్తోంది. అందుకోసమే ఈ ఏడాది ప్రారంభంలోనే బొలీవియా ప్రభుత్వంతో లిథియం మైనింగ్ కోసం రెండు చైనా కంపెనీలు 100కోట్ల డాలర్ల విలువైన ఒప్పందాలుచేసుకుంది. మరోవైపు ఇదే ఖనిజం కోసం అర్జెంటీనా, చైనాలమధ్య దౌత్య, స్నేహ, వాణిజ్యబంధం కూడా రానురాను బలపడుతోంది. మరోపక్క భౌగోళికంగా అమెరికా, కెనడాకు దగ్గరగా ఉన్న మెక్సికోలో బ్యాటరీ కార్ల తయారీ కంపెనీలు అటు అమెరికా ఇటుచైనాలు రెండూ కూడా భారీ సంఖ్యలో పెట్టుబడులు పెట్టడంలేదా అక్కడే కంపెనీలను స్థాపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి. టెస్లా, బిఎండబ్ల్యు వంటి కంపెనీలు కూడా మెక్సికోలో విద్యుత్‌కార్ల తయారీ కంపెనీలు ఏర్పాటుచేసాయి. ఇదేకోవలో ఇపుడు చైనాకూడా ముందంజలో నిలిచింది. ఈమూడు దేశాల లిథియంముడి ఖనిజవనరులపై చైనా రెండు దశాబ్దాల క్రితం నుంచే ఫోకస్‌పెంచింది. ఆదేశాలను ముందునుంచే మచ్చికచేసుకుంటున్నది. రానురాను చైనా పెట్టుబడులవరకూ అయితే హేతుబద్ధమే అయితే రానురాను ఆదేశాలను ఆక్రమించుకుంటే పరిస్థితి ఏమిటన్నదే ఇపుడు అగ్రదేశాల్లో ప్రధాన మీమాంసగా నలుగుతోంది. లాటిన్ అమెరికా దేశాలు, కరేబియన్ దేశాల్లో చైనా ఆర్థికంగా, ద్వైపాక్షికంగా తన పరిధిని విస్తృతం చేస్తోంది. సాంకేతికత, సమాచారం, సాయుధ బలగాలపరంగానే కాకుండా ఇపుడుఆదేశాల్లో లభిస్తున్న లిథియం ఖనిజవనరులపైనే అగ్రరాజ్యాలు ఫోకస్‌పెట్టాయి. బొలీవియా తర్వాత చిలీలోకూడా ఇదే తరహా ఒప్పందాలు జోరందుకుంటున్నాయి. చిలీలో లభించే ఈ ముడిలిథియం సమీపంలోనే ఉన్న మెక్సికోకు వెళుతున్నది. అందువల్లనే అమెరికాకు కూడా సరిహద్దుగా ఉంటున్నమెక్సికోకు విద్యుత్‌కార్ల తయారీ పరిశ్రమలు భారీ ఎత్తున వెళుతున్నాయి. కొన్ని కొత్తవి ఏర్పాటుచేస్తున్నాయి. ప్రపంచం మొత్తం ఇపుడు కర్బన ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతోపనిచేస్తున్నాయి. సుస్థిర లక్ష్యాల సాధన దిశగా ఇపుడు పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమైన అంశం. కర్బనఉద్గారాలను తగ్గించేందుకు ప్రధానంగా విద్యుత్, ప్రత్యామ్నాయ విద్యుత్ వనరులను ఎక్కువ వినియోగించాలన్నది ప్రధాన లక్ష్యంగా ప్రపంచదేశాలు ఒప్పందాలకువచ్చాయి. అందువల్లనే ఇపుడు ఈ మూడుదేశాల్లో లభించే అత్యధిక లిథియం ఖనిజవనరులకోసం అగ్రరాజ్యాలన్నీ పోటీ పడుతున్నాయి. పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. ఈ విధానం ఈ మూడు చిన్నదేశాలకు మంచిదే అయినా రానున్న కాలంలో ఆమూడు దేశాల సార్వభౌమత్వం, జాతీయ భద్రతకు ముప్పువాటిల్లితే పరిస్థితి ఏమిటన్నది ఆదేశాలు గుర్తించడంలేదు. పెట్టుబడులతో ఆర్థిక స్వావలంబనవైపే దృష్టిపెట్టిన ఈ మూడు లాటిన్ దేశాలు తమకు ఎదురయ్యే ముప్పునుకూడా పరిగణనలోనికితీసుకుని ఆదిశగా ఈలిథియం ఖనిజవనరుల ఎగుమతులుచేస్తే అగ్రరాజ్యాల మద్దతు వాటికిమరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



లిథియం

# సింగరేణిలో ఎన్నికలంటే ఉలుకెందుకు?



మెరుగు రాజయ్య

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ప్రజలకు ఉన్నది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెజారిటీ అభ్యర్థులపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నది. అయినప్పటికీ గుడ్డిలోమెల్ల అన్న చందంగా అయిష్టంగానే ఓట్లేస్తున్నారు. నచ్చని అభ్యర్థులు పోటీలో ఉన్నప్పుడు ‘నోటా (నన్ ఆఫ్ ది ఎబౌ)ఓటు వేయొచ్చు కదా? అన్న ప్రశ్న రావడం సహజం. కాని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోకు, వాగ్దానాలకు చట్టబద్ధత లేనట్లుగానే నోటా ఓటుకు కూడా ఎటువంటి ఎన్నికలవిలువలేదు. సింగరేణిలో ఎన్నికలను పెట్టాలని కార్మికులు ఏనాడూ డిమాండ్ చేయలేదు. హక్కులకు కలబడుతూ బాధ్యతలకు నిలబడుతూ ఐక్యపోరాటాల మార్గాన్నే కొనసాగించారు. నాటి నిజాం హైదరాబాద్ స్టేట్‌లో రజాకార్లు, కాంట్రాక్టర్లు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ఎదుర్కోవడానికి సర్వదేవభట్ల రామనాథం, మగ్దుం మెహియుద్దీన్, డాక్టర్ రాజ్ బహదూర్ గౌర్ మొదలైన నాయకులు కలిసి1935లో సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. 1942 మే 1న హేమచంద్రాపురం అడవుల్లో జరిగిన మొదటి మహాసభ అనంతరం దేవూరి శేషగిరిరావు నాయకత్వాన పోరాటాలు ఉధృతం అయ్యాయి. పోరాటాలను నిలువరించే కుట్రలో శేషగిరిరావును అరెస్ట్‌చేసి చంచల్‌గూడ జైలులో బంధించారు. విడుదల అనంతరం రహస్య జీవితం గడుపుతూ పోరాటాలను విస్తృతం చేస్తున్న క్రమంలో1948 ఫిబ్రవరి 15న దేవూరి శేషగిరి రావు, ఒంటెద్దు రంగయ్య, కంగాల పాపయ్యను కాల్చి చంపారు. అట్లా సింగరేణి కార్మికుల హక్కుల సాధనకై జరిగిన పోరాటాల్లో అనేకమంది అమరవీరులైనారు. తెలంగాణలో బొగ్గు ఉత్పత్తిని చేయడానికి 1886లో హైదరాబాద్ స్టేట్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు అయింది. 1889 నుండి బొగ్గుఉత్పత్తి ప్రారంభమైంది. హైదరాబాద్ కంపెనీల చట్టం కింద 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా నమోదైంది. సింగరేణిలో కార్మికులు అనుభవిస్తున్న హక్కులన్నీ పోరాటాలు, సమ్మెలు చేసి సాధించుకున్నారు. బొగ్గు గనుల పనిస్థలాల్లో రక్షణ సౌకర్యాలను, తాగు నీరు, గాలి, సరఫరాను కల్పించాలని ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూతను, నాణ్యమైన పనిముట్ల ను, నివాసం ఉండటానికి గుడిసె జాగను ఇవ్వాలని, వైద్యసౌక ర్యాలను మెరుగుపరచాలని, కాలనీల్లో రక్షిత మంచినీటిని సర ఫరా చేయాలని, డిస్పెన్సరీలను, పాఠశాలలను, వంట చెరుకుకై బొగ్గుడిపోలను స్థాపించాలని మొదలగు అనేక సమస్యల పరిష్కారానికై వామపక్ష, విప్లవజాతీయ వృత్తికార్మిక సంఘాలు దాదాపు 98సంఘాలు వివిధ సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేశాయి. అప్పుడు ప్రభుత్వ దురాలోచనతో ఐక్యపోరాటాల స్ఫూర్తిని, ఐక్యతను నీరుగార్చడానికి, పోరాటాలను నిలువరించే కుట్రతో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రక్రియను తెరమీదికి తెచ్చింది. దాదాపుగా మెజారిటీ కార్మిక సంఘాలు సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు అనగానే సంబరాన్ని ప్రకటించారు. కార్మిక చట్టాలను, ఇతర ప్రభుత్వ పరిశ్రమల్లో కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ సాధక, బాధకాలను పరిగణనలోకి తీసుకోకుండా గుడ్డెద్దు చేనులో పడినట్లుగా పోటీలో పాల్గొన్నారు. 1998 సెప్టెంబర్ 9న 1,08,212 మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేసినప్పుడు జరిగిన సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల్లో ఎఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా, సాజక్ (వృత్తి సంఘాల కూటమి), హెచ్ఎమ్మెస్, ఐఎన్టీయుసి, టిఎన్టీయుసి ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలుపొందినవి. అప్పుడు యాజమాన్యం కోడాఫ్ డిసిప్లేన్ పేరుతో కార్మిక సంఘాలకు బాధ్యతల పరిధులను, పరిమితులను నిర్ణయించింది. సింగరేణి వ్యాప్తంగా మెజారిటీ ఓట్లను సాధించిన సంఘానికి గుర్తింపుహోదాను ఇచ్చింది. 11 డివిజన్లలోని కార్మికుల సమస్యలను చర్చించి మెమోరాండం ఆఫ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అలాగే పారిశ్రామిక వివాదాలచట్టం 1947సెక్షన్ 12(3) ప్రకారంగా త్రైపార్టీయేట్ ఒప్పందాలను చేసుకునే అవకాశాన్నిఇచ్చింది. డివిజన్ స్థాయిలో మెజా



రిటీ ఓట్లను సాధించిన కార్మిక సంఘానికి ప్రాతినిధ్యం హోదాను ఇచ్చి కేవలం డివిజన్ స్థాయి సమస్యలను చర్చిండానికి మాత్రమే అవకాశం ఇచ్చింది. 2001 ఫిబ్రవరి 19న 1,03,904 మంది కార్మికులు పనిచేసినప్పుడు రెండవసారి జరిగిన ఎన్నికల్లో ఎఐటియూసీ గుర్తింపు కార్మిక సంఘంగా, ఐఎఫ్‌టియు, హెచ్ఎమ్మెస్, టిఎన్టీయుసిలు ప్రాతినిధ్య కార్మికసంఘాలుగా గెలిచినవి. 2003 మే 14న 93,470 మంది కార్మికులు పనిచేసినప్పుడు మూడవసారి జరిగిన ఎన్నికల్లో ఐఎన్టీయుసి గుర్తింపు కార్మిక సంఘంగా, ఎఐటీయూసీ, ఐ.ఎఫ్.టి.యు హెచ్ఎమ్మెస్, టిబిజికెఎస్‌ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలిచినవి. 2007 ఆగస్టు 9న 75,376 మంది కార్మికులు పనిచేసినప్పుడు నాలుగవసారి జరిగిన ఎన్నికల్లో ఎఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ, హెచ్ఎమ్మెస్, టిబిజికెఎస్ ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలిచినవి. 2012జూన్ 28,63,827 మంది కార్మికులు పనిచేసినప్పుడు అయిదవసారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ, హెచ్ఎమ్మెస్ ప్రాతినిధ్యకార్మిక సంఘాలుగా గెలిచినవి. 2017 అక్టోబర్ 5న 49,877 మంది పనిచేసినప్పుడు టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ ప్రాతినిధ్య కార్మిక సంఘంగా గెలిచినవి. 2017అక్టోబర్ 5న జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గుగనికార్మిక సంఘం) ను గెలిపించుకోవడానికి సాక్షాత్తు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రచారం చేశారు. టిఆర్ఎస్‌కు అనుబంధ సంఘంగా ప్రకటించుకున్నారు. కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు అక్టోబర్ 3న ప్రత్యక్ష ప్రసారం చేసిన మీడియా సమావేశంలో కెసిఆర్ పార్టీ అధ్యక్షుడిగా సింగరేణి కార్మికులకు అనేక హామీలను ఇచ్చారు. ఎన్నికలకు ముందు టిబిజికెఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్న ‘ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయడానికి కార్మికులకు ఉచితంగా చెల్లించిన వేతనాలు, డ్యూటీ చేసిన కార్మికులకు చెల్లించిన ఫ్లేడే వేతనాలు, బస్ చార్జీలు, ఆహార పాకెట్లు, మజ్జిగ పాకెట్లు, బ్యానర్లు, కటౌట్స్, బెలూన్‌లకు మొత్తంగా దాదాపు రూ.14,5381,540 సింగరేణి సంస్థ డబ్బులను ఖర్చు చేశారు. ఈఖర్చు సింగరేణి సంస్థాగత విధానాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యంపెరిగింది అనడానికి చిన్న ఉదాహరణ మాత్రమే. సింగరేణి యాజమాన్యం జారీ చేసిన ‘కోడాఫ్ డిసిప్లేన్’ మార్గదర్శకాల ప్రకారంగా గుర్తింపు కార్మిక సంఘం టిబిజికెఎస్‌తో ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్పొరేట్ స్థాయిలో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేటివ్ అండ్ వెల్ఫేర్ మిగతా డైరెక్టర్‌ల అధికారుల భాగస్వామ్యంతో కార్మికుల సమస్యలపై సంస్థాగత విధానాలపై చర్చలు జరిపి పరిష్కరింపచేయాలి. కాని గడచిన ఐదేళ్ల కాలంలో కేవలం రెండే రెండు సమావేశాలు మొక్కుబడిగా జరిగినవి. కార్మికుల సమస్యల పరిష్కారానికై అన్ని సంఘాలకు చర్చించే అవకాశం ఇవ్వాలని లేదా గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖ అధికారులను విజ్ఞప్తులు చేశారు. దానితో సెంట్రల్ ఇండస్ట్రియల్ రిలేషన్ మెషినరీ డిప్యూటీ డైరెక్టర్ స్పందించి క్రమశిక్షణ నియమావళి ప్రకారం రెండు సంవత్సరాల వ్యవధిలో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ప్రాంతీయ లేబర్ కమిషనర్ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి రెండు సంవత్సరాల కాలానికి గుర్తింపు ఇవ్వాలని సింగరేణి సంస్థ సిఅండ్ ఎండికి సూచించారు. దానికి సింగరేణి సిఅండ్ఎండి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి కొవిడ్ మహమ్మారి కారణంగా సకాలంలో ఎన్నికలు నిర్వహించలేదని బదులుఇచ్చారు. కాని అదే కొవిడ్‌సమయంలో రాష్ట్రశాసన తెలంగాణలో హుజురాబాద్, మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలను మరచిపోయారు. అంటే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ రాష్ట్రప్రభుత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం అవుతోంది. ఇక 2023ఏప్రిల్ 2ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్రకార్మిక శాఖ ప్రకటించే సమయంలో సింగరేణి యాజమాన్యం ఎన్నికలను ఇప్పుడే నిర్వహించలేమని హైకోర్టులో కేసు దాఖలుచేసింది. సింగరేణిలో టిబిజికెఎస్‌ను గెలిపించుకోవడానికి కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేరలేదు. గతంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2018 డిసెంబర్7న ఎన్నికలు జరిగినవి. దాదాపు 2023డిసెంబర్‌లో జరిగే అవకాశాలున్నవి. కానీ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించినట్లయితే టిబిజికెఎస్‌కు ప్రతికూలపరిస్థితులు ఎదురయ్యేఅవకాశాలున్నాయి. దానితో కోల్‌బెల్ట్ జిల్లాల శాసనసభ నియోజకవర్గాల్లో కూడా ప్రతికూల ఫలితాలొచ్చే అవకాశం ఉన్నదనే దురాలోచనతో నేటి బిఆర్ఎస్ ఇప్పుడు ఎన్నికలను నిర్వహించలేమని హైకోర్టులో కేసుదాఖలు చేయించిందని కార్మికులు చర్చించుకుంటున్నారు. ●

**(రచయిత: కేంద్ర కార్యదర్శి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్)**

## సీఎం జగన్మోహన్‌రెడ్డి తిరిగి రావాలని కోరుతూ మాల ధరించిన ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని, వైసీపీ నాయకులు అందరూ రాబోయే ఎన్నికలలో ఘన విజయం సాధించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు బాగుండాలని కోరుకుంటూ శనివారం దేవునికి రాజ్యశ్యామల యాగం ఘనంగా మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు నిర్వహించారు.

### నూతనంగా నియమితులైన సీ.పీ త్రివిక్రమ్‌వర్మను

## మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాగిరెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం నూతనంగా నియమితు లైన సీపీ త్రివిక్రమ్ వర్మని మర్యాద పూర్వకంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శనివారం ఉదయం కలి శారు. ఆయనకు పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.





నూతనంగా నియమితులైన జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మను శనివారం మర్యాదపూర్వకంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కలిశారు.
విశాఖపట్నం, ప్రభాతవార్త

### నగర మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలకసంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీఎం సాయికాంత్ వర్మ శనివారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ జీవీఎంసీలో జరుగుతున్న పాలన పరమైన అంశాలపై ఇరువురు పరస్పరం చర్చించుకున్నారు.



## భవనపాడు పోర్టు నిర్మాణంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వెలుగులు

**-19న సీఎం జగన్ చేతుల మీదుగా నిర్మాణ పనులు ప్రారంభం**

**: ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా భావనపాడు సాగరతీరాన చేపట్టనున్న పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానుందని అభివృద్ధి వెలుగులు మరింతగా విరజిమ్ముతాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పోర్టు నిర్మాణంతో భవనపాడు పోర్టు ఐదు రాష్ట్రాల ఎగుమతులు దిగుమతులకు కేంద్రం కానుందని అన్నారు. తొలిదశలో రూ.4,361,91 కోట్ల వ్యయంతో నాలుగు బెర్తులు నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో తొలిదశలో 23.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో పోర్టు పూర్తిస్థాయిలో సేవలందించనుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈనెల 19 నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. దేశ అత్యుత్తమ పంటల బీమా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని దేశంలో అత్యుత్తమ పంటల బీమా పథకంగా మిగతా7లో



## విద్యుత్ ఉప కేంద్ర స్థలాన్ని పరిశీలన చేసిన డిప్యూటీ సీఎం బూడి



7లో

## పాండురంగస్వామి ఆదాయానికి శఠగోపం

**- అధికారుల అనుమతిలేకుండా శిథిలమైన తుని షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల నిర్మాణం**
**- పట్టించుకోని దేవస్థానం అధికారులు - నూతన షాపింగ్ కాంప్లెక్సునిర్మాణానికి ప్రపోజల్ సిద్ధం**
**- నిర్మాణం జరుగకుండా మోకాలు అడ్డుతున్న షాపింగ్ కాంప్లెక్సులో వ్యాపారులు - లంచాలు దిగమింగి వ్యాపారులకు వత్తాసు పలుకుతున్న దేవస్థానం అధికారులు**

పాయకరావుపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

దేవస్థానం అధికారులు నిలువు దోపిడీ కారణంగా పాయకరావుపేట పాండురంగ దేవస్థానం ఆలయానికి వచ్చే ఆదాయానికి గండిపడుతోంది. వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికవచ్చిన తర్వాత ఈ దేవస్థానానికి పాలకవర్గం కూడా లేకపోవడంతో దేవస్థానం అధికారులు చెప్పిందే శాసనంగా నడుస్తోంది. అధికారుల చేతివాటం మిగతా7లో



## నేటి నుంచి చేపల వేట బంద్

**-45 రోజుల పాటు మత్స్యకారుల జీవనంకు గండం-గంగపుత్రుల ప్రభుత్వ భరోసాకోసం ఎదురుచూపులు**

జగదాంబ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఏటా వేసవి సమయంలో ఏప్రిల్ -మే నెల మధ్య చేపలవేట నిషేధం అమల్లోకి వస్తున్న విషయం తెల్సిందే. గంగపుత్రుల జీవనాధారమైన చేపలవేట శుక్రవారం అర్ధరాత్రి నుంచి బందయ్యింది. విశాఖ సముద్రంపరిధిలో సుమారు 27 కి.మీ మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. ఫిషింగ్ హార్బర్ సహా భీమిలి, వాల్తేరు ప్రాంతాల్లో మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. 45 రోజుల పాటు చేపలవేటకు విరామం ప్రకటించడంతో తమ బోట్లను జెట్టీలోనే ఉంచేసి మత్స్యకారులంతా మిగతా7లో



## విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయొద్దని స్టీల్‌ప్లాంట్ కార్మికుల మహా పాదయాత్ర

**-పలు కార్మిక సంఘాలు, కార్మికుల నిరసనలు: పాదయాత్రలో పాల్గొన్న మాజీ జెడి లక్ష్మీనారాయణ**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయొద్దని కోరుతూ పలు కార్మిక సంఘాలు, కార్మికనేతలు ఇప్పటివరకు చేపట్టిన ఉద్యమంను కేంద్రప్రభుత్వం స్పందించకపోవడంతో శనివారం గాజువాక ఆధునిక దేవాలయం నుంచి ఆధ్యాత్మిక ఆలయం వరకు సాగుతున్న ఉక్కు సంకల్పమహాపాదయాత్ర కేంద్రపాలకుల్లో పెనుమార్పులకు ఇది ప్రేరణ కావాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆయన మహాసంకల్ప మహాపాదయాత్రలో పాల్గొని జనప్రభంజనంను చూసి ఇంత మంది కార్మికుల






జనప్రభంజనం ప్రైవేటీకరణ వద్దని చెబుతుండంను ప్రభుత్వం గమనించాలన్నారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడానికి చూస్తే తగిన మూల్యం చెల్లించకతప్పదన్నారు. శనివారం విశాఖ స్టీల్‌ప్లాంట్ కూర్మన్నపాలెం ప్రవేశ ద్వారం నుంచి సింహాచలం తొలిమెట్టు వరకు సాగిన మహాపాదయాత్రలో ఆయన తన సంఘీభావాన్ని ప్రకటించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికే మొగ్గుచూపుతుందన్న సంకేతాలు కార్మికుల్లో తీవ్ర నిరసనలకు కారణమవుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ విక్రయించడం సులువే గాని దాన్ని ఎంత కష్టపడి ఎందరో మహానుభావుల త్యాగాలతో సాధించుకున్నామన్న విషయాన్ని మిగతా7లో

## క్రిస్టియస్ మత ప్రార్థనల్లో సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యురాలు



విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యురాలు రాజేశ్వరి క్రిస్టియన్ మత ప్రార్థనల్లో పాల్గొనడం వివాదాస్పదమైంది. మధురవాడ వాంబే కాలనీలో చర్చిలో ప్రార్థనలు జరుపుతున్న ఫోటోలు, చర్చి సభ్యులతో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

చర్చి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమా వేశాలు కూడా జరపడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్రైస్తవ మతంపై నమ్మకముంటే సింహాచలం ట్రస్టు బోర్డు పదవికి రాజీనామా చేసి అన్యమత ప్రచారాలతో పాల్గొంటే మంచిదని విశ్వహిందూ పరిషత్ సభ్యులు కోరుతున్నారు. వెంటనే రాజేశ్వరి రాజీనామా చేయాలని, లేనిపక్షంలో దేవస్థానం వర్గాలు ఇలాంటి వారిని గుర్తించి.. తక్షణమే విధుల తొలగించి హిందూ ధర్మాన్ని, సంప్రదాయాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా వివరించారు

**: వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా చౌడవాడ గ్రామంలో అనకాపల్లి జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ అనురాధ పర్యటించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా గృహస్తుల ఇంటికి చేరుకొని వారికి వివరించారు. వాలంటీర్లు గృహ సారథల ఆధ్వర్యంలో కన్వీనర్లుతో కలిసి ప్రజల మద్దతును ఆమె కోరారు. అనంతరం మహానీయులు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు మిగతా7లో



## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన

**వైసీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ గత వారం రోజులుగా జరిగిన జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ కార్యక్రమం అని తెలిపారు. ఇప్పటివరకు దేశ చరి త్రలో ఇచ్చిన హామీలపై ఏ నాయకుడు ధైర్యంగా ఇంటింటికి వెళ్లి అడగలేదని మెగా పీపుల్స్ సర్వే పేరుతో నిర్వహించిన ఈ సర్వేకు విశేష స్పందన లభించిందని రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మంది పార్టీ ఇచ్చిన నెంబర్‌కు కాల్ చేసి తమ మద్దతును తెలియజేశారని పేర్కొన్నారు. ఏ ఇంటికి వెళ్లినా జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ప్రజలు మాట్లాడుతున్నారని, కులమతాలకు పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తున్నారని లంచాలకు దళారీ వ్యవస్థలకు తావులేకుండా పథకాలు అందుతున్నాయి. ఏ ఇంటికి వెళ్లినా వారి నుంచి విశేష స్పందన లభిస్తోందని రమేష్‌బాబు తెలిపారు. ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో లేని అంశాలను కూడా అమలుచేస్తు ప్రజా సంక్షేమానికి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తుందని ముఖ్యమంత్రి నాయకత్వంపై




ఈ రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఉందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పరిపాలనకు ప్రజా మద్దతు తెలియజేస్తున్న రాష్ట్ర ప్రజలకు రమేష్ బాబు ధన్యవాదాలు తెలిపారు. జగనన్న సచివాలయాల కన్వీనర్లు గృహసారథులు ఉత్తరాంధ్ర జిల్లాల కొఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సునామీలో ప్రతిపక్ష పార్టీలు కొట్టుకుపోతాయని అన్నారు. ఈ వారం రోజులుగా రాష్ట్ర వా ప్తంగా 60 లక్షల కుటుంబాల దగ్గరకు వెళ్ళామని మరో వారం రోజుల పాటు జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న అనే మోగా పీపుల్స్ సర్వే కొనసాగుతుందని అన్నారు. నగర మేయర్ గొలగాని హరివెంకకుమారి మాట్లాడుతూ ఈ మెగా పీపుల్స్ సర్వేకు జిల్లాలో ఉన్న ప్రతి నియోజకవర్గం నుంచి ప్రజలు బ్రహ్మరథం పడుతూ విశేష స్పందన తెలియజేస్తున్నారని అన్నారు. శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను 98.5 శాతం విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మిగతా7లో

## టిడిపి గాజువాకకు చెందిన ఇద్దరు నాయకులకు సస్పెండ్ ఉత్తర్వులు జారీ

**-టిడిపి నాయకులు పల్లా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గాజువాక నియోజకవర్గానికి చెందిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ నాయకులను పార్టీ నుంచి ససె ్పండ్ చేస్తున్నట్టు విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీన షోకాజ్ నోటీష్ ఇచ్చియున్నాము అని మీరు ఇచ్చిన సంజాయిషీ మాకు అందినది. తమరు వద్ద నుండిసరైన సమాధానం రానుందున మరలా పార్టీ పదవులు లేకున్నా పదవులు ఉన్నట్లు ప్రకటించుకొంటూ పార్టీని అప్రదిష్ట పాలు చేస్తున్నట్లు మరొకసారి మా దృష్టికి వచ్చిందని, అందుచేత మిమ్ములను పార్టీ విధుల నుంచి బహిష్కరించడమైనది పార్టీ తరపున మీరు ఏదైనవిధులు, కార్యక్రమాలు తదుపరి ఉత్తర్వులు వెలువడు లోపు నిర్వహించిన యెడల మీపై చట్టరీత్యా చర్యలు తీసుకోనబడునని పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## దళితల పక్షపాతి టీడీపీ అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయకుమార్

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

దళితల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చ విజయకుమార్ అన్నారు. విశాఖ జిల్లా పార్టీ కారా ్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కసాని పల్లిలో యువగళ పాదయాత్రలో అంకుపల్లి అనే దళితుడు అంబేద్కర్ విదేశీ విద్య కోసం లోకేష్ ను ప్రశ్నించగా అధికారంలోకి వస్తే ఈ విద్యను తిరిగి కొనసాగుతుందని లోకేష్ దొంగ సాక్షి ఛానల్ లోకేష్ మాటలను వక్రీకరిస్తూ దళితుల మధ్యచిచ్చు పెట్టాలని చూస్తున్నారు. అని అన్నారు. దళితులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ టీడీపీ మాత్రమే అని అన్నారు. దళితులకు అండగా ఉండాలని అనాడు చంద్రబాబునాయుడు అంబేద్కర్ విదేశీ విద్యనే తీసుకొచ్చారు. జగన్‌రెడ్డి దళితుల ఓట్లపై గెలిచి దళితులకు అన్యాయం చేసారు. అని అన్నారు. కోడి కత్తి డ్రామా లో భాగంగా దళిత యువకుడు శ్రీను ను జైల్ పాలు చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని చెప్పారు. అధికార దహం కోసం బందువులను నాశనం చేయడానికి వెనుకాడని వ్యక్తి జగన్ అని మిగతా7లో



## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం తగ్గదని తేలిపోయింది

**-సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ కీలక నిర్ణయం**




విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గదని తేలిపోయిందని అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పూర్తి స్థాయిలో నడిపేందుకు మూలధనం సేకరణ కోసం బిడ్డింగ్ నిర్వహణ కూడా ఖాయమని అర్థమైంది. ఈసారి మూలధనసేకరణ కోసం ఉన్న పోటీని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం ఏప్రిల్ 20 వరకూ బిడ్ల కోసం ఆసక్తి వ్యక్తీకరణ చేసే గడువు కూడా మిగతా7లో

## 86వ వార్డు పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే మా నమ్మకం



విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెం 86వ వార్డు పరిధిలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంను ప్రారంభించి ప్రతిరోజు తన అనుచరులతో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న నిర్వరిస్తు 2024లో మళ్లీ ప్రజల ఆశీస్సులతో మన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తనవంతు కృషిచేస్తూ శనివారం 86వ వార్డులోని నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి గడప గడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారికి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి నేరుగా అడిగి తెలుసుకుంటు గోడలపైన స్టికర్‌ను అంటించే కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు, ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది గృహసారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.



## లలితా జ్యువెల్లరిలో బ్రహ్మాండమైన వజ్రాభరణాల ఎగ్జిబిషన్

**-హైదరాబాద్, సోమాజిగూడలో**
**-తయారీ ధరకే వజ్రాభరణాలు**
**-క్యారెట్‌కు రూ.4వేలు తగ్గింపు**






7లో

## హనుమాన్ విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభం

**ఆద్యంతం అద్భుతంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర-ఎంపీ జీవీఎల్**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

బీజేపీ ఎంపి జీవీఎల్ నరసింహారావు విశ్వహిందు పరిషత్ వారి అధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ సభ బైక్ ర్యాలనీ కరాస పెట్రోలు బంక్ వద్దనుంచి స్థానిక ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మిగతా7లో



# అందరి నోటా జగనన్నే మా భవిష్యత్తు మాటే

## వంట్లమామిడి సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త



అందరి నోటా జగనన్నే మా భవిష్యత్తు.... మా నమ్మకం నువ్వే జగన్ అనే మాట వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో సంక్షేమ సారథికి తిరిగి పట్టం కడతామంటూ ప్రజలంతా చెబుతున్నారు అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం వంట్లమామిడి సచివాలయం పరిధిలోని వంకచింత, కారే బంద, మోదపల్లి, గుర్రం గరువు, పందిదొర్లు గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొని ప్రతి ఇంటికి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పాలన గురించి వివరించే ప్రయత్నం చేశారు. ఈ నాలుగు ఏళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 210 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సర్వేలో భాగంగా పంపించిన పుస్తకంలో పలు ప్రశ్నలు చదువుతూ ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి అనుమతి మేరకు స్టిక్కర్లను వారి ఇళ్లకు అంటించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనను గిరిజనాలంతా ముక్త కంఠంతో ఆహ్వానిస్తున్నారని భవిష్యత్తులో కూడా జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని ముక్తకంఠంతో ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. సంక్షేమానికి ఏ రకమైన ప్రాధాన్యత అయితే ఈ ప్రభుత్వం ఇచ్చిందో మౌళిక వసతుల కల్పనకు కూడా సమ ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలు ఆహ్వానించడానికి జీర్ణించుకోలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి గిరిజన గూడెంను అభివృద్ధి చేసే బాధ్యత జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారని దాని కోసం ఎంత ఖర్చైనా వెనకాడబోరని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంని చేసుకునే బాధ్యత మనమంతా ఐక్యంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర మంగమ్మ, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరి బాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, మాజీ ఎంపీపీ సీదరి రాంబాబు, సర్పంచులు వంతల రాంబాబు, పాంగి రాంబాబు, వణుకు బసవన్న దొర, చిట్టిబాబు, గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, నరసింహమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మినుముల కన్నా పాత్రుడు శ్యామ్ పాస్టర్ పాస్టర్ చిట్టి బాబు మూడవ వెంకన్న బాబు కొర్ర సూరిబాబు డిప్పుల చిన్న శంకర్రావు, గెమ్మిలి పొన్నులరావు, వేమల గోపి, కొర్ర కృష్ణ, పాంగి నవీన్, పాలిక రామ్మూర్తి, పాడేరు సోషల్ మీడియా ఇన్‌చార్జి అల్లాడ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి నిరసన సెగ

## ఎమ్మెల్యేని అడ్డుకున్న గిరిజన సంఘం, నాయకులు.. అడ్డుకున్న పోలీసులు

పాడేరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త



పాడేరు మండలంలోని మోదాపల్లి పంచాయితీ, కాంగెడ్డ, కారెబండ గ్రామాల్లో వైసీపీ గడప గడప కార్యక్రమానికి వెళ్తుండగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి నిరసన సెగ తగిలింది. బీసీలను బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి శాసనసభలో తీర్మానం ప్రవేశపెడితే గిరిజన ఎమ్మెల్యేగా అడ్డుకోవాల్సిందిపోయి ఎందుకు మౌనం వహించారని గిరిజన సంఘం నాయకులు ఆమెను నిలదీశారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.సుందరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నారావు, సూరిబాబు గ్రామస్తులు రహదారిపై బైఠాయించి బోయవాల్మీకి కులం ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. ఎమ్మెల్యేతో లక్కు మాట్లాడుతూ బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే ఆదివాసీలు అన్యాయమైపోతారన్నారు. శాసనసభలో తీర్మానం ప్రవేశపెడితే వ్యతిరేకించాల్సిందిపోయి ఎందుకు మౌనం వహించారు? గిరిజన ఎమ్మెల్యేగా మీ వైఖరి ఏమిటి? అని ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏడుగురు గిరిజన శాసన సభ్యులు, గిరిజన సంక్షేమశాఖ మంత్రితో కలిసి శాసన సభ తీర్మానానికి ఏడు రోజుల ముందు ముఖ్యమంత్రిని కలిశామన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వివరించామన్నారు. అయితే పార్టీ మేనిఫెస్టోలో బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చామని, ఆ మేరకు తీర్మానం కేంద్రానికి పంపించామని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారన్నారు. బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని ఆదివాసీలు, సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని చెప్పారు. నాయకులు ఎమ్మెల్యే కారుకి అడ్డంగా నిలబడ్డారు. గిరిజన సంఘం నాయకులను పోలీసులు ప్రక్కకు లాగేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాజు, భాస్కరరావు, బాలరాజు, లోకేష్, మత్స్యరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒరిస్సా నుండి తరలిస్తున్న 90కేజీల గంజాయిని పట్టుకున్న పాడేరు పోలీసులు

పాడేరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద పాడేరు పోలీసులు కియా కార్‌లో 90కేజీల గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు రాజస్తాన్ వాసులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కియా కార్, 90 కేజీల గంజాయిని, మూడు ఫోన్లను సీజ్ చేశారు. గంజాయిని ఇస్తున్న వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం ఆ సదరు గంజాయిని ఒరిస్సా రాష్ట్రం నుండి కొని తరలిస్తున్నట్టు తెలిసింది. మరో ఇద్దరి ముద్దాయిలను కూడా త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# పేరుకు బంగారాదుంపల్లోడు... అందులో ఉన్నది గంజాయి... నక్కపల్లిలో పోలీసులు చిక్కింది..

నక్కపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



బంగారదుంపలలోడు మధ్యలో గంజాయి మోట్లు మూటపెట్టిన విషయాని గమనించిన పోలీసులు నక్కపల్లి వద్ద పట్టుకున్నారు. మండలంలోని కాగిత -వేంపాడు టోల్ ప్లాజ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంతో వ్యాన్ పరిశీలించగా ఈ బంగారదుంపల లోడ్ వ్యానలో గంజాయి మూటలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజభయ్యా అనే వ్యక్తి పశ్చిమగోదావరి జిల్లా తణుకు ప్రాంతానికి చెందిన శివ ధనుష్ సహాయంతో ఒరిస్సాలో ఈ గంజాయిని లోడ్ చేశారు. ఈ వ్యాన్లో సుమారు రెండు లక్షల విలువచేసే 88 కేజీలు గంజాయి మోట్లతో రాజమండ్రి వైపు వెళుతుండగా ఎస్సై శిరీష ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ తరలించి తరలిస్తున్న వ్యక్తిని తనకు సహాయం అందించిన వ్యక్తిని సీఐ నారాయణరావు విచారణ నిర్వహించారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శిరీష తెలిపారు. కానిస్టేబుల్‌లో మహేష్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరావులు ఉన్నారు.

# ఏసీ-సి ఫేస్ రెస్టారెంట్‌ను క్లబ్ ప్రారంభం

భీమునిపట్నం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ ఆవరణలో సుమారు 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఏసీ సి ఫేస్ రెస్టారెంట్‌ను క్లబ్ ప్రెసిడెంట్ కాయల వెంకట రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఈ నూతన అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య భూమిక వహించిన ఎంఎస్ఎన్ రాజుని అభినందించారు. క్లబ్ సభ్యత్య రుసుము అందరికి అందుబాటులో ఉండేటట్లు చూస్తామన్నారు. మరిన్ని విన్నూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రసంగంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజు, ట్రెజరర్ గోపీనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎన్ఆర్ కే రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ చైర్మన్, కంటిపూడి వెంకటేశ్వర రావు, కమిటీ మెంబెర్స్ మెహర్ కుమార్, ఎన్.భాస్కర్, తిరుమల రావు, సత్యానంద్, ఇతర ప్రముఖులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో హర్ష హీరో టూ వీలర్ డైరెక్టర్ కే సురేష్ లక్ష రూపాయల విలువగల హీరో ప్లెషర్ బైక్ క్లబ్‌కి స్పాన్సర్‌షిప్ ఇవ్వడం జరిగింది.

# ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం నాటకం

మాధవధార, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



హార్బర్ అండ్ పోర్టు పింఛనర్ల ఆధ్వర్యంలో పోర్టు సీతారామ కళ్యాణ మండపం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణ రాయబారం పద్య నాటకం రమ్యంగా సాగింది. పింఛనర్లలో ఉన్న కళాకారులందరూ కలిసి చేపట్టిన ఈ నాటకంలో శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, భీష్ముడు, అశ్వద్ధామ తదితర పాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రముఖ రంగ స్థల నటుడు, పోర్టు పింఛను దారు ఎస్.కె. మిశ్రోను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పింఛనర్ల సంఘం అధ్యక్షులు చౌదరి అప్పారావు, దాడి సత్యనారాయణ, ఎ.నారాయణరావు పాల్గొన్నారు.

# రెండ్రోజులు తీవ్ర వడగాల్పులు

## జాగ్రత్తలు తీసుకోవాల్సిందే : ఏపీ స్టేట్ విపత్తుల సంస్థ

విశాఖపట్నం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త




రాష్ట్రంలో మరో రెండ్రోజుల పాటు తీవ్ర వడగాల్పులు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా.బి.ఆర్. అంబేద్కర్ కోరారు. ఐఎండి అంచనాల ప్రకారం ఈ నెల 16న ఆరు మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 174 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని నిపుణులు అంచనా వేశారు. ఈ నెల 17న కూడా 31 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందంటున్నారు. ఎండల నుంచి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో ప్రజలు బయటకు తిరగవద్దని, ఇళ్లకు పరిమితమవ్వాలని, ఏదైన తప్పని సరి పరిస్థితుల్లో ఎండలో తిరగవలసి వస్తే తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని తెలిపారు.

# మళ్లీ మనదే అధికారం... మన జగనన్నే ముఖ్యమంత్రి

## ప్రజలు మా పక్షాన ఉన్నారు... ఎంపి, ఎమ్మెల్యే ఉపమాక, ఒడ్డిమెట్టలో ప్రారంభమైన మానమ్మకం నువ్వే జగనన్న

నక్కపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఈ రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది వైకాపా ప్రభుత్వమని, మన జగనన్నే ముఖ్యమంత్రి అని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావులు సంయుక్తంగా అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట, ఉపమాక గ్రామాల్లో శనివారం ప్రారంభించారు. ముందుగా దేవవరం ఒడ్డిమెట్టలో శాసన సభ్యులు గొల్ల బాబూరావు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒక పేదరాలిని కలిసి జగనన్న ప్రభుత్వంపై ఉన్న అభిమానాన్ని అడిగి తెలుసుకుని ఆ గృహానికి జగనన్న స్టిక్టర్ అతికించారు. అనంతరం ఉపమాక వెంకటేశ్వరసా ్వమిని ఎమ్మెల్యే బాబూరావుతో కలిసి ఎంపీ డాక్టర్ భీశెట్టి సత్యవతిలు దర్శించుకొనగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ ఎమ్మెల్యే వస్తారని తెలియడంతో ఆలయం వద్ద తప్పెడగుళ్లు, కోలాటాలు ఏర్పాటు చేసి ఆలయ మంతా సందడి



వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి డా.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనంతా దేశంలోని ఏపిని అగ్రగామిగా ఉంచాలన్నదే ప్రధాన లక్ష్యమని అందుకోసమే ప్రతిపక్షాలు లేనిపోని తప్పెడు ప్రచారాలు చేసినా ంరాష్ట్ర ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న ధ్యేయంతో పని చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని చేసినా 2024లో మనదే అధికారం, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అని ఎంపీ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం వైకాపాకు కంచుకోటగా నిరూపిద్దామని అందుకోసం కష్టపడదామన్నారు. ఈ సందర్భంగా ఉపమాక ఎంపీటీసీ కొల్నాటి పార్వతి, బుజ్జి, ఐటి విభాగపు జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబులు ఇరువురు దృష్టికి సీసీ రోడ్లు, మంచినీటి సౌకర్యం, కమ్యూనిటీ భవనాలు, ఇండ్ల స్థలాలు, డ్రైనేజీ సౌకర్యాలను కల్పించాలని కోరగా



స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు రానున్న రోజుల్లో అవకాశం ఉన్న మేరకు నిధులు కేటాయించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎలిమెంటరీ స్కూల్ వద్ద నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మేరకు గ్రామంలో నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్కర్లను ఇండ్లకు అంటించి వారి వ్యక్తిగత అభిప్రాయాలను స్వీకరించి వారితో మటామంతి నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీగా ఇంటింటికి వెళ్లి జగనన్న నాయకత్వం వర్థిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, సర్పంచ్‌లు నేతల జయరత్నకుమారి, తళ్లా భార్గవ్, కొలుకులూరి సురేష్ వర్మ, గొర్ల నర్సింహమూర్తి, పెదపూడి శంకర్రావు, గొర్ల నాగఅప్పలరాజు, అల్లు రమణ, కర్రి రాజబాబు, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, తంగెళ్ల కృష్ణ, పార్టీ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, సీనియర్ పార్టీ నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, మనబాల తాతారావు, బచ్చలరాజు, ఎరిపల్లి ముసలయ్య, మేరుగు కొర్లయ్య, పిక్కి పైడితల్లి, సిద్ధాబత్తుల జోగారావు కుమారుడు, ఉపసర్పంచ్ తోట సత్తిబాబు, వీసం అచ్చిరాజు, ఎస్.రాయవరం పార్టీ నాయకులు కొణతాల శ్రీను, ఎల్లేటి సత్యనారాయణ, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, పల్లా చిన్నబ్బాయిలతోపాటు కొప్పిశెట్టి వెంకటరమణలు ఉన్నారు.

### ఎమ్మెల్యే పరామర్శ

అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న వైకాపా నాయకులు సిద్ధాబత్తుల కృష్ణను పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు శనివారం పరామర్శించారు. ఉపమాక వచ్చిన ఆయన కృష్ణ కోసం వాకబు చేయగా విషయం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. వారితో పాటు వీసం రామకృష్ణ, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు కుమారుడు కార్తీక్ వివాహానికి





రావాలని కోరుతూ రాష్ట్ర రోడ్ల, భవనాల శాఖా మాత్యులు దాడిశెట్టి రాజాకు శనివారం ఆహ్వానం అందించారు. తునిలో రాజా గృహానికి వెళ్లి మే 11న రావాలని కోరారు. ఆ సమయంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకుఉల గూటారు శ్రీను, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శ్రీపతిరాజు, అద్దెపల్లి నూకునాయుడు, ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లి సాయి, దేవవరపు వెంకటరమణలు ఉన్నారు.
(నక్కపల్లి - ప్రభాతవార్త)



# మండలంలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

## ఎంఇఓ సునీత


పరవాడ, ఏప్రిల్15, ప్రభాతవార్త

మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతగా నిర్వహించామని ఎంఇఓ సునీత తెలిపారు. శనివారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు మండలంలో 10వ తరగతి పరీక్షలుకు 1347 మంది విద్యార్థులకు 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది సహకారంతో నిర్వహించామని అన్నారు.

# స్టీల్‌ప్లాంట్ కార్మికుల మహాపాదయాత్ర

## తొలిపావంచా వద్ద స్వామివారికి వినతిపత్రం - సంఘీభావం తెలిపిన టిడిపి, వైఎస్సార్, జనసేన

పెందుర్తి ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ కార్మికుల పాదయాత్రలో భాగంగా స్టీల్‌ప్లాంట్ నుంచి సింహాచలం తొలిపావంచా వరకు పాదయాత్ర కొనసాగింది. ఇందులో భాగంగా సిబిఐ మాజీ జెడి.లక్ష్మినారాయణ పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రలో సింహాచలం పైడితల్లి అమ్మవారు దేవాలయం వద్ద సింహాచలం టిడిపి విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం వైఎస్సార్ పార్టీ నాయకులు ఎర్ర వరంబాబు, లంక సత్తిబాబు, జనసేన పార్టీ నాయకులు పంచకర్ల సందీప్,మజ్జి సూరిబాబు స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. పైడితల్లి అమ్మవారిని దర్శనం చేసుకొని తొలిపావంచా వద్ద స్వామివారికి వినతిపత్రం సమర్పించారు.



అనంతరం ఆయన మాట్లడుతూ జెడి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ మహాపాదయాత్రలో పాల్గొన్న జనప్రభంజనం ప్రయివేటీకరణ వద్దు అని అందరి నోట వినిపించే మాటను కేంద్రం పక్కన పెడితే తగు మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. కేంద్రం ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపుతున్న సంకేతాలు ప్రజల్లో తీవ్ర నిరసనలకు కారణం అవుతున్నాయని అన్నారు. అమ్మడం చాలా సులభం అన్నది గుర్తెరగాలన్నారు. తెలుగు ప్రజల మనోభావాలు గుర్తెరిగి పొరుగు రాష్ట్రం సైతం ఎక్స్‌ప్రెషన్ అఫ్ ఇంట్రెస్ట్ ఈవోఐ లో పాల్గొంటోందన్నారు. ఈ విషయమై ఎపి రాష్ట్రప్రభుత్వం సైతం ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కృషి చేయాలని లక్ష్మినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పోరాటం నుండి కో కన్వీనర్ జె.అయోధ్యరాము, చైర్మన్ మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, కన్వీనర్ కె.ఎస్.ఎన్.రావు, వైఎస్ఆర్‌టియు జనరల్ సెక్రటరి వై.మస్తాన్‌నప్ప, ఐటియుసి ప్రెసిడెంట్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు, సిఐటియు జనరల్ సెక్రటరీ యు.రామస్వామి, జెఎమ్ఎస్ వరసాల శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో ప్రచారభేరి

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త




పాయకరావుపేటలో సిపిఐ సిపిఎం నాయకులు మోదీని గద్దెదింపండి... దేశాన్ని కాపాడా లంటూ నినాదాలతో ప్రచారభేరి కార్యక్రమం చేపట్టారు. ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకూ ప్రచారభేరి కార్యక్రమాలు నిర్వహిం చనున్న సంగతి తెలిసిందే. శనివారం ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు సన్యాసిరావు మాట్లాడుతూ భారతరాజ్యాంగంలో ఉన్న హక్కులను కాలరాస్తూ మోదీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలు వాక్‌స్వాతంత్ర హక్కును అణగద్రొక్కిందన్నారు. రెట్టింపు బాధ్యతలను పేదలపై మోపుతుందన్నారు. బీజేపీప్రభుత్వాన్ని గద్దెదింపడమే ధ్యేయంగా చెప్పారు. సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం నడ్డివిరిచారన్నారు. భారతదేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్‌జిల్లాఅధ్యక్షులు శివప్రకాష్, బందుల సుబ్బలక్ష్మి, పేట మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు, నక్కపల్లి మండల కార్యదర్శి అజయ్‌పార్థ, వీరబ్బాయి, రమణమ్మ, రాజాబాబు, సాయిసతీష్, బత్తిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉందాం... సేవలందిద్దాం...

## మండల పరిషత్ ప్రత్యేకాధికారిణి రమామణి

నక్కపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను వారికి సకాలంలో అందజేసే విధంగా ప్రతీ ఒక్కరం కృషి చేద్దామని అందుకోసం కష్టపడదామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల పరిషత్ ప్రత్యేకాధికారిణి రమామణి అన్నారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మండల స్థాయిలో ఉన్న అన్ని విభాగాలతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి రమామణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండకుండా అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉన్నను క్షమించేది లేదని, ఆ గ్రామంపైన, అక్కడున్న ప్రజలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం



ఉపమాకలో ఉన్న జగనన్న లే అవుట్లను ఆమె పరిశీలించి లబ్ధిదారులతో చర్చించారు. అందరూ కట్టుకోవాలని, ఏ ఒక్కరూ కట్టుకొనలేకపోతే ఆ గృహాలను రద్దు చేస్తామని అన్నారు. మండలంలో గృహనిర్మాణాలతో పాటు మండల స్థాయి అధికారులందరిని సమాయత్తం చేస్తూ ముందుకు నడిపిస్తున్న ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకట నారాయణలను అభినం దించారు. ఆమె వెంట ఎంఇవో డివిడి ప్రసాదు, ఏవో ఉమా ప్రసాదు, ఎలక్ట్రికల్ ఎఇ కృష్ణ, ఎపివో ఈశ్వర రావు, హౌసింగ్ డిఇ విజయన్, ఎఇ రాజు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు నాయుడు, ఆర్ఐ శివ నాగేంద్ర (పిఆర్) లు ఉన్నారు.

# వెంకనన్నను దర్శించుకున్న ఎంపి, ఎమ్మెల్యే...

## ఉపమాకలో ఎంపీ, ఎమ్మెల్యేలకు సత్కారం

నక్కపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వర స్వామిని అనకాపల్లి ఎంపీ డా.బి.సత్యవతి, పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ, అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు శనివారం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి స్వామివారికి రూపాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఉపమాక ఎంపీటీసీ కొల్నాటి బుజ్జి, ఐటి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబులు వారిని సత్కరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ఎంపీపీ ఏనుగు పల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, శీరం నర్సింహమూర్తి, కొల్నాటి పార్వతి, పొడగట్ల పాపారావు, కె.సురేష్ వర్మ, యలమంచిలి తాతబాబు, కర్రి రాజాబాబు, గొర్ల బాబూరావు, మనబాల తాతారావు, ఎల్లేటి సత్యనారాయణ, నేతల జయరత్నకుమారి, పిక్కి పైడితల్లి, సిద్ధాబత్తుల నూకతాత, స్వామి, కొప్పిశెట్టి రమణ, గొర్ల నాగఅప్పలరాజు, గొర్ల నర్సింహమూర్తి, నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, కొణతాల శ్రీను, తళ్లా భార్గవ్, వీసం రాజు, పెదపూడి శంకర్రావులతో పాటు దేవవరపు వెంకట సత్తియ్య, కొల్నాటి నానాజీ అయినంపూడి సురేష్‌రాజు, అల్లాడ కొండబాబులు ఉన్నారు.



మండలంలోని ఉపమాకలో శనివారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఉపమాకలో తప్పిడ గుళ్లు కార్యక్రమం వీక్షించి ఆ గురువును ఎమ్మెల్యే గొల్ల





బాబూరావు, వీసం రామకృష్ణ, శీరం నర్సింహమూఇర్త, యలమంచిలి తాతబాబు, కొప్పిశెట్టి హరిబాబు, మనబాల తాతారావులు, ఘనంగా సత్కరించిన దృశ్యం. ముందుగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శ్రీ ఉపమాక వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
(నక్కపల్లి - ప్రభాతవార్త)

# నేటి నుంచి చేపల వేట బంద్

5వ పేజీ తరువాయి

ఇళ్ళకే పరిమితమయ్యారు. ఇప్పటికే భద్రం చేసుకున్న చేపలను మహిళలు విక్రయిస్తుంటారు. అయితే ఈ 45 రోజులకు సరిపడా తిండిగింజలకు కష్టతరంగా ఉండడంతో ప్రభుత్వం కూడా ఏటా మత్స్యకార భరోసా సేరిట సంక్షేమ పథకాన్ని అమలుచేస్తుంది. దీంతో గంగపుత్రులు భరోసా మొత్తంకోసం ఎదురుచూస్తున్నారు.

# భవనపాడు పోర్టు నిర్మాణంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వెలుగులు

5వ పేజీ తరువాయి

గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ క్రాస్ ప్రామాణికంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద యూనివర్సిటీలో కవరేజ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన తెలిపారు. నోటిఫైడ్ పంటలకు 100 శాతం బీమా, పంట బీమాలో పూర్తి అంకిత భావంతో జగన్ ప్రభుత్వం సేవలందిస్తోందని అన్నారు. ఏపీ స్ఫూర్తితో జాతీయ స్థాయిలో ఫసల్ బీమాలో మార్పులు చేసినట్లు కేంద్రం వెల్లడించిందని అన్నారు. ఇన్నోవేషన్ కేటగిరిలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించినట్లు తెలిపారు. గుంటూరు మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి గుంటూరు మిర్చికి అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకొని మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డ ఏర్పాటు చేయాలని ఈమేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నుకోరుతున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. గుంటూరు మిర్చిలో బ్యాడిగి, తేజ, సన్నం రకాలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో రైతుల ఆదాయం 20శాతం పెరిగిందని అన్నారు. ప్రత్యేక బోర్డు ఏర్పాటు ద్వారా గుంటూరు మిర్చి అభివృద్ధి ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

### వడగాలులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దేశంలో వివిధ ప్రాంతాల్లో వడగాలులు ఇప్పటికే ప్రభావం చూపుతున్నాయని ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి కోరారు. వడదెబ్బ తగలకుండా డాక్టర్లు సూచించిన జాగ్రత్తలు పాటించాలని ప్రత్యేకించి చిన్నారులు, వయోధికులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయొద్దని స్టీల్‌ప్లాంట్ కార్మికుల మహా పాదయాత్ర

5వ పేజీ తరువాయి

గుర్తుచేసుకోవాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం సయితం ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ చేసిన ప్రకటన కార్మిక వర్గంలో అగ్నిజ్వాలలను రేపుతూ మానసిక వేదనకు గురిచేస్తుందన్నారు. మండుతున్న ఎండలను కూడా లెక్కచేయకుండా కార్మికులు మహాపాదయాత్రలో పాల్గొని ప్రైవేటీకరణను నిరసిస్తున్నారన్నారు. కేంద్రమంత్రి ఫగ్గం సింగ్ మాటను సయితం నమ్మలేని స్థితికి కేంద్రం తీసుకొచ్చిందన్నారు. గత రెండేళ్ళుగా కార్మికులు పలురకాలుగా ఎన్నో ఆందోళన కార్యక్రమాను నిర్వహిస్తున్నా కేంద్రం ప్రైవేటకరణవైపే మొగ్గుచూపుతున్నట్టుగా వ్యవహరించడం దారుణమన్నారు. కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే అంశాన్ని మరచిపోవాలని, లేనిపక్షంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరో మహాఉద్యమం చేపట్టకతప్పదన్నారు. ఈ మహా పాదయాత్రలో కార్మిక నాయకులు జె.అయోధ్యారాం, మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, కె.సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా వివరించారు

5వ పేజీ తరువాయి

వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం తదుపరి స్థానిక అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ లేకుపోవడాన్ని గమనించి హుటాహుటీన ఫ్యాన్‌ను అంగన్వాడీ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభం

5వ పేజీ తరువాయి

జెండా ఊపి ప్రారంభించారు. బీచ్ రోడ్డులోని పార్కు హోటల్ వద్ద పూజలు పల్లకీ సేవ నిర్వహించిన అనంతరం సంప్రదాయంలో రీతిలో వేలాదిమంది ఉత్సాహంగా పాల్గొన్న అద్భుతమైన శోభా యాత్రలో కోలాటం వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంపీ జీవీఎల్ కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. వారితో పాటు బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన

5వ పేజీ తరువాయి

సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, ఎస్ఎ రెహమాన్ చైర్మన్లు జాన్‌వెస్లీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, ప్రభుత్వ సలహాదారుడు మిలినియం శ్రీధర్‌రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లంపల్లి రాజుబాబు, పార్టీ ముఖ్యనాయకులు మొల్లి అప్పారావు, బాబా, మారుతి ప్రసాద్ సునీల్ తుల్లి చంద్రశేఖర్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, దడోంజ ఉమామహేశ్వరరావు, అప్పన్న బోని శివరామకృష్ణ, కార్పొరేటర్లు, కోరుకొండ స్వాతి, రెయ్యి వెంకటరమణ జిల్లా నాయకులు బొక్కా శేఖర్ నల్లా రవి, మధు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# లలిత జ్యువెల్లరీలో బ్రహ్మాండమైన వజ్రాభరణాల ఎగ్జిబిషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

హైదరాబాద్ కేపీఐని ఎరుగని స్థాయిలో అతిపెద్ద వజ్రాభరణాల ప్రదర్శన ఇది బ్రేస్‌లెట్ జుమ్కీలు, ఉంగరాలు, వివాహసెట్ నగలు కొలువుతీరాయి కస్టమర్లు నాణ్యమైన వజ్రాభరణాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేవిధంగా లలితా జ్యువెల్లరీ ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. అదిదైన కలెక్షన్ల కలిగిన ఈ ఎగ్జిబిషన్ మిమ్మల్ని అమితంగా ఆకర్షిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రదర్శన ప్రత్యేకత ఏంటంటే వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ.4వేల తక్కువ అంతేకాకుండా ఇప్పటికే ఉన్న ఛార్జీలను ఇంకా తగ్గించాం వీ ఏ రూ. 999 మాత్రమే చిన్న ఉంగరాలు నుంచి పెద్ద నెక్లెస్ వరకు అలాగే చెవిపోగులు నుంచి బ్రేస్‌లెట్ గాజుల వరకు ప్రతి వజ్రాభరణం ప్రత్యేకంగా తయారు చేసినవే హైదరాబాద్ కే మణిహారికట్టింగ్ నిలిచే ప్రదర్శన ఇది. అన్ని నగలు వీవీఎస్ 1 క్లారిటీ మరియు వీవీఎస్ క్లారిటీతో ఉన్నవే ఈ-ఎఫ్ కలర్‌గ్రేడ్ కలిగినవి జీ-హెచ్ వంటి తక్కువ గ్రేడ్ వజ్రాభరణాలను విక్రయించడం లేదు. లలితా జ్యువెల్లరీ కస్టమర్ కోసం స్వేచ్ఛాపూర్వక బై బ్యాక్ పాలసీని అందిస్తోంది. వజ్రాభరణాలను 100 శాతం మార్పుకోవచ్చు. నగలను అయితే 90 శాతం నగదుగా 85 శాతం బైబ్యాక్ పనికి కలదు.

# దళితుల పక్షపాతి టీడీపీ అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయకుమార్

5వ పేజీ తరువాయి

అన్నారు. బాబాయ్ హత్యను ప్రచారం చేసి జగన్ అధికారంలోకి వచ్చారు. రేపు అమ్మకు తల్లికి కూడా రక్షణలేదు మీరు కూడా జాగ్రత్తగా ఉండండి అని చెప్పారు. నువ్వే మా నమ్మకం అని చెప్పారు. నువ్వు మా నమ్మకం అని రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లకు స్టిక్కర్లు పెడుతున్నారు. మీకు ఎవరైనా హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఆఖరికి రాష్ట్రంలో కుక్కలు కోతులు, కూడా నీ మోహం కూడా చూడలేకపోతున్నాయ్ ప్రతిపక్ష పార్టీల పై కక్ష సాధింపుగా చేస్తున్నాడు జగన్‌రెడ్డి అని అన్నారు.

# వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం తగ్గదని తెలిపోయింది

5వ పేజీ తరువాయి

పెరిగింది. ఈ నేపథ్యంలో ఇవాళ బిడ్ దాఖలు చేసిన సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కు మూలధనం సమకూర్చడం ద్వారా తయారైన స్టీల్‌ప్లాంట్ కాపాడుకునేందుకు విరాళాలు సేకరించి ఆ మొత్తం తామే ఇవ్వాలని వీవీ లక్ష్మీనారాయణ నిర్ణయించారు. ఇందుకోసం విశాఖలో విరాళాలు సేకరించాలని ఆయన నిర్ణయించారు. దీంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ బిడ్ల వ్యవహారం మరో మలుపు తిరిగినట్లయింది. ఇవాళ విశాఖ స్టీల్‌ప్లాంట్ బిడ్ కోసం ఆసక్తి వ్యక్తీకరణ చేసిన జేడీ లక్ష్మీనారాయణ కీలకవ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ తెలుగు వారందరికీ బిడ్డ లాంటిదని దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందుకోసం తాను వైజాగ్ స్టీల్ బిడ్ దాఖలు చేశానన్నారు. అలాగే ఈ స్టీల్‌ప్లాంట్ బిడ్‌కు కొత్త విధానంలో నిధులు సేకరించబోతున్నట్లు లక్ష్మీనారాయణ వెల్లడించారు. దీంతో ఈ కొత్త విధానంపై చర్చ మొదలైంది. లక్ష్మీనారాయణ చెబుతున్న కొత్త విధానం క్రౌడ్ ఫండింగ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్ వంటి విధానాల్లో నిధులు విరాళాల రూపంలో సేకరించబోతున్నారు 8.5 కోట్ల మంది నెలకు వంద రూపాయలు చొప్పున ఇస్తే రూ. 850 కోట్లు జమ అవుతాయని ఇలా నాలుగు నెలల పాటు ఇస్తే స్టీల్‌ప్లాంట్ కోసం అవసరమైన బిడ్డింగ్ మొత్తం సమీకరించవచ్చని సీబీఐ మాజీ జేడీ తెలిపారు. దీంతో ఇప్పుడు వివి లక్ష్మీనారాయణ విరాళాల సేకరణ ఆసక్తి రేపుతోంది.

# పాండురంగస్వామి ఆదాయానికి శఠగోపం

5వ పేజీ తరువాయి



వల్ల తుని పాండురంగస్వామి షాపింగ్ కాంప్లెక్సులో నెలకు 5 లక్షల రూపాయలు రావలసిన ఆదాయం వేలాది రూపాయలకే పరిమితం అయ్యిందని భక్తుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సు స్థలంలో షాపులు పూర్తిగా కూల్చివేసి నూతనంగా 30 షాపులు నిర్మించాలని 10ఏళ్ళ క్రితం ప్రతిపాదనలు సిద్దంచేశారు. దేవస్థానం అధికారులు శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సులో ఉన్న వ్యాపారులతో కుమ్మక్కవ్వడం వల్ల నూతన షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం ప్రతిపాదన కలగానే మిగిలిపోయింది. ఈ ఆలయానికి సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేట నడిబొడ్డు తాండవాబ్రిడ్జిని ఆనుకుని పురాతనకాలం నుంచి ఇక్కడ శ్రీశ్రీశ్రీ పాండురంగదేవస్థానం ఉంది. ప్రసిద్ది చెందిన ఈ ఆలయానికి వేలసంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ ఆలయానికి ఒక ఈవో, అటెండర్, అర్చకులు, స్వీపర్ తదితర ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు. ఈ ఆలయానికి సుమారు 25 లక్షలకుపైగానే షాపింగ్ కాంప్లెక్స్ తదితర వాటిద్వారా సంవత్సర ఆదాయం వస్తుందని తెలిసింది. శిధిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని ఈ దేవస్థానంనకు



నియమించిన ట్రస్టుబోర్డు చైర్మర్ల పుణ్యమా అని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందింది. శిదిలమైన ఈ ఆలయాన్ని సుమారు 40 లక్షలకుపైగా పట్టణంలో ప్రజల ద్వారా ఆర్థికవనరులు సమకూర్చి అప్పటిచైర్మన్ యాళ్ళ వరహాలబాబు ఆలయం నిర్మించారు. అదేవిధంగా ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లిసాయిబాబా తదితరులు చైర్మన్‌లుగా ఉన్నప్పుడు కూడా ఈ ఆలయంనకు ఆనుకుని షాపింగ్ కాంప్లెక్సు కళ్యాణ మండపం నిర్మించారు. దీంతో దేవస్థానానికి లక్షల్లో ఆదాయం పెరిగింది. ఆలయానికి ట్రస్టుబోర్డు చైర్మన్ వచ్చిన ప్రతిసారీ ఆలయం ఏదో ఒక అభివృద్ధి జరిగేది. కాగా తుని పట్టణ నడిబొడ్డున సుమారు 450 గజాలకు పైగా దేవస్థానం స్థలంలో సుమారు 10 షాపులతో షాపింగ్ కాంప్లెక్సు ఉంది. ఈ షాపింగ్ కాంప్లెక్సు శిధిలమైపోవడంతో ఆ స్థానంలో మూడు ఫ్లోర్లతో సుమారు 30 కొత్తషాపులు నిర్మించాలని అప్పటిచైర్మన్ దగ్గుపల్లి సాయిబాబా ప్రతిపాదనలు సిద్దంచేశారు. ఆ శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సులో ఉంటున్నవారు అద్దెచెల్లించే విషయంలో వచ్చిన వివాదం వల్ల దేవస్థానం అధికారులు కోర్టుకు ఎక్కడంతో అప్పట్లో షాపింగ్ కాంప్లెక్సు ప్రతిపాదన నిలిచిపోయింది. కోర్టు వివాదం మూడేళ్ళ క్రితమే పూర్తయ్యింది. అయినా షాపింగ్ కాంప్లెక్సు నిర్మించే విషయంలో అధికారులు అడుగులు వేయలేదు. కాగా శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సు కడితే ఎక్కడ అద్దెలు పెరిగి తమమీద భారం పడుతుందన్న ఉద్దేశ్యంతో ఎవరికివారు శిధిలమైన షాపులను అధికారులకు లంచాలు ఎరచూపి తమషాపుల్లో ఉన్న ప్లేస్‌లో స్లాబ్‌లు సైతం వేసుకుని షాపులు నిర్మించేసుకుంటున్నారు. ఇటీవల మెయిన్‌రోడ్‌కు ఆనుకుని ఉన్న సూరిశెట్టిసూర్యారావు అండ్‌సన్ పేరుతో ఉన్న ఒకషాపు సుమారు 15రోజులకు పైగా పైన స్లాబ్‌వేసి మరమ్మత్తు పనులు చేపట్టారు. వాస్తవానికి తాత్కాలిక మరమ్మత్తులు చేసుకోవచ్చునని మేజర్‌గా మరమ్మత్తులు చేసుకునే హక్కు షాపులో ఉంటున్న వ్యక్తులకు లేదు. దేవస్థానం అధికారులు ఈషాపు యజమాని స్లాబ్‌సైతం వేసి మేజర్ మరమ్మత్తులు చేస్తున్నప్పటికీ స్థానిక ఈవో గాని ఇతరత్రా దేవస్థానం అధికారులు గానీ పట్టించుకోలేదు. షాపుయజమాని చేతివాటం వల్లే షాపునిర్మాణాన్ని దేవస్థానం అధికారులుఆపలేదని దేవస్థానం అధికారులపైన పెద్దఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఈ శిధిలమైన 450 గజాల స్థలంలో అనుకున్న ప్లాన్ ప్రకారం 30సాపులు నిర్మిస్తే నెలకు 6లక్షలకుపైనే ఆదాయం వస్తుంది. ఇక్కడ షాపురెంట్ 25వేలనుంచి 40వేలరుపాయల వరకూ ఉంది. కానీ దేవస్థానం అధికారులు శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సులో ఉంటున్న వారితో కుమ్మక్కై నూతనషాపులు నిర్మాణం జరుగకుండా చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఇలా ఉండగా దేవస్థానం ఈవో వెంకటాద్రి దృష్టికి శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సు షాపు నిర్మాణం జరుగుతున్న విషయం తీసుకువెళ్ళగా షాపు పరిశీలిస్తానని చెప్పారు. కాగా తర్వాతరోజే షాపు మరమ్మత్తులు చేస్తున్న వ్యక్తి బయటపనులు పూర్తికావడంతో లోపల పనులు హడావడిగా ఆపివేసి షాపును యదావిదిగా రన్‌చేసేసారు. దీన్నిబట్టి చూస్తేఅధికారులు సఫోర్టు నిభందనలకు విరుద్దంగా షాపులు నిర్మిస్తున్న వారితో ఏవిధంగా ఉందో అర్ధం అవుతుంది. శిధిలమైన షాపు పొరపాటున క్రిందపడి కృంగిపోతే దానివల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే అందుకు భాద్యత అధికారులే వహించాలి. కానీ అధికారులు ఆదిశగా అడుగులు వేయకుండా శిధిలమైన షాపింగ్ కాంప్లెక్సు లో తిరిగి అందులో ఉంటున్నవారే షాపింగ్ నిర్మించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. దీన్నిబట్టిచూస్తే దేవస్థానం అధికారుల అవినీతి ఏస్థాయిలో ఉందో బహిరంగంగా అర్ధం అవుతూనే ఉంది. తక్షణమే దేవస్థానం ఉన్నతాధికారులు స్పందించి తునిలోని శిధిలమైన పాండురంగదేవస్థానం కాంప్లెక్సు స్థానంలో కొత్తగా 30షాపులతో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించి పాండురంగదేవస్థానం ఆలయానికి ఆదాయం పెంచాలని భక్తులు కోరుతున్నారు.

# సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

విశాఖపట్నం, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఆశతో ప్రజలు ఆరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు ఆరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా ఆరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అహారపదార్థాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ అహారపదార్థాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, ఆర్ధికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే ఆందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్థాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్థాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

### కొంపముంచుతున్న కల్తీ అహారం:

నాన్‌విజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన అకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలాచోట్ల ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపథ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను అహారంతినడం తగ్గించడం ఎంతోఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్థాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్దులలో నిద్రలేమి, అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలుపైకూడా కల్తీ ప్రభావంపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులుకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు అగ్రహంవ్యక్తంచేసినా కల్తీనిరోధానికి ప్రభుత్వశాఖలు చిత్తశుద్ధితో కృషిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను వంటపంటిచ్చుకంటున్నారని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్థాలపట్ల అవగాహనతో, అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

### కల్తీ జరిగేది ఇలా:

సాధారణంగా అహారపదార్థాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్థాలు నిత్యం అమ్మకాలు సాగించే దుఖానుదారులుకన్నా, సంతలలోను, గ్రామాలలో వాహనాలపై తిరుగాడే వ్యాపారులుఎక్కువగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్థాన్ని పరిశీలిద్దాం.

కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులుకూడా రావు. దీనితో ఈపంటసాగు అంతంమాత్రంగానే లాభసాటిగా ఉందని చాలమంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కారంకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. దీంతో చాలామంది అక్రమదారులు కారంపొడిలో ఎక్కువగా రంపపుపొట్టు, రంగు వచ్చేలా కాంగోరెడ్ అనే కెమికల్‌ను కలుపుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకెమికల్ పెట్రోలియం బైప్రొడక్టు. ఈ రకంగా కల్తీకి పాల్పడడంవలన వ్యాపారులకు డబ్బులు, కొనుగోలుదారులకు క్యాన్సరు వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని కల్తీనిరోధకశాఖ, వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### దీనిని ఎలా గుర్తించాలి:

కారంపొడిని టీస్పూన్‌లో కొద్దిగా తీసుకుని, దానిలో బాత్‌రూం క్లీన్‌చేసే యాసిడ్(డైల్యూటెడ్ హెచ్‌సిఎల్) కొద్దిగా పోయాలి.దీనితో కారంపొడి మొత్తం గులాబీరంగులోకి మారిపోతోంది. కాసేపటి తర్వాత దానిలో కొన్ని నీళ్ళుపోస్తే మళ్ళీ ఎరుపురంగులోకి వస్తే అది నిజమైన కారంపొడి. ఒకవేళ రాకుండా రంగులుమారితే కల్తీచేసిన కారంగా అనుమానించవచ్చు. పసుపు పొడి: పసుపు పంటకూడా అధికశ్రమ, ఖర్చుతో కూడిన వ్యవసాయసాగు. దీనితో దీనిని కూడా కల్తీ అక్రమార్కులు వారికి అనుకూలంగా మార్చుకుని, డబ్బులు సంపాదిస్తున్నారు. ఇతర పొడులకు మెటానిల్ ఎల్లో అనే రంగు కలిపి పసుపురంగులోకి మారుస్తున్నారు.

# విద్యుత్ ఉపకేంద్ర స్థలాన్ని పరిశీలన చేసిన డిప్యూటీ సిఎం

మాడుగుల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఆధ్వర్యంలో మండలంలోని తారువ చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ సదుపాయాలు మరింత మెరుగు పరిచేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చొరవ చూపించారు. ఇందులో భాగంగా 33/11కెవి సామర్థ్యంతో రూ.3.8 కోట్ల వ్యయంతో సుమారు 40 సెంట్ల స్థలంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్ర ప్రాంతాన్ని విద్యుత్ అధికారులతో కలిసి మంత్రి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఆయన వెంట విద్యుత్ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌బాబు, చోడవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.కె.గౌరీ ప్రసాద్, దేవరాపల్లి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్ కె.శంకర రావు ఉన్నారు.

# జగనన్న పాలనలో ప్రతిపక్షం, అధికారపక్షము రెండూ మేమే

### మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువయ్యాం -జగనన్నే మా భవిష్యత్తు సక్సెస్ మీట్‌లో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్15,ప్రభాతవార్త



జగనన్న పాలనలో అధికార పక్షమే ప్రతిపక్ష పాత్రను కూడా పోషించి పాలిస్తుందని ప్రతి సమస్యను తామే నేరుగా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకొని మరీ వాటిని పరిష్కరిస్తున్నామని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంతో ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభించిందని పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ సక్సెస్ మీట్‌ను పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తన క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జలపల్లి సుభద్ర, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ పెట్రో కెమికల్ కారిడార్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ, వివిధ నామినేటెడ్ పదవులలో నున్న పెద్దలు, ఎం.పి.టి.సిలు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చాలా విజయవంతంగా నడుస్తూ ఉండడాన్ని మనమంతా చూస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గాని మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలపై గాని ప్రజల అభిప్రాయాలను ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోగలుగుతున్నామని చెప్పారు. ఒకపక్క ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూనే మరో పక్క ప్రభుత్వం ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని కూడా వివరించే ప్రయత్నం చేసేందుకు ఈ కార్యక్రమం అద్భుతంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల మద్దతును వారి మనసులను చూరగొనే ప్రయత్నంలో వైఎస్సార్సీపి ఈ కార్యక్రమం ద్వారా విజయం సాధించిందని చెప్పాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల గృహ సారధులు 60 లక్షల మందిని కలవడం జరిగిందని ఇది నిజంగానే రికార్డ్ అని చెప్పారు. ప్రజల మద్దతు కోరుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందుతున్న వారు 47 లక్షల మంది మిస్డ్ కాల్ ఇచ్చి జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో పట్నంలో ఉండే గల్లీ దగ్గర నుంచి మారుమూల పల్లె వరకు గిరిజన ప్రాంతాల్లో తండాల వరకూ గడప గడపలోనూ మా నమ్మకం నువ్వే జగన్ నినాదం వినిపించిందని జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే అభిప్రాయాన్ని ప్రజలంతా వ్యక్తం చేశారని తెలిపారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండాలని బలమైన నాయకుడు ఉంటేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలందరూ నమ్మారని తెలిపారు. ప్రజలు ఓట్లతో గెలుపొందిన ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు మాత్రమే జవాబుదారీ అనే సిద్ధాంతాన్ని అసెంబ్లీ హాళ్ళకో, సమావేశాలకో పరిమితం కాకుండా ప్రజల వద్దకే వెళ్లాలి ప్రజలతో అభిప్రాయం తెలుసుకోవాలని అప్పుడే దాని సాధికారత లభిస్తుందన్న విషయాన్ని నమ్మినటువంటి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ప్రజా ప్రతినిధి వాళ్లకు ఓట్లేసిన ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలుసుకొని ప్రభుత్వ పాలన పైనా సంక్షేమ పథకాల పైనా అభిప్రాయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడిందని తెలిపారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాల్లో 98.4% విజయవంతంగా అమలు చేయగలిగాం కాబట్టే ప్రజాప్రతినిధులమైన తాము ప్రజల వద్దకు వెళ్లి మీకు ఏ మేరకు మేలు జరిగింది? ఇంకా ఎక్కడ అన్యాయం జరుగుతుంది? అనే విషయాన్ని స్పష్టంగా అడగగలుగుతున్నామని అన్నారు. ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందలేదని గాని, అభివృద్ధి కుంటుపడిందని గాని ప్రతిపక్షాలు ప్రశ్నలు గాని సందేహాలు గానే లేవనెత్తిన అవకాశం లేని విధంగా ఈరోజు పాలన సాగుతుందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేమే అధికార పక్షం.... మేమే ప్రతిపక్షంగా పాలన కొనసాగిస్తున్నామని సమస్యల మేమే నేరుగా తెలుసుకుంటున్నామని అవకాశాన్ని ప్రతిపక్షాన్ని కూడా ఇవ్వడం లేదని సమస్యలు అనేవి జీరోగా చేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాల అందని వారిని మేము స్వయంగా వెళ్లి అడిగి తెలుసుకుని వారు వారికి ఆ పథకాలను వర్తింప చేస్తున్నామని అన్నారు. ఆ పనులన్నీ చేస్తున్నప్పుడు ప్రతిపక్షానికి ప్రభుత్వాన్ని నిందించే అవకాశం లేకుండా పోయిందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

# అసెంబ్లీ తీర్మానాన్ని తిరస్కరించి న్యాయం చేయాలి

### రాష్ట్రపతిని, దేశ ప్రధానిని, గిరిజన శాఖ మంత్రిని కలిసి వినతి -జాతీయ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల (జేఏసీ) అధ్యక్షుడు చందా లింగయ్య దొర

పాడేరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త



మార్చి 23న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీలను ఆదివాసీల జాబితాలో చేర్చుటకు అసెంబ్లీలో తీర్మానించి ఆమోదం కొరకు కేంద్ర ప్రభుత్వానికి పంపిన తీర్మానాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని ఖమ్మం మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, జాతీయ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల (జేఏసీ) అధ్యక్షులు చందా లింగయ్య దొర డిమాండ్ చేశారు. శనివారం పాడేరులో గిరిజన భవన్‌లో జిల్లా స్థాయి సమావేశం అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జల్లా అధ్యక్షుడు (జేఏసీ) ముఖి శేషాద్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చందా లింగయ్య దొర మాట్లాడుతూ త్వరలో ఢిల్లీలో అన్ని ఆదివాసి సంఘాలు ఆదివాసీ ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్రపతిని, దేశ ప్రధానిని, గిరిజన శాఖ మంత్రిని, తదితర శాఖ అధిపతులను కలిసి అసెంబ్లీ తీర్మానాన్ని తిరస్కరించి ఆదివాసీలను రక్షించాలని వినతిపత్రం ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. అలాగే జీఓ నెం.3ని పునరుద్ధరించాలనీ, గోదావరి, వంశధార ఇతర నదులతో పోలవరం ప్రాజెక్టు బాధితులకు ఆదుకొని సరైన ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 5వ భారత రాజ్యాంగం (షెడ్యూల్డ్ ప్రాంతాలను) రక్షించాలని, జాతీయ స్థాయిలో పైన తెలుపబడిన సమస్యల సాధన కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిసా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలతో కలిసి జాతీయ ఆదివాసి సింహగర్జన సభ భద్రాచలంలో జూన్ నెల 11న జరుపుటకు నిర్ణయించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు కలిసి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సంపదలను బహుళ జాతీయ కంపెనీలకు అప్పజెప్పి ఆదివాసీలను తరలించి ఆదివాసీల ఉనికి లేకుండా చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. దీనిని తిప్పికొట్టేందుకు జాతీయస్థాయిలో ఆదివాసీలు ఏకమై భారత రాజ్యాంగ హక్కులను రక్షించుకోవాలని అందుకే ఆదివాసి సింహగర్జన సభ భద్రాచలంలో నిర్వహిస్తున్నామని ఈ సభను విజయవంతం చేసి జాతిని రక్షించుకోవాలని చందా లింగయ్య దొర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు మాట్లాడుతూ ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు ఏకమై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానాన్ని బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో కలుపుటకు తీసుకున్న నిర్ణయాన్ని తిప్పి కొట్టాలని లేదా ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని లేకుంటే ఆదివాసీ గ్రామాలకు రానివ్వకుండా ప్రతిఘటించాలని మాజీ ఎమ్మెల్యే రాజారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మన్యసీమ రాష్ట్ర సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాలువ సింహాచలం, జేఏసి జిల్లా అధ్యక్షుడు రామారావు దొర, ఐఏఈఎఫ్ శ్రీనివాస పడాల్, ఏఐఏఈఎఫ్ సోమెల సింహాచలం, (జేఏసీ) మచ్చ కొండబాబు, ఆదివాసి జిల్లా (జేఏసీ) లక్కే భాస్కర్, కే మన్మధరావు, మానవ హక్కుల పోరాట సమితి జె.సూర్యనారాయణ, జనసేన పార్టీ ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య, అఖిలభారత ఆదివాసీ వికాస పరిషత్ ప్రతినిధి బి.చిట్టిబాబు, డా.అడపా నరసింహనాయుడు, జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర పాల్గొన్నారు.

# అసెంబ్లీలో చేసిన తీర్మానంను రద్దు చేయాలి



### ఒక రోజు దీక్షలో ఉద్యమ నేతలు

పాడేరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

ఆదివాసీ ఉద్యమ జెఏసి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో బోయ వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ జంక్షన్ వద్ద ఒక్కరోజు మహాదీక్ష కార్యక్రమం విజయ వంతం అయింది. ఉదయం పది గంటలకు ప్రారంభమై సాయంత్రం ఆరు గంటల వరకు నిర్విఘ్నంగా కొనసాగింది. ఉదయం పది గంటలకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, జెఏసి నాయకులు వంపూరి గంగులయ్య, కురుసా ఉమామహేశ్వరరావు, గిడ్డి ఈశ్వరి, కూడ కృష్ణారావు, బొర్ర నాగరాజు, మత్స్యరాస మణికుమారి, గిడ్డి వరలక్ష్మి, కిల్లు వెంకటరత్నం మొదలగువారు డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాదీక్షలో కూర్చున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి మాట్లాడుతూ బోయవాల్మీకి, బెంతు ఒరియాల మీద ప్రభుత్వంకు ప్రేమ ఉంటే వారికి ప్రత్యేక కోటా కేటాయించి రిజర్వేషన్లను ఇవ్వాలని లేదా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కులాలను అభివృద్ధి చేయాలనే తప్ప ఆదివాసీల పొట్ట కొట్టి ఆ కులాలకు దోచి పెట్టేందుకు ప్రభుత్వం తీర్మానంను చేసిందని అన్నారు. ఈ తీర్మానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదివాసీలు అంగీకరించరని అన్నారు. రామారావు దొర మాట్లాడుతూ జగన్ దొడ్డిదారిన మైనింగ్ చేస్తూ బాక్సైట్‌ను దోచుకెళ్లేందుకే గిరిజన ద్రోహి కుంభా రవిబాబు చేత ఆమోదం వేయించుకున్నారని, కావున గిరిజన ద్రోహులైన ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంభ రవిబాబు, ఇతర వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు అందరూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేగం సూర్యనారాయణ, ఆర్.నాగభూషణరాజు, కె.గంగన్న పడాల్, పలాసి కృష్ణారావు, గంగరాజు, బుడిదె సుమన్, సుమారు ఆరువందల మంది ఆదివాసీ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సృజనవాణి ఆధ్వర్యంలో 17 నుంచి ఉచిత పాలిసెట్ కోచింగ్



మాడుగుల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమలైన శైలిలో గత కొన్నాళ్లుగా ఉచిత సేవా కార్యక్రమాలు అందిస్తున్న సృజన సంస్థ ఈనెల 17వ తేదీ నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత పాలిసెట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు రామారావులు శనివారం తెలిపారు. వ్యక్తి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి అంటే విద్య అనేది చాలా అవసరం, అయితే చాలా మంది విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన చేత తక్కువ చదువులకే పరిమితమై పోతున్నా తరుణంలో తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల మూలంగా పిల్లలను ఆపై చదువులు చదివించలేక పోతున్నారన్నారు. ఒక కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చదువు ఒక్కటే మార్గమని సృజనవాణి గుర్తించిందని అందుకే, సృజనవాణి స్వచ్ఛంద సంస్థ చదువుపై ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సరైన కెరీర్ గైడెన్స్ ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడతారని భావించి, సృజనవవాణి స్వచ్ఛంద సంస్థ ప్రతి సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని, వారు జీవితంలో త్వరగా స్థిరపడతారనే ఉద్దేశ్యంతో గత 8సం.గా నుండి పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ విశాఖపట్నం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇవ్వడం జరుగు తుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈనెల 17 నుంచి మే 8వ తేదీ వరకు సృజనవాణి పాలిసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కోచింగ్‌కి చుట్టుప్రక్కల ఉన్న 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 60 మంది విద్యార్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఇంకా ఎవరైనా ఉంటే తమన్న సంప్రదించాలని కోరారు.

## శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవ గోడ పత్రికా ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



వి.మాడుగుల మండలం ఎం.కోటపాడు, ఎం.కె.వల్లపురం గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవ వేడుకలు ఈ నెల 18న వైభవంగా అలయ కమిటీ వారు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన తీర్థ మహోత్సవ పోస్టర్‌ను శనివారం తారువలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, మాజీ సర్పంచ్ కొట్ని శ్రీరామ్మూర్తి, ఎంకే వల్లాపురం ఉప సర్పంచ్ కరణం రాము తదితరులు పాల్గొన్నారు. ఉత్సవం ఘనంగా జరపాలని డిప్యూటీ సీఎం సూచించారు.

## ప్రమాదకరంగా వున్న కల్వర్టులను వెంటనే పునర్నిమించాలి

### సీపీఎం ఆధ్వర్యంలో నిరాహారదీక్ష



చోడవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

చోడవరం రోడ్డులో గోవాడ, వెంకన్నపాలెం కల్వర్టులు శిథిలమై ప్రమాదకరంగా ఉన్న వాటిని పునర్నిమించాలని, రక్షణ గోడలు నిర్మించాలని సిపిఎం పార్టీ చోడవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వెంకన్నపాలెం కల్వర్టు వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలు సీపీఎం పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీరామ్ ప్రారంభించారు. ఈకార్యక్రమం ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన కల్వర్టు నిర్మించాలని సిపిఎం పార్టీ ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం గాని, ప్రజా ప్రతినిధులు కానీ కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. అత్యంత ప్రమాదకరంగా ఉన్న ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడమే అన్నారు. ఈ రోడ్డు అనకాపల్లి, పాడేరు, విశాఖ జిల్లాలకు ప్రధాన రహదారిగా వున్నది. రోజూ వేలాది మంది ప్రయాణించే ప్రధాన రోడ్డు రోజూ అనేక మంది వాహన దారులు ప్రమాదాలకు గురౌతున్నారు. సుమారు ఏడాది కాలంలో కల్వర్టులు రక్షణ గోడలు పడిపోయిన, బ్రిడ్జి కూలిపోయే స్థితిలో ఉన్నా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నా పట్టించుకోకుండా వున్నారనీ మండిపడ్డారు. గడప గడప కు సమస్యలు తెలుసుకుంటున్నామని చెబుతున్న అధికార పార్టీ నాయకులు కల్వర్టులు నిర్మించాలని సంవత్సర కాలంగా పోరాడుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం అన్యాయం అన్నారు. ప్రధాన రహదారిలో ఈ కల్వర్టులు చాలా ఇరుకుగా ఉండడం కూడా నిత్యం ప్రమాదాలకు, ట్రాఫిక్ జాములకు కారణంగా వున్నదన్నారు. నిత్యం భారీ వాహనాలు, 3 జిల్లాల బస్సులు, చెరుకు క్రషర్ సీజన్లో చెరుకు లోడు వాహనాలకు ఈ రోడ్డే ఆధారమని ఈ కల్వర్టులను విస్తరించడం కూడా చాలా అవసరమన్నారు. ప్రజలు, ప్రయాణీకుల ప్రాణాలకు ఏదైనా హాని జరకముందే స్పందించి కల్వర్టులను పునర్నిమించాలని కోరుతున్నారు. లేనట్లయితే భవిష్యత్తు మా ఉద్యమాలు తీవ్రతరం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు, మండల నాయకులు ఎస్‌వి నాయుడు, రొంగలి దేముడు నాయుడు, ఈ.నర్సింహామూర్తి, జి.దేముళ్లు, కోటి, నంబారు మాలినాయుడు, జె.శ్రీనివాస్, కె.జాన్ తదితరులు దీక్షల్లో కూర్చోగా, రిటైర్డ్ మాస్టారు నడుపూడి దేముడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వాహన దారుల నుండి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈమార్గం లో వెళుతున్న మాజీ శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.రాజు సంతకాలు చేసి మద్దతు తెలిపారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభించిన ధర్మశ్రీ

చోడవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



రావికమతం మండలం గొంప గ్రామ శివారు బుచ్చయ్యపేట మండలం సీతయ్య పేట గ్రామానికి సమీపంలో నయారా కంపెనీ పెట్రోల్ బంకును శనివారం శాసనసభ్యులు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ప్రభుత్వ విప్, కరణం ధర్మశ్రీ ప్రారంభోత్సవం చేశారు. అనకాపల్లి గ్రామీణ జిల్లాలో ఎర్రవాయి ప్రాంతంగా పేరు పొందిన ఈ ప్రాంత ప్రజలకు రవాణా అవసరాలు నిమిత్తం పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం విషయం అని చెబుతూ బంకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన పెట్రోల్, లూబ్రికెంట్స్ ఉత్పత్తులను అందజేస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని వారి ఆకాంక్షను తెలిపారు. ఈ కార్యక్రమంలో రావికమతం ఎంపీపీ పైలరాజు, రోలుగుంట ఎంపీపీ శ్రీనివాస్ విశాఖ డైరీ డైరెక్టర్ జి.సత్యనారాయణ, రుత్తల బాపునాయుడు, గ్రామ సర్పంచ్ కంట్రీడ్డి గోవింద్, స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు అందరూ హాజరయ్యారు.

## గృహ నిర్మాణాలు పరిశీలించిన ఎంపీడీవో



మాడుగుల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో జంపిన ఎం.కృష్ణాపురం గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న గృహ నిర్మాణ పనులను ఎంపీడీవో పీఎస్ ఎల్వీ మీనా కుమారి హౌసింగ్ ఏఈ ఎల్ సత్యనారాయణతో కలిసి శనివారం పరిశీలించారు. జంపన లేఔట్‌లో 13 గృహాలు ఎం.కృష్ణపురం లేఔట్‌లో 32 గృహాలు నిర్మిస్తుండ గా హౌసింగ్ దే పురస్కరించుకొని ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు పనులు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై సంబంధిత అధికారులు సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు చొరవ చూపి లబ్ధిదారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## పశు విజ్ఞాన బడి కార్యక్రమం

మాడుగుల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మాడుగుల గ్రామం కర్రివారి పాకల వద్ద శనివారం మాడుగుల ప్రాంతీయ పశు వైద్య సహాయ సంచాలకులు డా.వి. చిట్టినాయుడు ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండాకాలంలో పశువుల సంరక్షణ, దూడపెయ్యిలలో మరణాలు నివారణ, 75 శాతం సబ్సిడీపై కాకి జొన్న గడ్డి విత్తనాల లభ్యత, రూ.500కి లింగ నిర్ధారిత వీర్యం, జులై 31వ తేదీ వరకు ఉచిత కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ల పంపిణీ, డా.వైఎస్.ఆర్. సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించారు. తీవ్రమైన ఎండల వల్ల పశువులు అధికవేడి, తాపానికి గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణం కూడా సంభవించే ప్రమాదమున్నదని వివరిస్తూ పలు సూచనలు చేశారు. ఎండాకాలం దృష్ట్యా పశువులను వీలైనంత వరకు ఉదయం, సాయంత్రం మాత్రమే మేతకు బయటకు వదలాలి, వీలైనంత ఎక్కువగా పచ్చి మేత అందించాలి, పాకలు, కొట్టాలు షెడ్ చుట్టుపక్కల నీడనిచ్చే చెట్లను పెంచాలనీ, తగినంత పరిశుభ్రమైన చల్లని త్రాగునీరు అందించాలనీ, ప్రతి పశువుకు రోజుకు 60 నుంచి 70 లీటర్ల నీరు అందించాలని తెలిపారు. పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై కార్యాచరణ ప్రణాళిక



ఆనందపురం, ఏప్రిల్15, ప్రభాతవార్త

ఆనందపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వైఎస్సార్ క్రాంతి పథకం బిఎన్ఎఫ్ సిబ్బంది కన్వర్జేన్సీ సమావేశం జరిగింది. డిఆర్డిఎ పథక సంచాలకులు శోభారాణి మాట్లాడుతూ 2023-24 సంవత్సర కార్యాచరణలో సిబ్బంది ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ఏ విధంగా వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారనే ప్రణాళిక సిద్ధం చేయాలని, అదే విధంగా ప్రకృతి వ్యవసాయం చేయుటకు అవసరమైతే మహిళ రైతులకు సిఐఎఫ్ నుండి శ్రీనిధి నుండి కానీ ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. డిపిఎం మోహన్రావు మాట్లాడుతూ రసాయన ఎరువును విరివిరిగా వాడటం వలన ప్రజలకు క్యాన్సర్ వంటి ప్రాణాంతకర వ్యాధులు వస్తున్నాయని అందువల్ల సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యానికి కాపాడుకోవడమే కాకుండా ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. డిపిఎం వైదేహి అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ మండల ఏపీఎంలు, సీసీలు జేడీఎం ప్రభావతి కళ్యాణి పాల్గొన్నారు.

## చీడికాడలో భూసార పరీక్ష శిక్షణ



మాడుగుల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడలో శనివారం భూసార పరీక్ష శిక్షణ వారం కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనా సేకరణ ఆవశ్యకత గూర్చి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చీడికాడ రైతు భరోసా కేంద్రం నందు మట్టి నమూనా సేకరణపై శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి డా.ఎన్.సత్తిబాబు సైంటిస్ట్ (ఎస్ఎంఎస్ హార్టికల్చర్), డా.ఎన్.కిషోర్ కుమార్ (ఎస్ఎంఎస్ ఎక్స్‌టెన్షన్) డా.వై.ప్రవంతి (సాయిల్ అనలిస్ట్), మండల వ్యవ సాయ అధికారి ఈ.ఆర్. ఏ.శ్రీనివాస్, మండలంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నా రు. భూసార పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువులను వినియోగించాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కొన్నెంపూడి శాస్త్రవేత్తలు మట్టి నమూనాను క్షేత్ర స్థాయిలో ఎలా తీయాలో విఏఏ, విహెచ్ఎలకు తెలిపారు. మొక్కలకు పోషకాల, ఆవశ్యకత, వినియోగ సామర్థ్యాలను గురించి వివరించారు. సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు వేయటం ద్వారా అధిక దిగుబడులతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందవచ్చని తెలిపారు. మట్టి నమూనాలో వచ్చిన ఫలితాలు, పంటకు కావలసిన పోషకాలు మధ్య వ్యత్యాసం పంటకు అందిస్తే సరిపోతుందని తెలిపారు.

## కేటాయించిన ప్రదేశాలలోనే వాహనాలు పార్కింగ్ చేయండి

### సబ్ డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



చింతపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఈనెల 17 నుండి 20 వరకు నిర్వహించనున్న చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకుని ఎక్కడా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చింతపల్లి సబ్ డివిజనల్ అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి గురువారం వరకు నిర్వహించ తలపెట్టిన ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా నుంచే గాక, ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ఉత్సవాన్ని తిలకించడానికి విచ్చేయుచున్న భక్తులకు, సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా నర్సీపట్నం, పాడేరు, జీకే వీధి, కేడీపేట, చౌడుపల్లి తదితర మార్గాల గుండా చింతపల్లికి వచ్చే వాహనాలకు గ్రామ పొలిమేరలలోనే పార్కింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. వాహనాలు గ్రామంలోనికి రావడం వలన ప్రజలు భక్తులు అసౌకర్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని నర్సీపట్నం, పాడేరు నుంచి వచ్చే వాహనాలు స్థానిక ఏపీ ఆర్ కళాశాల వద్ద, అదేవిధంగా జీకే వీధి కేడీపేట మీదుగా చింతపల్లి వచ్చే వాహనాలు అంతర్ల, మెట్టబంగళ వద్ద, బయలు కించంగి, జెర్రెల నుంచి చౌడుపల్లి మీదుగా వచ్చే వాహనాలు డిగ్రీ కళాశాల మైదానం వద్ద నిలిపేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తదనుగుణంగా ప్రజలు, ప్రయాణీకులు, భక్తులు తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులు, వాహన చోదకులు, ఇతరులు తమ వాహనాలను లాక్ చేసుకోవడంతో పాటు, విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఉత్సవం జరిగే ఈ నాలుగు రోజులపాటు పార్కింగ్ ప్రవేశంలో కాకుండా గ్రామంలోనికి వాహనాలు అనుమతించబడవని గుర్తించి పోలీసుశాఖకు సహకరించాలని కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా



### లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి

చింతపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం వైకాపా అని లంబసింగ్ పంచాయితీ సర్పంచ్ కొర్రా శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణిలు అన్నారు. ఆ పంచాయితీ మాజీ సర్పంచ్ రఘునాథ్ నాయకుడు నూకరాజులతో కలసి పంచాయితీ పరిధిలోని వాడగెడ్డ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేక ప్రతిపక్ష తెదేపా కావాలనే దుష్ప్రచారం చేస్తుందన్నారు. అటువంటి పార్టీలకు రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మారుమూల గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను గ్రామ వాలంటీర్ల ద్వారా గుర్తించడం జరుగుతుందని, గుర్తించిన సమస్యలను పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మీకి అందించి ఆ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ సారధులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆస్తుల రిజిస్ట్రేషన్లకు నిబంధనలు సడలించాలి

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరసూర్యచంద్ర

నర్సీపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



ఆస్తుల రిజిస్ట్రేషన్లకు ఏర్పాటు చేసిన కొత్త నిబంధనలను సడలించాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇళ్లు, అపార్టుమెంట్లు, ఖాళీ స్థలాలు, వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ల రాష్ట్ర ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనలతో ప్రజలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించకుండానే ఈ నిబంధనలను అమల్లోకి తీసుకురావడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు, వాటిల్లోని అంశలు, ఈసి, లింక్ డాక్యుమెంట్లు తదితర ఆధారంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, అయితే తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇకపై పన్ను చెల్లించినట్లుగా రుజువు పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఖాళీస్థలాలకైతే ఖాళీ స్థలం పన్ను (వేకెంట్ ల్యాండ్ టాక్స్, విఎలి), ఇళ్లు లేదా అపార్టుమెంట్లకు సంబంధిత ఆస్తి పన్ను చెల్లించినట్లు రసీదులు సమర్పించాలని నిబంధనలు పెట్టిందన్నారు. ఒక వేళ ఎక్కడైనా ఇవి లేకపోతే ప్రత్యామ్నాయ లేఅవుట్ ప్లాన్ లేదా ప్లాన్ అప్రూవల్ కాపీని పరిశీలించాల్సి ఉంటుందని నిబంధనలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. అయితే ఖాళీ స్థలం, ఆస్తి పన్నును పూర్తి స్థాయిలో చాలా మంది యాజమానులు కట్టే పరిస్థితి లేదని, దాంతో ఈ నిబంధనల వల్ల రిజిస్ట్రేషన్ల సమయంలో క్రయవిక్రయాలకు ఇబ్బందులు తప్పవన్నారు. ఈ ఆదేశాలు రిజిస్ట్రేషన్ చట్టం స్ఫూర్తికి వ్యతిరేకమని ఆయన విమర్శించారు. మరో పక్క రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా జరగాలంటే ఈసి పత్రాల జారీ వ్యవస్థ పటిష్టం ఉండాలని చెబుతున్నారన్నారు. జిపిఎ ద్వారా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు అండగల్, 1బి కాపీని సబ్ రిజిస్ట్రార్లు పరిగణలోని తీసుకోవడం లేదన్నారు. ఇప్పుడు తప్పనిసరిగా అడంగల్, 1బిలో జిపిఎ పొందిన వారి పేర్లు ఉండాలని చెబుతుందని, వ్యవసాయ భూములకు సంబంధించి సర్వే నెంబరు డాక్యుమెంట్లలో తప్పు పడితే తహశీల్దార్ నుంచి ఎంజాయిమెంట్ సర్టిఫికేట్ తెచ్చుకుంటే సబ్ రిజిస్ట్రార్ సరి చేసే వారని, తాజా ఉత్తర్వుల్లో తహశీల్దార్ ద్వారా అడంగల్ సవరణ చేయించుకొని వస్తేనే తదుపరి చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్లను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. భాగస్వామ్య విభాగ పరిష్కారాలు, హక్కు విడుదల దస్తావేజుల (పార్టిషనర్, రిలీజ్ ఆఫ్ రైట్)కు కొత్త నిబంధన విధించిందని, కుటుంబ యజమాని చనిపోయినా, పూర్వార్జిత ఆస్తులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ జరగాలన్నా లీగల్ హెయిర్ సర్టిఫికేట్ ఇవ్వాలని నిబంధనలు పెట్టిందన్నారు. ఇన్ని నిబంధనలతో అవసరాలకు ఆస్తులు అమ్ముకోవాలనే ఎన్నో వ్యయప్రయాసలకు గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా ఈ నిబంధనలను సడలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం యూత్ అధ్యక్షులు బైన మురళీ, మాకవరపాలెం మండలం నాయకులు నమ్మి రమణరాజు, కర్రి సంతోష్, ప్రోగ్రాం కమిటీ మెంబర్ పెన్నుబోతులు నాగు, కొత్తకోట రామశేఖర్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్థాంతరంగా ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రారంభమైన కొద్ది సేపటికే ముగిసింది. ఎజెండా చదవడం ప్రారంభించకుండానే 26వ వార్డు టీడీపీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఎజెండాలోని అంశాల పట్ల అభ్యంతరాలు ఉన్నాయని, వీటిని తాము వ్యతిరేకిస్తున్నామని చెబుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ మున్సిపల్ సమావేశాన్ని బాయికాట్ చేశారు. జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మున్సిపాలిటీలో అవినీతి జరిగిపోతుందంటూ మాట్లాడారు. ఆమె మాట్లాడకుండానే వైసిపి కౌన్సిలర్లు కూడా లేచి వెళ్లిపోయారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి ఎజెండాలో పేర్కొన్న అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి ఆమె కూడా సమావేశం నుంచి అర్థాంతరంగా వెళ్లిపోయారు. ఇలా మొత్తం సమావేశం నిమిషాల వ్యవధిలో అర్థాంతరంగా ముగిసిపోయింది. మున్సిపల్ కార్యాలయం బయట మీడియా ముందు తెలుగు దేశం, వైసిపి, జనసేన కౌన్సిలర్లు పరస్పరం విమర్శలు చేసుకుంటూ మీడియాతో మాట్లాడారు.

## 10 విద్యార్థినికి అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు



యలమంచిలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో శనివారం విద్యార్థిని అస్వస్థతకు గురవడంతో పట్టణ పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏటికొప్పాక గ్రామానికి చెందిన కావ్య యలమంచిలి పట్టణంలో ప్రైవేట్ స్కూల్లో చదువుకుంటూ పదవ తరగతి పరీక్షలకు హాజరవుతుంది. ఈ క్రమంలోనే శనివారం 10 పరీక్షలకు హాజరైంది. పరీక్ష మరికొద్ది సమయంలో పూర్తవుతున్న సమయంలో కావ్యకు అస్వస్థతకు గురికాగా వెంటనే యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో పాటు ప్రథమ చికిత్స అందించారు. కావ్య బంధువులు వచ్చి ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి తమ కుమార్తెను తీసుకుని వెళ్లారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



భీమిలి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి.శివ కోమలి ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఈ సీజన్ నుండి మట్టి నమూనాలు ప్రతి గ్రామంలో సేకరిస్తున్నట్లు ఫలితాలు ఆధారంగ మితిమీరిన ఎరువులు వాడకం తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడులు రైతులు పొందేలా ప్రతి ఆర్ బి కే సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు వ్యవసాయాధికారి తెలిపారు. మండలంలో 13 వైఎస్సార్ యంత్ర సేవ పథకం (సిహెచ్‌సి)లకు గాను ఇప్పటికే 9 గ్రూపులు ఏర్పాటు చేసినట్లు ఇంకా మిగిలి ఉన్న 4 గ్రూపులు అమనం, సింగన్నబంధ, చిప్పాడ, పెద్ద నాగమయ్యపాలెం, గ్రామాల గ్రూపులను ఈ వారం రోజులలో పూర్తి చేయాలని ఆయా గ్రామాల సలహా మండలి సభ్యులకు తెలిపారు. రానున్న సీజన్ నుండి రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఎరువులతో పాటు పురుగుమందులు కూడా నిల్వ చేసి రైతులకు అందజేసే విధంగా మార్గ దర్శకాలు వచ్చినట్లు తెలిపారు. పీఎం కిసాన్, వైస్సార్ రైతు భరోసా అర్హులైన రైతులందరూ ఈకెవైసి ఏప్రిల్ నెల ఆఖరిలోగా తప్పనిసరిగా చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రచురితమవుతున్న రైతు భరోసా మ్యాగజైన్ ఉపయోగాలను, ఎలా పొందాలనే విషయాలను తెలిపారు. పశు సంవర్ధక శాఖ ద్వారా ఈనెల 16 నుండి మేకలు, గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం జరుగునని తెలిపారు. భీమిలి ఎంపీడీఓ వెంకటరమణ, భీమిలి ఉద్యానవన శాఖ అధికారి పి.స్వాతి, ఆర్‌బికె.సిబ్బంది, జి.ప్రవంతి, యు.శివకృష్ణ, డి.భువన ప్రత్యూష, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కాద సూర్య నారాయణ, చిల్ల వెంకట రమణ, ఎం.శ్రీనివాస్, ఎఎబి సభ్యులు పాల్గొన్నారు.

## ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే



భీమునిపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

భీమిలి మండలం, సింగనబంధ, పంచాయితీ, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం గ్రాడ్యుయేష న్ డేని 14న ఘనంగా నిర్వహించింది. ఇది విద్యార్థుల అంకితభావానికి నిదర్శనంగా నిలిచిన విశిష్టమైన సందర్భమని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం కన్నులపండుగగా సాగింది. ప్రాంగణమంతా ప్రకాశవంతంగా కనిపిస్తూ, చూసేవారికి ఆనందం, ఉత్తేజం కలిగించేలాగా ఉంది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ షార్ట్ మాట్లాడుతూ సంపూర్ణ విద్యను అందించడంలో స్కూల్ యాజమాన్యం నిబద్ధతతో ఉందని తెలిపారు. గ్రాడ్యుయేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థుల కృషి, పట్టుదలతో సాధించిన విజయాల పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులను అభినందిస్తూ మనిషి నిరంతర విద్యార్థి అని అన్నారు. ఈ వేడుకలో పాఠశాల పూర్వ విద్యార్థి ఎంబిబిఎస్ చివరి సంవత్సరం చదువుతున్న లీలాధర్ మల్లా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. చాలా రోజుల తరువాత మళ్ళీ స్కూలుకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇక్కడ ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ జి.అమిత్‌జైన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటి విజయాల్ని సాధిండంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి అభినందించారు. ఏ లక్ష్యాలనైనా ఆత్మవిశ్వాసంతో సాధించాలని, దానిలో భాగంగా సానుకూల ఆలోచించాలని కోరారు. వేడుకకు హాజరైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్కూలు సాధిస్తున్న విజయాలలో తమవంతు భాగస్వామ్యాన్ని అందిస్తున్న తల్లిదం డ్రులకు ధన్యవాదాలను తెలిపారు. విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దే క్రమంలో విశేషంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు అభినంధనలను తెలిపారు. అన్ని విషయాలలో సహాయంగా నిలుస్తున్న స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ స్కూల్ విశాఖపట్నం విద్యార్థులు కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, క్వీన్స్ విశ్వవిద్యాలయం, పర్డ్యూ విశ్వవిద్యాలయం, మాంచెస్టర్ విశ్వవిద్యాలయం, ఇండియన్ స్కూల్ ఆఫ్ డిజైన్ అండ్ ఇన్నోవేషన్ అలాగే సిడ్నీ విశ్వవిద్యాలయం, ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

## తర్లువాడలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఆనందపురం, ఏప్రిల్15, ప్రభాతవార్త



అనందపురం మండలం తర్లువాడ గ్రామ పంచాయితీ, ఎస్సీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కాలనీ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జనసేన నాయకులు మజ్జి శ్రీను (ఎక్స్ ఆర్మీ) కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. యువత అందరూ రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం అన్న సమారాధన ఏర్పాటుచేసిన యువతను అభినందించారు. స్థానిక సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, బాలి అప్పలరాజు, (బంకు రాజు) బాలి అయ్యప్ప, తాత్రాజు అప్పారావు, మజ్జి రమేష్ నాయుడు, బాలి రవికుమార్, కోరాడ కృష్ణారావు, చందల అప్పలరాజు నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పిలుపు

### రాష్ట్ర రాజకీయాలకు మలుపు వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

ఆనందపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తొలి అడుగు వేసి ప్రారంభించిన యువగళం నేటికీ 900 కిలోమీటర్లు పూర్తి చేసుకుని రాష్ట్ర రాజకీయాలను తిరగరాసే స్థితికి చేరుకుందని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. యువగళం పేరిట లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ అధికారపార్టీ నేతల గుండెల్లో దడ పుట్టిస్తోందని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. నారా లోకేష్ ఒక్కడిగా ప్రారంభించి నేడు లక్షలాది మందితో కొనసాగుతున్న యువగళం ఇదే స్ఫూర్తితో నారా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు లభిస్తున్న ప్రజల ఆదరాభిమానాలు చూస్తుంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్య మన్నారు. కాగా ఉత్తరాంధ్రలో మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా దినదినాభివృద్ధి చెందుతోందని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

## దారపాలెంలో ద్విముఖ వినాయక కళ్యాణం

యలమంచిలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం దారపాలెం ధర్మ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ నిర్మాణం చేసిన ద్విముఖ వినాయక స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం కనుల విందుగా జరిగింది. ఈ సందర్భంగా రాంబిల్లి అచ్చుతాపురం మునగపాక మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. వేద పండితుల నడుమ శాస్త్రక్తంగా జరిగిన ఈ కళ్యాణం భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. అనంతరం దేవాలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం, కోలాటం ధనలక్ష్మి బృందాలు సాంస్కృతిక ప్రదర్శన కనులవిందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భావతుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి భాగవతుల రమేష్ కుటుంబ సభ్యులు, నాగేంద్ర దంపతులు, నాగేశ్వరావు, లక్ష్మీనారాయణ, నాయుడు, ఎస్వీ రమణ, సమరసత్వ సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ప్రచారక ఆడారి గంగాధర్, అచ్యుతాపురం సహకార్వీనర్ రమణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకంకు దరఖాస్తు చేసుకోండి : దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ముంచింగిపుట్ మండలం, దారెల పంచాయితీలో కొత్తగా మంజూరు అయినా 99 ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను సర్పంచ్ అందించారు. ఇ-పట్టాలను ఎవరైతే తీసుకున్నారో వారు రైతు భరోసా పథకం కోసం పట్ట జెరాక్స్, అకౌంట్ బుక్, ఆధార్ కార్డులను సచివాలయం హార్టికల్చర్ అసిస్టెంట్‌కు అందచేసి అందరూ ఆన్‌లైన్ చేసుకోవాలని, రైతులూ ఆఫీస్‌కు రాకపోతే హార్టికల్చర్ అసిస్టంట్ గ్రామా లకు వెళ్లి రైతూల దగ్గరా రైతు భరోసా అప్లై చేయడానికి అవసరమైన డాక్యుమెంట్లు తీసుకోవాలని హార్టికల్చర్ అసిస్టంట్‌కు సర్పంచ్ పాండు రంగస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం హార్టికల్చర్ అసిస్టెంట్ చందు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ గ్రామ పంచాయితీ రైతులు పాల్గొన్నారు.

## అదనపు గదులను తిరిగి మంజూరు చెయ్యండి

### ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి వినతి

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయితీలో గల పెద్దపేట, చివుకుచింత పాఠశాలలో నాడు- నేడు ఫేజ్-2 కింద స్కూల్‌కి 36 లక్షల చొప్పున మంజూరు అయ్యాయి, అయితే పాఠశాలలలో అదనపు భవనాలను ప్రభుత్వం రద్దు చేశారని ఈ విషయంపై దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి అల్లూరి జిల్లా కలెక్టర్‌కి ఫోన్‌కాల్‌లో సంభాషించి రద్దు అయినా అదనపు భవనాలను తిరిగి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనికి జిల్లా కలెక్టరు వారు స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని సర్పంచ్ పాండు రంగ స్వామీ చెప్పారు.

# గ్యాస్ సిలిండర్ లీకై ఐదు షాపులు దగ్ధం

**5 లక్షల పైనే ఆస్థి నష్టం**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని సంతగౌరమ్మపేటలో శనివారం గ్యాస్ సిలిండర్ లీకైజరిగిన ప్రమాద ఘటనలో పురిపాకలతో ఉన్న అయిదు షాపులు మంటలలో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో ఉన్న బండారు విమల (టిఫిన్ హోటల్), కడపరెడ్డి శ్రీనువాసరావు (కిరణాషాపు),తాటితూరి అర్జున్(సెలూన్ షాపు)పీడ హరిబాబు(సెలూన్ షాపు),గుదె క్రిష్ణ(టీస్టాల్)లకు షాపులు వరుసగా ఉన్నాయి.అయితే ముందుగా బండారు విమలకు సంభందించి టిఫిన్ హోటల్లో గ్యాస్ స్టవ్ పై వంటకాలు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా సిలిండర్ లీకు కావడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.దీంతో హోటల్ యజమానితో పాటు అందులో ఉన్న వారు బయటకు పరుగులు తీశారు. అదేవిధంగా టిఫిన్ హోటల్ కు ఆనుకుని వరుసగా ఉన్న కిరాణా, సెలూన్, టీస్టాళ్లకు కూడా ఈ మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో అందులో ఉన్న షాపుల యజమానులతో సైతం బయటకు పరుగులు పెట్టారు. ఈమేరకు విషయాన్ని స్థానికలు ఎస్.కోట ఫైర్ సర్వీస్‌కు సమాచారం అందించారు. దీంతో ఫైర్ సర్వీస్ వాహనంతో సిబ్బంది సంఘటన స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు. అయితే అప్పటికే పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పురిపాకలలో ఉన్న అయిదు షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. జరిగిన ప్రమాదంలో బండారు విమలకు చెందిన టిఫిన్ హోటల్లో ఉన్న ఫర్నిచర్, బట్టలు, ఫ్రిజ్, ఇతర సామాగ్రితో పాటు దాచుకున్న 50 వేల రూపాయల నగదు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. అదేవిధంగా రెండు సెలూన్ షాపులలో కూడా పూర్తిగా ఫర్నిచర్ పెళ్లి వేడుకలకు ఉపయోగిస్తున్న డ్రమ్స్, ఇతర సామాగ్రి దగ్ధమయ్యాయి. కిరాణా, టీస్టాళ్లలో కూడా కిరాణా సామాన్లు, ఫర్నిచర్ పూర్తిగా మంటలలో కాలిపోయాయి. మంటలలో మాషాపులు దగ్ధమవడంతో మా బతుకులు వీధీన పడ్డాయని మమ్మల్ని ఎవరు ఆదుకుంటారని బాధితులు కన్నీరు మున్నీరు పెట్టారు.ఈవిషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాద సంఘటనపై ఆరా తీశారు. ఈమేరకు అయిదు షాపులకు సంబంధించి 5లక్షలకు పైగా ఆస్థి నష్టం ఉంటుందని అంచనా వేసినట్లు సమాచారం.జరిగిన సంఘటన స్థలానికి గ్రామ సర్పంచ్ గోగాడ కళావతి, వైస్ సర్పంచ్ గోగాడ అప్పారావు చేరుకుని బాధితులును పరామర్శించారు.

# ఇది జనం ప్రభుత్వం.. జగనన్న ప్రభుత్వం

**డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర**



**సాలూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ పార్టీ పెట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగా యంటే అది ఒక్క జగనన్న ప్రభుత్వానికే సాధ్యమని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర స్పష్టం చేశారు. శనివారం ఉదయం పట్టణంలో ఉన్న 20, 21, 28 వార్డుల్లో కౌన్సిలర్ గిరి రఘు, డీసీఎంఎస్ డైరెక్టర్ పిరిడి. రామకృష్ణ ఆధ్వర్యంలో "జగనన్నే మాభవిష్యత్తు" కార్యక్రమంలో నిర్వహించగా ఉపముఖ్యమంత్రి రాజన్నదొర పాల్గొన్నారు.ఆయన వైయస్సార్ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత ప్రభుత్వానికి, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తూ అభిప్రాయాలు సేకరణ నమోదు చేశారు. అంతేకాకుండా వార్డు ప్రజలను పలకరిస్తూ యోగక్షేమాలు వారికి అందుతున్న సంక్షేమ పథకాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కన్వీనర్లు,వాలంటీర్స్, గృహ సారథులతో కలిసి డోర్ స్టిక్కర్స్, మొబైల్ స్టిక్కర్స్ అంటించడం మిస్డ్ కాల్స్ ఇవ్వడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ జర్జాపు దీప్తి, జర్జాపు ఈశ్వరరావు, బలబద్రుని శ్రీనివాసరావు, పప్పల లక్ష్మణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టినమోనాల సేకరణ రైతులకు ఉపయోగకరం

**సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదనరావు**



**పాచిపెంట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** రైతుల భూముల్లో మట్టి నమూనాలు సేకరించి వాటిని పరీక్షించడం వల్ల భూమి స్థితిగతులు తెలుసుకోవడం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూదపరావు అన్నారు. కోటికిపెంట రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన మట్టి నమూనాల సేకరణ, విశ్లేషణపై శిక్షణ కార్యక్రమంలో భూసార పరీక్షల ఆవశ్యకత వివరిస్తూ మట్టిని అడుగుదాం మట్టి మాట విందాం కావలసిన ఎరువులను మాత్రమే వాడుదామని సాలూరు సహాయ సంచాలకులు అన్నారు. ఏ నేలపై ఎలాంటి పంటలు పండించాలి. ఎలాంటి రకాలు వేయాలి పంటల సరళిని అనుసరించాలి. ఏ ఎరువులను వేయాలి ఏవిధంగా సమస్యత్మక భూములను సంరక్షించుకోవాలన్న లక్ష్యంగా భూసార పరీక్షలు చేయించాలని దీనికోసం మట్టిని జాగ్రత్తగా సేకరించాలన్నారు. నీటి సదుపాయం ఉన్న భూములలో రెండున్నర హెక్టార్లకు ఒక నమూనా వర్షాధార భూములలో 25 ఎకరాలకు ఒక నమూనా సేకరించాలి ముందుగా పైనున్న చెత్తాచెదారాన్ని శుభ్రపరిచి ఒక ఎకరంలో ఐదు ఆరు చోట్ల పారతో 15 సెంటీమీటర్ల లోతులో వి ఆకారపు గొయ్యిని తవ్వి గొయ్యి అంచుల వెంబడి భూమి పొరల నుండి మట్టిని సేకరించాలి ఇలా సేకరించిన మట్టిని శుభ్రంగా మిశ్రమం చేసి నీటి పదును ఉన్నట్లయితే నీడలో ఆరబెట్టాలి. బాగా ఆరబెట్టిన మట్టి నమూనాను మెత్తగా చేసి నాలుగు భాగాలు చేసి ఎదురెదురు రెండు భాగాలను సేకరించి మిగతా రెండు భాగాలను పారవేయాలి ఇలా 500 గ్రాముల మెత్తటి మట్టిని సేకరించి రైతు పేరు గతంలో పండించిన పంటల వివరాలు ప్రస్తుతం పండించబోయే పంటల వివరాలు సర్వే నెంబరు నీటి వసతి సదుపాయాలు విస్తీర్ణం వంటి వివరాలను అన్నింటిని నమోదు చేసి ఆ వివరాలను మట్టితో పాటు శుభ్రంగా ఉన్న పాలిథిన్ కవర్లో పెట్టి భూసార పరీక్షా కేంద్రానికి పంపించాలి. నేల లవణాల స్థితి ఆమ్లత్వము, క్షారత్వము, తెల్లచౌడు, పాలచౌడు భూములో ఉండే సేంద్రియ కర్బను స్థితిని పరిశీలించి ఏఏ పంటకు ఎంత మోతాదులో వెయాలో భూ ఆరోగ్య కార్డులలో నమోదు చేసి రైతుకి పంపిణీ చేయాలన్నారు. అనంతరం మట్టి నమూనాల ఆవశ్యకతను తెలుపుతూ కొత్తవలస గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, విస్తరణాధికారి రెడ్డి హైమావతి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠ నారాయణస్వామికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో శనివారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణస్వామికి పంచామృత అభిషేకాలు గావించారు. శనివారం ఉదయం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చాణక్య శ్రీహర్ష ఆధ్వర్యంలో వైకుంఠ నారాయణస్వామికి పూజలు చేశారు. ఉత్సవంలో ఎన్‌సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎం.వి.రమణ, భక్తులు పాల్గొన్నారు.

# ఉపకరణాల శిబిరాన్ని ఉపయోగించుకోవాలి



**గరివిడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** జిల్లా ప్రతిభావంతులు, వయోవృద్దులు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆలిమ్ కో సంస్థ సౌజన్యంతో సహయ ఉపకరణాల గుర్తింపు శిబిరం శనివారం స్థానిక కళాశాలలో జరిగింది. విభిన్న ప్రతిభావంతుల ఉపకరణాల శిబిరాన్ని జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. శిబిరం వికలాంగులకు వరంలా నిలుస్తుందన్నారు. శిబిరాలను విభిన్న ప్రతిభావంతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనేక మంది విభిన్న ప్రతిభావంతులు హాజరైన శిబిరంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, గరివిడి ఎంపిపి మీసాల విజయలక్ష్మి, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలో రేగటి ఆగ్రహారం, కోడూరు, కొండలక్ష్మీపురం, బాగువలస, గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఉపాధి పనులను పరిశీలించారు. జగనన్న భూసర్వే, కుటుంబ వైద్య విదానాన్ని అంగన్వాడీ కేంద్రాలు నూతన గహృనిర్మాణాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ టి.గోవింద్, ఎంపిటిసి కడుముల రాంబాబు, గేదెల ఆదినారాయణ, పాండ్రంకి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహనా వారోత్సవాలు



**పార్వతీపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదాలపై అవగాహనా, భద్రత వారోత్సవాలను శుక్రవారం స్థానిక ఆర్.టి.సి. ప్రాంగణంలో అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించారు. జాతీయ అగ్ని మాపక వారోత్సవాలను పురస్కరించు కుని 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నామని పార్వతీపురం అగ్నిమాపక అధికారి యు.సుధాకర రావు అన్నారు. వారోత్సవాలలో భాగంగా ఆయిల్ ట్యాంక్‌లు పేల్చినప్పుడు, ఎలక్ట్రికల్ పరికరాల వల్ల ప్రమాదం ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్టీసీ సిబ్బందికి, ప్రజలకు అవగా హన కార్యక్రమాన్ని శనివారం ఆర్.టి.సి కాంప్లెక్స్‌లో నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ పేలినప్పుడు, అధిక ఉష్ణోగ్రతల వల్ల పొలాల్లో గడ్డివాములు కాలిపోవడం సంభవిస్తుందని, అటువంటి అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు నియంత్రణ చర్యలు చేపట్టుటకు ఆలోచించాలన్నారు. చిన్న చిట్కాలు పాటించి పెద్ద ప్రమాదాలు సులభంగా నియంత్రించవచ్చని చెప్పారు. వివిధ ప్రమాదాల నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది టి.ఉమామహేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన వరి విత్తనాలు అందించాలి



**గంట్యాడ ఎంపీపీ హైమావతి**

**గంట్యాడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గంట్యాడ రైతు భరోసా కేంద్రంలో రంది రామునాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పీరుబండి హైమావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సంవత్సరానికి సంబంధించి రాయితీ వరి విత్తనాలు ముందుగానే ప్రణాళికలు ఆర్‌బికెల ద్వారా తయారు చేసి ముందుగానే నిల్వలు ఉంచాలన్నారు భూసార పరీక్షలు నిర్వహించి మట్టి నమూనా ఫలితాలను రైతులకు సరైన సమయంలో ఇచ్చివారికి ఎరువుల వాడకంలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమయంలోనే రైతులు భూములు, పంట వివరాలను రిజిస్టర్‌లో రాసి ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ జడ్పిటిసి నరసింహమూర్తి సబ్ డివిజన్ ఏడిఏ నాగభూషణం, సలహా మండలి సభ్యులు అధికారులు ఆర్.బి.కె సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం బాటిల్స్‌తో మహిళ అరెస్ట్



**గజపతినగరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని పాత శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన ఓ మహిళ 18 మద్యం బాటిల్స్‌తో పోలీసులు జరిపిన దాడిలో శనివారం పట్టుబడింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పాత శ్రీరంగరాజపురం గ్రామంలో వరుపుల తౌడమ్మ అనే మహిళ బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ సిహెచ్.గంగరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆ బెల్ట్ దుకాణంపై దాడి చేశారు. ఆ మహిళను మద్యం బాటిల్స్‌తో పట్టుకున్నారు. పట్టుబడ్డ 18 మద్యం బాటిల్స్‌ను సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

# ఇమ్యునైజేషన్ అధికారి పర్యటన



**మక్కువ,ఏప్రిల్15 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు గర్భిణీలు చిన్నారులు బాలింతలు రక్తహీనత నివారణ దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయన వెంకట భైరిపురం, కొయ్యానపేట గ్రామాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, సిరప్స్ లభ్యత వివరాలను పరిశీలించి వాటి వినియోగంపై సిబ్బందిని ఆరా తీశారు. గర్భిణీలకు భోజనం తర్వాత క్రమం తప్పకుండా ఐరన్ మాత్ర వేయించాలని, ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వారానికి రెండుసార్లు ఐరన్ సిరప్ తప్పకుండా వేయించాలని, అదేవిధంగా గర్భిణీలకు,పిల్లలకు కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారం పూర్తి స్థాయిలో వినియోగించడంపై దృష్టి పెట్టాలని అంగన్వాడీ సిబ్బందికి, వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఇవన్నీ రక్తహీనత నివారణకు దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా వ్యాధినిరోధక టీకాలు షెడ్యూలు ప్రకారం వేయాలన్నారు. డ్రాపౌట్స్, లెఫ్ట్ ఔట్ పిల్లలను గుర్తించి టీకా పడేలా దృష్టి సారించాలన్నారు. పిల్లల, గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. తదుపరి ఆయన పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. సామ్, మామ్‌గా గుర్తించిన పిల్లలను జిల్లా ఆసుపత్రిలో ఎన్ ఆర్ సి కేంద్రాల్లో అడ్మిట్ చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పై డిఐఒ జగన్మోహనరావు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసి ఒపి నిర్వహణ రికార్డులు పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యల తో అక్కడకు వచ్చిన వారితో మాట్లాడి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డి.కిరణ్ కుమార్ రెడ్డి, సిహెచ్ఒ పి.శకుంతలమ్మ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ వసతిగృహాన్ని పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి



**బొబ్బిలి, ఏపిల్ 15 ప్రభాతవార్త :** మండలంలో కలవరాయి బిసి వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సరోజనమ్మ పరిశీలించారు. శనివారం ఆమె వసతిగృహం పనితీరును పరిశీలించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వసతి గృహాలు మంచి విజ్ఞాన కేంద్రాలుగా ఉంచాలని, చక్కని వాతావరణంలో విద్యార్థుల వార్డెన్ నిరంతర పర్యవేక్షణలో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వారిని ఆరోగ్యవిషయాలపై శ్రద్ధవహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలసలో అగ్నిమాపక వారోత్సవాలు



**కొత్తవలస, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం కొత్తవలస పిఎంఎల్ కాంప్లెక్స్ ఆవరణలో విన్యాసాలను ప్రదర్శించినట్లు కొత్తవలస అగ్నిమాపక అధికారి వై. అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమాలు వారోత్సవాలు ఈ నెల 20 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల్లో వివిధ పరిశ్రమల్లో వివిధ సెంటర్‌లలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలను కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారదా మెటల్ అల్లాయిస్ లిమిటెడ్ కంపెనీకి చెందిన అగ్నిమాపక వాహన సిబ్బంది, సేఫ్టీ అధికారి పద్మాకర్, అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# నాగావళి నదిలో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి



**వంగర, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలో రాజులగుమ్మడ గ్రామానికి చెందిన మిరియాల సింహాచలం శుక్రవారం నాడు నాగావళి నదిలోకి స్నానానికి వెళ్లి మునిగి మృతి చెందినట్లు వంగర ఎస్ఐ లోకేశ్వరరావు తెలిపారు. నదిఒడ్డున పడి ఉన్న మృతదేహాన్ని గమనించి, ఈ విషయంపై స్థానిక తాసిల్దార్ డి.ఐజాక్ తెలుసుకొని పోలీసులకు సమాచారాన్ని అందించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసినట్లు వంగర పోలీసులు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
ఆదివారం, 16 ఏప్రిల్ 2023

# మా ప్రభుత్వంపై మేమే సర్వే

**– వైకాపా జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మా ప్రభుత్వంపై మేమే సర్వే చేసుకుంటున్నామని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) చెప్పారు. శనివారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే బాధ్యతలను మెగా పీపుల్స్ నిర్వహిస్తోందని, జిల్లాలో నాలుగు లక్షల పది వేల కుటుంబాల్లో సర్వే చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రతీ కుటుంబాన్ని కలుస్తామన్నారు. ఎవరైనా సరే గ్రామాల్లోకి వెళ్ళి ప్రభుత్వ పాలన తీరును పరిశీలించుకోవచ్చనన్నారు. ఎక్కడా అవినీతి లేకుండా, పారదర్శక పాలనను అందిస్తున్నామన్నారు. ప్రతీ స్థానిక సంస్థల ఎన్నికల్లోను వైసిపి ఘన విజయం సాధిస్తూ వచ్చిందని, వైసీపీ పాలనపై ప్రజలకున్న సంతృప్తే ఈ ఎన్నికల ఫలితాలకు కారణమని అన్నారు. విమానాశ్రయంలో జగన్‌పై జరిగిన కోడికత్తి దాడిలో తాను సైతం ప్రత్యక్ష సాక్షినని చెప్పిన చిన్నశ్రీను తన వద్ద కూడా ఎన్ఐఎ సాక్ష్యం తీసుకుందన్నారు. ఎన్ఐఎ చెబుతుంది వేరని, ప్రతిపక్షాలు మాట్లాడుతుంది వేరని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడుపై జరిగిన అలిపిరి దాడి ఘటన గురించి ప్రస్తావిస్తూ అదికూడా సానుభూతి కోసం జరిగినదేనా అని ప్రశ్నించారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**సాలూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాల భాగంగా శనివారం ఉదయం పట్టణ అగ్నిమాపక కేంద్రం వద్ద ఎస్ ఎఫ్ ఓ పి. పైడిరాజు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అగ్నిమాపక కరపత్రాలను పంపిణీ చేశారు. అంతేకాకుండా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల విపత్తుల నుండి ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంటి మండే స్వభావం కలిగిన వాటిని ఎలా భద్రపరుచుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గోలవలసలో ఏనుగులు.. జొన్న పంట ధ్వంసం..



**కురుపాం, ఏప్రిల్15 (ప్రభాతవర్త) :** కురుపాం నియోజకవర్గ పరిధిలో కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో కొంత కాలంగా సంచరిస్తున్న ఏనుగులు శుక్రవారం రాత్రి కురుపాం మండలం గోలవలస గ్రామంలోకి చేరాయి. రాత్రి అంతా కంటి మీద కునుకు లేకుండా గ్రామస్తులు బిక్కు బిక్కుమంటూ గడిపారు. గ్రామ సమీపంలో ఉన్న మొక్కజొన్న, అరటి పంటలను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. వెంటనే గ్రామం నుండి ఏనుగులను తరలించాలని అటవీశాఖ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆధునిక పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలి

**చైర్మన్ సామంతుల పైడిరాజు**




**గజపతినగరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** రైతులు ఎప్పటికప్పుడు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు అన్నారు. శనివారం మండలంలోని కొత్త శ్రీరంగరాజపురం గ్రామంలో వ్యవసాయ సలహా మండలి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలమాన పరిస్థితులు కనుగుణంగా రైతులు వ్యవసాయ పద్ధతులు, ఉత్పత్తుల్లో సరికొత్త విధానాలకు నాంది పలకాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు .ఏ .డి .ఏ మహారాజన్ మాట్లాడుతూ, నవధాన్యాలు ,చిరుధాన్యాలు సాగుపై రైతులు అవగాహన ఏర్పరచుకోవాలన్నారు .భూసార పరీక్షలు చేయించుకున్న అనంతరం పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ అధికారిని ధనలక్ష్మి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని గోవిందమ్మ ఆధ్వర్యంలో భూసార పరీక్షల వారోత్సవాల్లో భాగంగా మట్టి నమూనా సేకరణ, ప్రాధాన్యత సమస్యాత్మకమైన మట్టి నేలల యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శనం ,తహసిల్దార్ ఎం .అరుణ్ కుమారి, మండల వ్యవసాయ అధికారిని ధనలక్ష్మి, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# హెచ్‌పి గ్యాస్ గోదాం అప్పగింత

**– అక్రమ నిర్మాణం అంటూ రెండేళ్ల క్రితం కూల్చేసిన అధికారులు**

**– కోర్టు ఆదేశాలతో నిర్మించి అప్పగించిన అధికారులు**



**పూసపాటిరేగ, ఏప్రిల్15 (ప్రభాత వార్త) :** అక్రమ నిర్మాణం అంటూ మండల కేంద్రంలోని హెచ్‌పి గ్యాస్ గోదామును రెండేళ్ల క్రితం రెవిన్యూ అధికారులు జెసిబిలతో కూల్చేశారు. ఈ విషయమై సంబంధిత గోదాం యజమాని బూర్లె శ్రీధర్ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి తహశీల్దార్ పి.విజయ భాస్కర్ రాజకీయ వత్తిళ్లతో కావాలనే అక్రమ నిర్మాణం అంటూ కూల్చేసారని ఆయనపై కోర్టుకి వెళ్లారు. గోదామును కూల్చే హక్కు అధికారులకు ఎవరిచ్చారంటూ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని శ్రీధర్ తెలిపారు. వెంటనే ఎలాగున్న నిర్మాణాన్ని అలాగే సొంత నిధులతో నిర్మించి సంబంధిత యజమానికి అప్పగించాలంటూ ఏడాది క్రితం తహశీల్దార్ విజయ భాస్కర్‌కు కోర్టు ఆజ్ఞాపించినట్లు తెలిసింది. వెంటనే తహశీల్దార్ స్పందించి తన సొంత నిధులతో గ్యాస్ గోదాం నిర్మాణం పూర్తి చేశారు. నిర్మాణం పూర్తి చేసినప్పటికీ సంబంధిత యజమానికి అప్పగించకపోవడంతో ఆయన మరోసారి కోర్టును ఆశ్రయించారు. వెంటనే గోదామును సంబంధిత యజమాని శ్రీధర్‌కు అప్పగించాలంటూ అప్పటి తహశీల్దార్ పి.విజయ భాస్కర్‌తో పాటు ప్రస్తుత తహశీల్దార్ ఇమంది భాస్కరరావుకు కోర్టు ఆదేశించినట్లు తెలిసింది. దాంతో వెంటనే జిల్లా అధికారులతో పాటు మండల రెవెన్యూ అధికారి భాస్కరరావు, పూర్వపు తహశీల్దార్ పి.విజయ భాస్కర్ శనివారం ఉదయం గోదాం తాళాలను సంబంధిత యాజమాని బూర్లె శ్రీధర్‌కు పోలీసుల సమక్షంలో అప్పగించారు. వెంటనే ఆయన గోదామును స్వాధీనం చేసుకొన్నారు. గాయత్రి గ్యాస్ ఏజెన్సీస్ బోర్డులు ఏర్పాటు చేసి గ్యాస్ అమ్మకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్యాస్ గోదాం యజమాని బూర్లె శ్రీధర్ మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితమే కోర్టు ఉత్తర్వులు జిల్లా అధికారులు మండల అధికారులకు వచ్చాయన్నారు. తన గోదాం తనకు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. యధావిధిగా గ్యాస్ అమ్మకాలు ఇక్కడ నుండే ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నోటిఫైడ్ వ్యాధుల సమాచారం అందించాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** నోటిఫైడ్ వ్యాధుల సమాచారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.జగన్నాథ రావు అన్నారు. జిల్లాలో గల ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాల యాజమాన్యాలతో శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటిఫైడ్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, కోవిడ్, క్షయ, లెప్రసి, మిజిల్స్, పోలియో తదితర వ్యాధులు ల్యాబ్ పరీక్షలలో బయటపెడితే తక్షణం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయానికి తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై రెయిన్ బో సంస్థతో ఒప్పందం కుదిరినప్పటికీ వ్యర్థాలు డిస్పోజ్ చేయడంలో నిబంధనలు సక్రమంగా పాటించడం లేదని గమనించడం జరిగిందన్నారు. నిబంధనలు పక్కాగా అమలు చేసి డిస్పోజ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. కలర్ కోడెడ్ బిన్స్ ఉపయోగించుటలో సిబ్బందికి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. వైద్య సంస్థలలో అగ్ని మాపక యంత్రాలను తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆయన చెప్పారు. అత్యవసర సమయంలో ఉపయోగించు విధానంపై సిబ్బందికి సరైన శిక్షణను కల్పించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అందించే సేవలు, డయగ్నోస్టిక్ సేవల ఫీజు వివరాలు ప్రదర్శించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పక్కాగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. అంటువ్యాధులు కాని వ్యాధులపై అవగాహన కల్పించాలని, అవసరమగు పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాలు ప్రదర్శించాలని స్పష్టం చేశారు. పోస్టర్లు, కరపత్రాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఎపిడిమియాలజిస్ట్ డా.ఎం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన కోళ్ల



**శృంగవరపుకోట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని సంతగౌరమ్మపేటలో శనివారం గ్యాస్ సిలిండర్ లీకై జరిగిన అగ్ని ప్రమాదంలో షాపులు కోల్పోయిన బాధితులను ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్‌లు పరామర్శించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని బాధితులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల డిమాండ్ చేశారు. ఈమేరకు బాధితులకు మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు గోగాడ సత్యం, గోగాడ అప్పలసత్యం, సత్యం మాస్టర్, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి చెక్కా కిరణ్, నియోజకవర్గ ఐటిడిపి ఇన్‌ఛార్జ్ అనకాపల్లి చెల్లయ్య, కె.ముత్యాలనాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజాం ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కరువు?




**రాజాం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** రాజాం ప్రభుత్వ ఆసుపత్రి పేరుకే తప్ప హాస్పిటల్లో ఎటువంటి సౌకర్యాలు గానీ, వసతులుగానీ అందుబాటులో లేవంటూ హాస్పిటల్‌కి వచ్చిన బాధితులు వాపోతున్నారు. చాలా ఏళ్లుగా ఆసుపత్రిలో ఇదే పరిస్థితి నెలకొంటుంది. కనీసం సరైన మందులు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఈ ఆసుపత్రి ప్రథమచికిత్సకు తప్ప, ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి వైద్యం కోసం అత్యవసరంగా ఆస్పత్రికి వచ్చిన ఇక్కడ మాత్రం వైద్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో, వేరొక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గానీ, ఆసుపత్రిలో పనిచేసిన సిబ్బంది గానీ ఈ ఆస్పత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం మాత్రం వైద్యానికి వేల కోట్లు ఖర్చు పెడుతుంది, గానీ ఈ ఆసుపత్రిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల ఈ విధంగా ఆసుపత్రి ఉందని తెలుస్తుంది. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆసుపత్రి, కమిటీ సభ్యులు, స్పందించి ఆస్పత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిందిగా బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# మట్టి నమూనా సేకరణపై అవగాహన



**బొబ్బిలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మట్టినమోనా సేకరణపై బొబ్బిలి వ్యవసాయ కార్యాలయంలో అవగాహన సదస్సు బొబ్బిలి డివిజన్‌ల వ్యవసాయాధికారి మజ్జి శ్యామ్‌సుందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. మండలంలో 22 రైతుభరోసా కేంద్రాల వ్యవసాయ సహాయకులను మండల ప్రదాన కార్యాలయంకు పిలిచి వారికి మట్టి నమూనా సేకరణపై అవగాహన కల్పించారు. రాబోవు వేసవి కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా మట్టిని మండస్థాయిలో సేకరిస్తామన్నారు. అందరు దీనిపై సిద్ధంగా ఉండాలన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయాధికారులకు రైతులు సహకరించాలన్నారు.

# నాగబాబు నియామకంపై తుమ్మగుంట హర్షం



**గరివిడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొణిదల నాగబాబు నియామకం పట్ల చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనకు పుష్పమాలాకృతులను చేసి అభినందించారు. 2024 సాధారణ ఎన్నికలు నాగబాబు నాయకత్వంలో విజయ దుందుబి మోగిస్తుందన్నారు. పవన్‌కల్యాణ్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని తుమ్మగుంట ధీమా వ్యక్తం చేశారు.

# ఫ్యామిలీ డాక్టర్ వివరాలు సచివాల్లోనే...

### డిఎంఅండ్‌హెచ్‌ఓ జగన్నాధరావు



**వీరఘట్టం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో ఫ్యామిలీ డాక్టర్ వివరాలు పూర్తిగా అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు ఆదేశించారు. మండలంలోని తూడి గ్రామంలో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందిస్తున్న వైద్యుల వివరాలు ఆయా పరిధిలో గల ప్రజలు అందరికీ ఫోన్ నెంబర్‌తో సహా తెలియాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో అందిస్తున్న 14 రకాల పరీక్షలు హిమోగ్లోబిన్, గర్భనిర్ధారణకు యూరిన్ పరీక్షలు, మల్టీ పారా స్ట్రిప్, గ్లోకోమీటర్, మలేరియా, హెచ్ఐవి, డెంగ్యూ, అసిటిక్ ఏసిడ్, టెస్ట్‌ఫర్ అయోడిన్ ఇన్‌సాల్ట్, క్లోరినేషన్, హైపటైటిస్, బి.ఫైలేరియా, సిఫిలిస్, కఫం పరీక్షల వివరాల బోర్డు, ఫ్యామిలీ డాక్టరు బోర్డు విధిగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. 67 మందులు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలకు వస్తున్న కేసుల వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వచ్చిన కేసుల్లో గర్భిణీలు, బాలింతలు, రక్తహీనత తదితర కేసుల వివరాలు అడిగారు. కదల్లేని స్థితిలో ఉన్న బాధితులకు ఇంటి వద్దకే వెళ్లి పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రక్తహీనత కేసులపై దృష్టి సారించాలని, హిమోగ్లోబిన్ పరీక్షలు ఎక్కువగా చేయాలని ఆయన సూచించారు.

**వడదెబ్బతో అప్రమత్తం:**

ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్‌ఓ అన్నారు. ఓఆర్‌ఎస్‌ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా ఉపాధిహామీ వేతనదారులపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.

**14న ఆరోగ్యమేళా:**

ప్రతి నెల 14వ తేదీన ఆరోగ్యమేళా నిర్వహించాలని ఆయన అన్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అంటువ్యాధులు, అంటువ్యాధులు కాని వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా 104 వాహనాన్ని పరిశీలించి, అందులో లభ్యంగా ఉన్న పరికరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలోఫ్యామిలీ డాక్టర్ మానస, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పి) రెడ్డి భార్గవి, ల్యాబ్ టెక్నీషియన్ త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రానికి నేమ్ బోర్డు పెట్టాలి



**దత్తిరాజేరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మానాపురం సంతలో చెత్త సంపద కేంద్రానికి నేమ్ బోర్డు పెట్టాలని డిఎల్‌పివో ఏ మోహన్‌రావు అన్నారు. శనివారం సంతను పరిశీలించిన అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా సంతలో మౌలిక సదుపాయాల కోసం ఈవోపీఆర్డీని అడిగి తెలుసుకున్నారు. పశువులకు నీడ కోసం షెడ్లు నిర్మించాలని, పశువులను ఎక్కించడానికి ర్యాంపులు కట్టించాలని, గడ్డి నీరు వంటివి అందుబాటులో ఉండాలన్నారు. పశువులను ఎక్కించేటప్పుడు తక్కువ పశువులను ఎక్కించి గాలి వెలుతురు తగిలే విధంగా ఎక్కించాలన్నారు. పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాకారి అనుమతులు లేకుండా పశువులు ఎక్కించరాదన్నారు. సంతను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి ఈఓపిఆర్డి వాణిశ్రీ పంచాయతీ కార్యదర్శి వాసంతి సంత నిర్వాహకులు తిరుపతి నాయుడు, రౌతు రాము, గెద్దరాజు, రౌతు గోవింద పాల్గొన్నారు.

# రక్తదాత రామకృష్ణకు అభినందన సత్కారం



**విజయనగరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఒకసారి కాదు, రెండుసార్లు కాదు ఏకంగా 174 సార్లు ఆయన రక్తదానం చేశారు. ఒకసారి రక్తదానం చేయమంటేనే ఏవేవో వంకలు చెబుతారు. కుంటిసాకులు వల్లిస్తారు. తప్పించుకు తిరుగుతారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం అతి ముఖ్యమైనది. అందుకే రక్తదానం చేసిన వారిని ప్రాణదాతల్లా పరిగణిస్తారు. అటువంటిది ప్రముఖ సంఘ సేవకులు బి.రామకృష్ణ 174 సార్లు ప్రాణదానం చేశారు. రామకృష్ణ రక్తదాన స్ఫూర్తిని గుర్తించిన అంతర్జాతీయ మానవహక్కుల సంఘం, మానస వైద్యశాల సంయుక్తంగా అభినందన సత్కారం చేశారు. మానస వైద్యశాల చైర్మన్ బి.వెకుంఠరావు, మానవహక్కుల సంఘం సభ్యులు పి.జనార్థనరావు, మురళి, పోలినాయుడు తదితరులు రామకృష్ణ రక్తదానసేవలను కొనియాడారు.

# కొటార్‌బిల్లి జంక్షన్లో చలివేంద్రం ప్రారంభం



**గంట్యాడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక కొటారబిల్లి జంక్షన్లో గల భారతీయ స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లో శ్రీ రామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎ.ఎస్.ఐ రాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి తాపంతో ఉండే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు మొదటిరోజు మజ్జిగను పంపిణీ చేశారు. ప్రతిరోజు తాగునీరు పంపిణీ చేయడం జరుగుతుందని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తెలియజేశారు.

# విజయవంతమైన 'జగనన్నే మా ప్రభుత్వం'



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల ఏప్రిల్ 7వ తేదీన నుంచి చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు, మెగా పీపుల్ సర్వే కార్యక్రమం అత్యంత విజయవంతం అయి వారం రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వైకాపా పార్టీ ఆదేశాల మేరకు శనివారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల వైసిపి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో గత 45 నెలలుగా ప్రజారంజక పాలనను అందిస్తూ తమ పాలనపై మెగా పీపుల్ సర్వే ద్వారా కోటి 50 లక్షల కుటుంబాలను నేరుగా కలిసి ఐదు కోట్ల మంది ప్రజల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయిస్తున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా దేశంలోనే నిలవడం జరుగుతుందన్నారు. ఇంతవరకు ఎప్పుడూ జరగని, భవిష్యత్లో కూడా చూడని కార్యక్రమం చేయించిన సీఎంగా వైఎస్ జగన్ నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి గడప గడపకు వెళ్లి తమ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలుని వివరించడంతో పాటు వారి కష్టసుఖాలను అడిగి ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాన్ని సేకరించడం జరుగుతుందని, దీన్నిబట్టి ప్రభుత్వం ప్రజలకు ఎంత జవాబుదారి తనంగా ఉందన్న విషయం రాష్ట్ర ప్రజానీకం గుర్తించారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గడన ప్రజలు సీఎం జగన్ పాలనపై విశ్వాసం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా మళ్లీ ఆయన పాలనే కావాలని జగనన్నే మా భవిష్యత్తు అని నమ్మకం వ్యక్తం చేస్తూ మళ్ళీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తామని ప్రజలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ దేశంలోనే ఇంతవరకు ఏ ఒక్క ముఖ్యమంత్రి కూడా తనపై తాను సర్వే నిర్వహించిన దాఖలాలూ లేవని ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమే తన పరిపాలనపై తన రాష్ట్ర ప్రజల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేసే దమ్మున్న నాయకుడిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, నియోజకవర్గ పరిధిలో గల ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఏఎంసి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కన్వీనర్లు, జేసిఎస్ కన్వీనర్లు, వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కణితి విశ్వనాథం మరణం జిల్లాకు తీరని లోటు



**రేగిడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మాజీ పార్లమెంట్ సభ్యులు కణితి విశ్వనాథం మరణం శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటు అని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల సంఘం జాతీయ అధ్యక్షులు చౌదరి రాధాకృష్ణ అన్నారు. పార్లమెంట్ సభ్యునిగా, లయన్స్ క్లబ్ గవర్నర్‌గా, ప్రముఖ వైద్యులుగా కణితి విశ్వనాధం చిత్తశుద్ధితో కూడిన సేవలు ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. విశ్వనాధం అకాల మరణం బాధాకరమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం జాతీయ అధ్యక్షులు చౌదరి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమ్మన పురుషోత్తం, ఉపాధ్యక్షులు డిఎ స్టాలిన్, కోశాధికారి కొప్పుల సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కుదమ తిరుమలరావు శనివారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

# ముగ్గురు సైబర్ నేరగాళ్లు అరెస్టు



**సంతకవిటి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** సంతకవిటి ఎస్ఐ జనార్దన్ ఐదు లక్షల ఎనిమిది వేల రూపాయలు స్వాధీనం ఉపేంద్రఅరెస్టు ఉత్తరప్రదేశ్ కి చెందిన సైబర్ నేరగాళ్ళ నుంచి 5 లక్షల ఎనిమిది వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా రాజాం రూరల్ సీఐ ఉపేంద్ర స్థానిక ఎస్ఐ జనార్దనరావులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు 2022 ఏడో నెలలో ఉత్తరప్రదేశ్ వెళ్లి స్థానిక ఎస్ఐ జనార్దన్‌రావు ఈ కేసును చేదించారు. గతంలో ఈ కేసులో సుమిత్ అనే నేరగాన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించగా ఈ కేసులో మరో ముగ్గురు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. నవీన్ మనీష్, రవికుమార్ అనే నేరగాళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఐదు లక్షల ఎనిమిది వేల రూపాయలు క్యాష్‌ను స్వాధీనం చేసుకుని మిగిలిన ముగ్గురు నేరస్థులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. జిఎంఆర్ఐటి కాలేజీలో అధ్యాపకునిగా పనిచేస్తున్న సాల్మాన్ అకౌంట్లో ఓటీపీ ద్వారా సైబర్ నేరానికి పాల్పడినట్లు గుర్తించామన్నారు. వీరు సాల్మన్ అకౌంటు నుంచి లోన్ రూపంలో బ్యాంకులో రుణం పొంది ఆయన అకౌంట్లో డబ్బులు పడగానే ఆ మొత్తాన్ని స్వాహా చేసినట్లు ఎస్.ఐ జనార్దన్‌రావు తెలిపారు. సాల్మన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు ఉత్తరప్రదేశ్‌కి చెందిన వారిగా గుర్తించి అక్కడికి వెళ్లి అక్కడ పోలీసులు సహకారంతో నిందితులను పట్టుకోవడమే కాకుండా సాల్మన్ అకౌంట్ నుంచి స్వాహా చేసిన 5,8000 పంచుకున్నామన్నారు. ఈ కేసును చేదించిన జనార్దన్‌రావును సిఐ ఉపేంద్ర, ఎస్ఐ జనార్దన్‌ను అభినందించారు. ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని సీఐ ఉపేంద్ర స్పష్టం చేశారు.

# జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి విస్తృత పర్యటన

## ఉపాధి హామీ పనులు తనిఖీ - భూముల రీసర్వే ప్రక్రియ పరిశీలన



**చీపురుపల్లి/గరివిడి, ఏప్రిల్15 (ప్రభాత వార్త) :** జిల్లాలోని పలు మండలాల్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శనివారం విస్తృతంగా పర్యటించారు. చీపురుపల్లి, గరివిడి, తదితర మండలాల్లో పర్యటించి, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించారు. ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. గరివిడి మండలం కొండలక్ష్మి పురం, బాగువలస గ్రామల్లో జరుగుతున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పనులను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అక్కడ ఉపాధి హామీ మస్తర్లను తనిఖీ చేసారు. ఉపాధి హామీ వేతన దారులతో మాట్లాడారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలు నుంచి 11 గంటలు వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 గంటలు వరకు రెండుపూటలా పనిచేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ తమతోపాటుగా నీళ్ల సీసాను తెచ్చుకోవాలన్నారు. పనిచేసే చోట మెడికల్ కిట్‌ను తప్పనిసరిగా ఉంచాలని, టెంట్ వేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డ్వామా పిడి జి.ఉమాపరమేశ్వరి, డిఎల్‌డిఓ లక్ష్మణ్, మండల తహశీల్దార్ ల్దార్ టిగోవింద, ఏపీఓ రత్నమాల, సిబ్బంది పాల్గొన్నారు.

**శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి :**

దివ్యాంగులకోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. గరివిడి మండల కేంద్రంలోని శ్రీరామ్ జూనియర్ కాలేజీ ఆవరణలో, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, ఆలిమ్‌కో సంస్థవారి సహకారంతో సహాయ ఉపకరణముల పంపిణీ కొరకు శనివారం గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, ఇదో అరుదైన అవకాశమని, దివ్యాంగులంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాల ద్వారా వికలాంగులకు మూడు చక్రాల బళ్లు, కృత్తిమ అవయవాలు, కాలిపర్సు, వినికిడి యంత్రాలు, అంధులకు చేతికర్రలు, విద్యను అభ్యసించేందుకు అవసరమైన ఇతర అన్ని రకాల పరికరాలను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల పునరావాసం, సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో, ముఖ్యమంత్రి సహకారంతో ఈ శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఇటువంటి గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేసి, వికలాంగుల అవసరాలను గుర్తించి, అవసరమైన వాటిని పంపిణి చేయు విధానం మొదటిగా మన విజయనగరం జిల్లాలోనే ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జగదీష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏ కులాలను గిరిజన జాబితాలో చేర్చవద్దు



**విజయనగరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** బోయలను, వాల్మీకిలను, ఇతర ఏ కులాలను గిరిజన జాబితాలోకి చేర్చరాదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాగృతి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర గిరిజన జెఎసి వైస్ చైర్మన్ తుమ్మి అప్పలరాజు దొర కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్‌కు అందజేశారు. ఈ వినతి పత్రంలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా విభజన తరువాత మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక ఐటిడిఎ లేకపోవడం వల్ల అభివృద్ధికి వారు దూరమవుతున్నారని తెలిపారు. జిల్లాలో సర్వే చేసి, ప్లాన్‌లు రూపొందించిన పోడు పట్టాలు మూడువేలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. కోటి 35 లక్షల రూపాయల ఖర్చుతో గత ప్రభుత్వం నిర్మించిన గిరిజన భవనం ప్రారంభమైనప్పటికీ నేటికీ అప్పగించలేదన్నారు. గిరిజన విశ్వవిద్యాలయానికి ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని అప్పన్నదొరపాలెం పంచాయతీ పరిధిలో స్థానిక గిరిజనులు 200 ఎకరాలు ఇచ్చారని, వారికి నేటివరకు పరిహారం ఇవ్వలేదన్నారు.

### జగనన్న గోరుముద్ద పథకాన్ని

# సక్రమంగా అమలు చేయండి : ఎంపీడీఓ




**వంగర, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని పాఠశాలల్లో కూడా విద్యార్థులకు వండి పెడుతున్న జగనన్న గోరుముద్ద పథకం సక్రమంగా అమలయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వి. శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం తలగాం ఎంపీపీ ఎస్ పాఠశాలను విజిట్ చేసి తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వండి పెడుతున్న వంటకాలను రుచి చూశారు. విద్యార్థులకు రుచి, శుచితో కూడిన ఆహారాన్ని అందించాలని లేదంటే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు చదువులు పట్ల ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. తదుపరి తలగాం, ఎమ్మెస్సార్ పురం తదితర గ్రామ వార్డు సచివాలయాలను విజిట్ చేసి, సచివాలయం ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు పట్ల అడిగి తెలుసుకుని వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వద్దని అలాంటి వారిపై వేటు తప్పదని మండి పడ్డారు. తదుపరి వంగర మండల పరిషత్ కార్యాలయంలో వంగర మండలంలోని తొమ్మిది వాలంటీర్లు ఖాళీల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి ఎల్.త్రినాధరావు, జూనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం



**కురుపాం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారించేందుకు క్రాష్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని జడ్పీటీసీ గొర్లె సుజాత అన్నారు. శనివారం కురుపాం మండలంలో క్రాష్ ప్రోగ్రాం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటగా మండలంలోని నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి బోరింగులు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. కురుపాం సర్పంచ్ గార సుజాత, జిల్లా కోఅప్షన్ సభ్యులు నిషారు, ఎంపీడీఓ శివరామప్ప, డిఇఇ, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు




**గజపతినగరం ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక అగ్నిమాపక అధికారి ఎం.ఎస్.వి.రవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది పలు కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. తొలిత స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ ప్రదర్శనను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. గజపతినగరం జాతీయ రహదారి, మెంటాడ రోడ్డు ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

# నకిలీ ఐటిఐ సర్టిఫికెట్లతో ప్రభుత్వ కొలువులు!



### పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

**రాజాం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** రాజాం కేంద్రంగా అరుణోదయ డిఫెన్స్ అకాడమీ కరెస్పాండెంట్ శ్రీనివాసరావు నిర్వాకంతో ఐటిఐ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి, నిరుద్యోగులను బురిడీ కొట్టించి, భారీ మొత్తంలో పైసా వసూల్ చేసుకుని, నిరుద్యోగులకు కుచ్చు టోపీ పెట్టిన ఉదాంతం ఈ మధ్య కాలంలో వెలుగులోకి వచ్చింది. విద్యుత్‌శాఖలో జూనియర్ ఎనర్జీ అసిస్టెంట్లుగా, షిఫ్ట్ ఆపరేటర్లుగా ప్రభుత్వ కొలువులు సంపాదించారు. ఇప్పుడు ఇదంతా తెలియడంతో విజిలెన్స్ అధికారులు రంగ ప్రవేశం ప్రవేశం చేసి అధికారులపై నిగ్గు తేల్చాల్సి ఉంది.

# విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సీఎం సాయికాంత్ వర్మ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సీఎం సాయికాంత్‌వర్మ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ లాంటి పెద్ద కారొ ్పరేషన్‌కు కమిషనర్ గా రావడం అదృష్టంగా భావిస్తున్నాను కమిషనర్‌గా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు. జీవీఎంసీలో మెరుగైన పాలన అందిస్తాను. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వివరించారు.

# ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు..

## 46వ కొండవాలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు శాంతినగర్ సచివాలయ కైలాసపురం శాంతినగర్, కొండవాలు ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి నేటివరకు ఆ ప్రజా శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పాటు పడుతున్నారని ప్రజలందరి సహకారం చల్లని దీవెనలతో 2024లో ముఖ్యమంత్రి మళ్ళీ సీఎం కావాలని కొనసాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనపతి అప్పారావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ యం సునీల్ డైరెక్టర్ రాయుడు, శ్రీను, 46వ వార్డు నాయకులు బలిరెడ్డి గోవింద్ కె చిన్నా నరసింగరావు, సోము నాయుడు, సీతమ్మ రెడ్డి దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.



# హుషారు గొలిపిన సినీ సంగీత దర్శకుడు శ్రీ కోదండపాణి సినీ గీతాలు

## ముఖ్యఅతిథి పోర్టు చైర్మన్ టికె.రామచంద్రన్



జగదాంబ, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎస్పీ కోదండపాణి సంగీతం చిరస్మరణీయమని విశాఖ పోర్టుట్రస్టు చైర్మన్ టి.కె.రామచంద్రన్ అన్నారు.ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఎస్పీకోదండపాణి 49వ వర్ధంతి సందర్భంఆ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో శనివారం సాయంత్రం కళాంజలి సినీ సంగీత సాంస్కృత సంస్థ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మనసా కవ్వించకే నన్నిలా శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరిని పోర్టు చైర్మన్ టికె.రామచంద్రన్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిమాట్లాడుతూ నలభై రెండేళ్ళ వయసులో కన్నుమూసిన కోదండపాణి అతి తక్కువ కాలంలో 101 చిత్రాలకు చక్కని బాణీలు కట్టారన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ పాటకు, సాహిత్యానికి గౌరవం పెంచే విధంగా సంగీతాన్ని అందించిన మహనీయుడు కోదండపాణి అని కొనియాడారు.గంటి మురళీ అనుసంధానకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో రైటర్స్ అకాడమి చైర్మన్ వివి.రమణమూర్తి, విజయ్ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకుడు విజయ్‌కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ, సీనియర్ చార్టెర్డ్ అకౌంటెండెంట్ రాంజీ, మాజీ ఎడిసిపి, గాయకుడు మహమ్మద్‌ఖాన్,సన్‌మూర్తి, బిజెపి అధికారప్రతినిధి సుహాసినిఆనంద్, కళాసంఘాల కార్యదర్శి చెన్నాతిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎస్పీకోదండపాణి గీతాలతో జరిగిన సినీ సంగీత విభావరిలో రాజేంద్రప్రసాద్, శ్రీలత పాడిన తొలివలపూ పదేపదే, కూర్మనాదం, శైలజా పాడినవిశాఖగగనంలో, కెఎస్ ప్రకాష్,పద్మజపాడిన కన్నుల్లో మిసమిసలు, రమేష్‌పట్నాయక్, శ్రీలత పాడిన నీచేయి-నాచేయి, ఫణిభూషణ్ శ్రీలత పాడిన అనురాగ మాల విరిసింది. జోగారావుపాడిన ఓ నిండుచందమామా వంటి ప్రజాదరణ పొందిన గీతాలను గాయనీ, గాయకులు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# స్వామివారిని దర్శించుకున్న పోర్ట్ చైర్మన్

సింహాచలం, ప్రభాతవార్త



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని పోర్ట్ చైర్మన్ రామచంద్రన్ తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ సుజాత పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ అప్పలనాయుడు, ధర్మకర్తల మండలి గంట్ల శ్రీనుబాబు, పిఆర్‌ఓ అప్పలనాయుడు తదితరలు తొలుత పోర్ట్ చైర్మన్‌కు సాదర స్వాగతం పలికారు. స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బాధిత కుటుంబానికి స్పందన చేయూత ఆర్థిక సహాయం



అగనంపూడి, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

జివిఎంసి 85వ వార్డు అగనంపూడి పరిధిడెంకాడ గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటు పండ్లు విక్రయిస్తు జీవనం సాగిస్తున్న 32 సంవత్సరాల ద్వారపూడి దుర్గా వారంరోజుల క్రింతం రోడ్డుప్రమాదంలో మరణించారు. రాజమండ్రి నుండి బతుకుతెరువు కోసం వలస వచ్చిన దుర్గాకు భార్య, 7 సంవత్రఆల కుమారుడు ఉన్నారు. ఏ ఆసరా లేని ఆ కుటుం సరిస్థితి తురించి స్పందన చేయూత ఫౌండేషన్‌చైర్మన్ ఈవూరి బుచ్చిరాజుకు తెలియచేయగా, వెంటనే ఆయన స్పందించి రూ.11,000లు ఆర్థిక సహాయం మంజూరుచేసారు. ఈ ఆర్థిక సహాయాన్ని స్పందనచేయూత ఫౌండేషన్ కార్యదర్శి ఎస్‌వి.ఎల్‌ఆనంద్, కోశాధికారి కెవిఎస్‌ఆర్ కిశోర్ కలసి మృతుని భార్య ధనలక్ష్మికి అందచేసారు. ఈ సేవా కార్య క్రమంలో స్పందన చేయూత ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుదే సుశీల గజేంద్రరావు, కడిమి హనుమంతరావు, కోరుకొండ బాబురావు, ఆడారి వెంకటకృష్ణ, అండిబోయిన మంగరాజు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

## ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ జహీర్ అహ్మద్

జగదాంబ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



సమాజంలో నిరుపేదలను ఆదుకోవాల్సి న బాధ్యత అందరిపైనా ఉందని ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ అన్నారు. శనివారం వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద అనాథ వృద్ధుల ఆశ్రమంలో పలువురు నిరుపేదలకు, వృద్ధులకు అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాలు నిర్వహించారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యుడు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జహీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ ఎంతోమంది వృద్ధులకు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు తమవంతు బాధ్యతగా సేవలు అందిస్తున్నాయన్నారు. వివేకానంద సంస్థ నిరంతరం అన్నదానం క్యాక్రమం నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఇందుకు సహకరించిన దాతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు వివేకానంద సంస్థకు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, మక్సూద్ అహ్మద్, పాత్రికేయులు ఎమ్మెస్సార్ ప్రసాద్, మదన్, ప్రసాద్, గోపినాథ్, నగేష్‌బాబు, భాస్కర్, దిలీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. శనివారం ఆమె హోటల్ ది పార్కులో వాతావరణం మార్పుపై జరిగిన వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంపై వాతావరణం ప్రభావం అధికంగా ఉంటుందని ముఖ్యంగా విశాఖ తీర ప్రాంతముతో పాటు పారిశ్రామిక నగరం అవడం వలన వాతావరణంలో మార్పులు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖ నగరాన్ని ట్రాన్స్ఫ రేషన్ క్లైమేట్ యాక్షన్ ప్రాజెక్టు ఎంపిక చేయబడిందని అందుకు యూనిటెడ్ నేషనల్ యూనివర్సిటీ నేషనల్ ఇన్స్టిట్యూట్ అర్బన్ ఎఫైర్స్ ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు విశాఖ నగరం మత్స్యకారాల గ్రామమని కాలక్రమేణా పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిందని 680 చదరపు అడుగుల కిలోమీటర్ల భూభాగం రెండు మిలియన్ల జనాభా 8 మండలాలు, 98వ వార్డులుగా విభజించబడిందని అంతేకాకుండా భారతదేశంలో 100 స్మార్ట్ నగరాల్లో విశాఖ నగరం ఒకటని తెలిపారు. విశాఖ నగరానికి తుఫాన్ ప్రభావం అధికంగా ఉంటుందని గతంలో హుదూద్, గులాబ్ లాంటి తుఫానుల ప్రభావాన్ని ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. విశాఖ నగరం వాతావరణానికి అనుగుణంగా మార్పు చేయలవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకు పలు సంస్థలు కృషి చేయాలని ముఖ్యంగా వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా చూడాలని ఇంకుడు గుంతలు చెట్లు పెంపకం మొదలైన ఈ చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరాన్ని అభివృద్ధి చెందేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖ నగరంలో వాతావరణం మార్పు కొరకు అనేక ప్రాజెక్టులు చేస్తున్నారని అందులో భాగంగా సోలార్ ఎనర్జీ, ఎల్‌ఈడి స్ట్రీట్ లైట్, విద్యుత్ వాహనాలు, నీటి ప్రాజెక్టులు మొదలైనవి వినియోగం ద్వారా గాలిలో కార్బన్డ్ యాక్సైడ్‌ను తగ్గించుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బయాలజిస్ట్ కె చక్రవర్తి, స్మార్ట్ షిటీ కార్యానిర్మణ ఇంజనీర్ వి సుధాకర్, (ఎన్‌ఐయుఏ) సభ్యులు అనన్య రమేష్, (ఎస్‌ఆర్ యు) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, రాజమణి, ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా వచ్చి విన్నవించుకున్నారు. వారి వద్దనుంచి సంబంధిత వినతి పత్రాలను దరఖాస్తులను తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మాతృవియోగం చెందిన బలిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అగనంపూడి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త

జివిఎంసి 85వ వార్డు కొండయ్యవలస గ్రామంలో విశాఖపార్లమెంట్ టిఎన్‌టిఉసి అధికార ప్రతినిధి స్వగృహం నాకు విశాఖపార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు వచ్చి శుక్రవారంరాత్రి మృతిచెందిన బలిరెడ్డి సత్యనారాయణ మాతృమూర్తి బలిరెడ్డి గంగరాజమ్మ శనివారం ఉదయం అంత్యక్రియలు జరగగా మధ్యాహ్నం 3 గంటలకు వచ్చి బలిరెడ్డి వారి కుటుం సభ్యులను పరామర్శించారు. 98 సంవత్సరాలు వయసుగల బలిరెడ్డి తల్లి మా కుటుంబంతో సన్నిహితంగా ఉండేవారని ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రిదశరధ్ అధ్యక్షులు మొల్లి కోటేశ్వరరావు, గాజువాక నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు కత్రి తిలక్, జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు డొక్కా రమేష్, ఉదయం జరిగిన అంత్యక్రియలలో జివిఎంసి 88వ వార్డు కార్పొరేటర్ మొల్లిముత్యాలనాయుడు, వారి బంధువులు,మిత్రులు, స్థానిక పురప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్గదర్శిపై దుష్ప్రచారాలు జగన్‌రెడ్డి మానుకోవాలి

## మాజీ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, ఏప్రిల్ 15,ప్రభాతవార్త



తెలుగుప్రజలు మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీపై ఆరుదశాబ్దాలుగా ఎంతో నమ్మకంతో ఉన్నారని చీటలు వేసుకుని ఎన్నో అవసరాలకు మార్గదర్శి ప్రజలకు ఉపయోగపడుతుందని, జగన్‌రెడ్డి నువ్వుపుట్టకముందు నుంచే మార్గదర్శిపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ,టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్దనాగ జగదీష్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు కోడ్ కత్తిడ్రామా సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యను చంద్రబాబునాయుడు పైనెట్టి అప్పుల్లో జగన్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోయినట్టుగా ఇప్పుడు అలా జరగదని జగదీష్ న్నారు. రాష్ట్రప్రభుత్వంపై రోజురోజుకు పెరుగుతున్న వ్యక్తి దృష్టిమరల్చడానికో దృష్టి మార్చడంలో, ఈ రాష్ట్రంలో ఇలాంటి ముఖ్యమంత్రులను ఎంతో మందిని చూశారని జగన్‌రెడ్డి చేసే తాటాకు చెప్పులకు బెదిరిపోయే వ్యక్తి రామోజీరావు కాదని, జగన్‌రెడ్డి అని జగదీష్ హెచ్చరించారు. 1952లో మార్గధర్శి స్థాపించి లక్షలాదిమంది చందాదారులుగా మార్గదర్శిలో ఉన్నారని జగదీష్ వివరించారు. ప్రభుత్వం మార్గదర్శిపై దాడులు చేస్తు ఇంత దుష్ప్రచారం చేస్తున్న ఒక్క చందాదారుడైనా ఫిర్యాదు చేశాడన్న దాఖలాలు లేవని, జగన్‌రెడ్డి దీనిపై సమాధానం చెప్పాలని, ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదనంటే చందాదారులు వేలాది మంది ఉద్యోగులు ఉన్న మార్గదర్శిలై కక్ష సాధింపు చేపట్టాలని, ఈనాడు ఈటివిలో జగన్‌రెడ్డిచేస్తున్న అరాచకాలను అవినీతిని ఎండకొడుతున్నారని ఇప్పుడు తిరిగి నువ్వు కక్ష సాధింపులు చేస్తే బెదిరే లాంటి వ్యక్తి రామోజీరావు కాదని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 82వ వార్డు టిడిపి నాయకులు ఆళ్ళ రామచంద్రరావు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళీ పాల్గొన్నారు.

# వస్త్ర కళాకారులను ప్రోత్సహించాలి

జగదాంబ, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

బీచ్‌రోడ్డునొవెటెల్ హోటల్లో హైలైఫ్ ఎగ్జిబిషన్ శనివారం ప్రారంభమయ్యింది. ఈనెల 1516 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి వారి వారి ఉత్పత్తులతో సుమారు ఏభైకి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు మీడియా సమావేశఃంలో తెలిపారు. పట్టుచీరలు,సిల్క్ షారీష్,కంచి,గద్వాల్, బెంగాల్ కాటన్,లెహంగాలు,చుడీదార్స్,హ్యాండ్లూమ్ సారీస్ వంటి అనేక రకాల వస్త్ర, ఆభరణాలు ప్రత్యేక ఆఫర్లతో ప్రదర్శన అమ్మకాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ ఎగ్జిబిషన్‌ను విశాఖ నగరవాసులు తిలకించి కళాకారులను ప్రోత్సహించాలన్నారు.

# ఎస్సీపిసిఆర్ ఆదేశాలతో కెజిహెచ్ ఎస్టీసెల్ ప్రక్షాళన హర్షణీయం

## కమిషన్ సభ్యుడు సీతారాం

జగదాంబ, ఏప్రిల్ 15,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సీపిసిఆర్) ఆదేశాలతో కెజిహెచ్ ఎస్టీసెల్‌ను ప్రక్షాళనచేయడంలో భాగంగా మొత్తం సిబ్బందిని బదిలీచేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15న ముంచింగిపుట్‌కు చెందిన రోజుల శిశువు మృతదేహాన్ని కెజిహెచ్ నుండి తండ్రి బైక్‌పై వారి స్వగ్రామానికి చేరవేసే తీరుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బాలల హక్కుల ఉల్లంఘనగా తీసుకోని అప్పట్లో సుమోటాగా స్వీకరించింది. ఈ కారణంగా మొత్తం ఎస్టీసెల్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలతోపాటు బదిలీ చేయాల్సిందేనని సంబందిత శాఖలకు అప్పట్లోనే నోటీలు జారీ చేసింది. కమిషన్ ఆదేశాలను పరిశీలనలోకి తీసుకున్న పాడేరు ఐటిడిఎ, ఎస్సార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు, ఉన్నతాధికారులు మొత్తం సిబ్బందిని బదిలీచేసి కొత్తగా 11 మందిని ఎస్టీ సెల్‌లో నియమించడం బాలల హక్కుల విజయంగా భావిస్తున్నామన్నారు. ఎస్సీపిసిఆర్ ఆదేశాలను అమలు చేసిన ఐటిడిఎ రోనంకి గోపాలకృష్ణ, ఎస్సీర్ జిల్లాకలెక్టర్ సుమిత్, విఆఖజిల్లాకలెక్టర్ మల్లిఖార్జున, ఎస్సార్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్‌భాషా, కెజిహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్‌లకు కమిషన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని సీతారాం అన్నారు.

# హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎన్ఏడి జంక్షన్ నుంచి బీచ్ రోడ్డు వరకు జరిగిన శ్రీ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.



# గీతంలో ప్రోస్థోడాంటిక దంత నిపుణుల రాష్ట్ర సమావేశం



రుషికొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

దంత వైద్యంలో ప్రత్యేక విభాగంగా పేర్కొనే దంతాల పునరుద్ధరణ నిపుణులకు చెందిన ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ 9వ రాష్ట్రస్థాయి సమావేశాలు శనివారం గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఆవరణలో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 115 మంది వైద్యులు ఈ సమావేశంలకు హాజరయ్యారు. సమావేశాలను ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.నరేంద్ర కార్యదర్శి డా.పి శేషారెడ్డి ప్రారంభించారు. ప్రోస్థోడాంటిక్ వైద్యంలో నూతన పోకడలపై నిపుణులైన డాక్టర్ కె మహేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ జంగాల హరికిలక ప్రసంగాలు చేశారు. ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని సహితం నిర్వహించినట్టు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ వై రవిశంకర్ కార్యదర్శి డాక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు.

# ఎట్టకేలకు వోల్టేజి సమస్య పరిష్కరించిన ఈపిడిసిఎల్ అధికారులు

అగనంపూడి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త



జివిఎంసి 84వ వార్డు గొల్లవీధిలో ఎంతోకాలంగా లో ఒల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, ఆ సమస్యను ర్షా పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి ఎలక్రికల్ డిపార్ట్మంట్ అధికారులతో చర్చించి కొత్త ట్రాన్స్‌పారం ఏర్పాటు చేసినందుకు మంత్రి అమర్నాథ్‌కు 84వార్డు ఇన్‌చార్జి, వైఎస్సార్సీపి పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ కీతజ్ఞతలు తెలిపారు.గతంలో 40 కెవి ట్రాన్స్ఫోరం బదులు కొత్త 100 కెవి ట్రాన్స్ఫారంని బిగించి శనివారంప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎఇ ఎం.శ్రీనివాసులు, మొగలపల్లి రవితేజ, ఉమ్మిని పైడిరాజు, నాయబోయిన నాగు, మంత్రి మాధవరావు, వాసు, పేరపు రాంబాబు, పూడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


# ఉక్కు పాదయాత్రకు ఘన స్వాగతం

గోపాలపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రక్రియను నిరసిస్తూ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన మహా పాదయాత్రకు గోపాల పట్నంలో ఘన స్వాగతం లభించింది. కూర్మన్న పాలెం జంక్షన్ నుంచి సింహాచలం వరకు చేపట్టిన పాదయాత్ర గోపాలపట్నంకు చేరుకోగానే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసి సుధాకర్ తదితరులు స్వాగతం పలికారు. జెఏసి నాయకులకు, జేడీ లక్ష్మీనారాయణ, ఉక్కు ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతూ వారితో పాటు పాదయాత్ర చేశారు. పరిసర ప్రాంతాలలోని వందలాది మంది ఉక్కు ఉద్యోగులు కూడా ఉత్సాహంగా పాదయాత్ర చేస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేసారు.

# సింహాద్రినాథునికి నిత్యాన్నదాన ప్రసాదం లక్ష విరాళం



సింహాచలం, ప్రభాతవార్త

సింహాద్రినాథునికి నిత్యాన్న దాన ప్రసాదం నిమిత్తం లక్ష విరాళం అందజేశారు. మల్కాపురం విశాఖపట్టణంకు చెందిన సత్యల మహేష్, అనురాధ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సూపరింటెండెంట్ సివివి పద్మానాభరాజుకు నగదు రూపంలో అందించారు. స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డి.డి. రూపేణా విరాళం ఇచ్చినా సంబంధిత అధికారి వద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించడం జరుగుతుంది.

# ఆకట్టుకున్న కోలాటం నృత్యప్రదర్శన

జగదాంబ, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీబలిగిరి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆలయ ఇఒ జి.రమాబాయి సారథ్యంలో ఆలయ అర్చకులు జి.రఘునాధ ఆచార్యులు శ్రీసాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో శ్రీవెంకటేశ్వస్వామి వారికి అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సన్నిధిలోకోలాటం నృత్యప్రదర్శనజరిగింది. శ్రీవరాహలక్ష్మి నరసింహ అన్నమచ్య కోలాటం సంఘం వ్యవస్థాపకురాలు ఎ.మాధురి నేతృత్వంలో మహిళ సభ్యులు అన్నమాచార్య సంకీర్తనలకు కోలాటం నృత్యప్రదర్శన చేసారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆనందాన్ని, భక్తిని కల్గించింది. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ స్వామిరి సేవకులురాంబాబు ,నూకరాజు, ఆలయ సిబ్బంది రవీంద్ర ,కె.రవి తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

SITUATION VACANT

★ SERVING STAFF NEEDED FOR HOTEL, MVP COLONY, ACCOMMODATION AND FOOD WILL BE PROVIDED, 8686622722.

(RO.NO:1616)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## 25న సిపిఎం, సిపిఐ ప్రచార భేరి బహిరంగ సభ



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఏప్రిల్ 14 నుండి 30 వరకు జరిగే సిపిఎం, సిపిఐ ప్రచార భేరి నిర్వహిస్తూ అరుకులో ఏప్రిల్ 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ముంచంగిపుట్టు వారపు సంతలో ప్రజా గిరిజన కార్మిక వ్యతిరేక నిరంకుశ బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుదాం అంటూ సంతలో ర్యాలీ నిరసనలు చేస్తూ విరాళాలు సేకరణ సీపీఎం పార్టీ నాయకులు చేశారు. రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ప్రత్యేక హొదా పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్ రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన హామీలు ఒక్కదాని కూడా అమలు చేయలేదని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని కూడా అమ్మకానికి అదాని అంబానీ కార్పొరేట్ సంస్థలు కట్టబెట్టే కుట్రని పన్నుతున్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బోయ వాల్మీకుని బెంతులను ఎస్టీ జాబితాలో శాసనమండలిలో తీర్మానాన్ని విరమించుకోవాలని, ప్రజానికం అందరూ ఓ ఎత్తున కదిలి ఉద్యమించాలని దళితులు గిరిజనులు మహిళలు రక్షణ కోసం ప్రజాస్వామ్య హక్కుల కోసం పౌరుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మీపురం సర్పంచ్ కత్రినాధ్ ఎంఎం శ్రీను, పి.భీమరాజు నరసయ్య, దొర్కు, నారాయణ చేనబంధు, వరహాలు, శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో 8వ రోజుకు చేరుకున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి నాలుగు సంవత్సరాలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గ్రామాల అభివృద్ధి నేరుగా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవడానికి గ్రామ సచివాలయ కన్వీనర్‌లో, గృహసారధుల మండల నాయకులు ద్వారా గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి ఇప్పుడున్న అధికారంలో ఉన్న ప్రభుత్వానికి గతంలో పరిపాలించిన ప్రభుత్వాల పాలన గూర్చి వివరిస్తూ మండల పరిధిలోగల దారెల పంచాయితీ వరండపుట్టు గ్రామం, పెదగూడ పంచాయతీ, గూడమాలిపుట్టు గ్రామంలో సుమారు 70 గృహాలను స్థానిక సర్పంచులు, ఎంపీటీసీల, గ్రామ సచివాలయ కన్వీనర్లు గృహసారుధుల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారి నుండి 8296082960 అనే మొబైల్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించి నేరుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ప్రజలు మాట్లాడే అవకాశం కల్పించారు. జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు, దారెల పంచా యితీ ఎంపీటీసీ, పాంగి మల్లికార్జున, పెదగుడా స్థానిక సర్పంచ్, మండి బాబురావు, దారెల గ్రామ సచివాలయ కన్వీనర్, వైసిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ పాంగి పులిరాజు, గ్రామ సచివాలయ గృహ సారధులు, మండి సింహాచలం, ధనేశ్వరరావు, జగన్నాథం, స్థానిక పార్టీ కార్యకర్తలు, మాణిక్యం, గ్రామస్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్.. మా భవిష్యత్తు నువ్వే కార్యక్రమం

చింతపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మండలంలోని అంతర్ల గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ దురియా పుష్పలత చేపట్టారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగన్ అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ప్రతి ఇంటికి వెళ్ళి అంటించారు. ప్రభుత్వ పథకాలు అందకపోతే తెలియపర్చాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోరి రవి కో-ఆప్షన్ మెంబరు నాజరవల్లి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ ఎస్కే మీరా వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి మురళినగర్ బ్రాంచ్‌లో చిన్నారుల స్నాతకోత్సవ వేడుకలు

మాధవధార, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



నగరంలోని రవీంద్ర భారతి పాఠశాల మురళి నగర్ బ్రాంచ్‌లో చిన్నారుల స్నాతకోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గైనకాలజిస్ట్ డా.హేమసుధ హాజరై ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులంతా చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ చూపిస్తూ సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. విద్య ద్వారా జ్ఞానం లభిస్తుందని మంచి స్థాయికి ఎదగడానికి కీర్తి, ప్రతిష్టలు రావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని బోధించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలను, సూచనలను పాటిస్తూ వారి సహకారంతో మంచి ఫలితాలు సాధించాలని వారికి సూచించారు. స్నాతకోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన వారికి నల్లకోటులను, ధృవపత్రాలు, బహుమతులను ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. రవీంద్ర భారతి జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్, జి.ఎం.రమ్య, ఏజెడ్ఐ జగదీష్, డీన్ దీప, డిఐ బాబుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎల్.గాయత్రీదేవి, ఉపాధ్యాయులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోడిని గద్దెదించండి.. దేశాన్ని కాపాడండి.. సిపిఎం, సిపిఐ రణభేరి ర్యాలీ



వి.ఆర్.పురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

కేంద్ర బిజెపి ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను నిరసిస్తూ, సిపిఎం, సిపిఐ పార్టీలు ఈ నెల 14 నుండి 30 వరకు జరుప తలపెట్టిన ప్రచార భేరి శనివారం రెండవ రోజుకు చేరింది. రెండవ రోజు ప్రచార భేరి బృందం సున్నంవారిగూడెం గ్రామానికి చేరుకుంది. సున్నంవారిగూడెం గ్రామంలోని మాజీ ఎంపిపి సున్నం రాజయ్య స్మారక స్థూపం వద్ద ప్రచార భేరి బృందం సభ్యులు, రాజయ్యకు ఘనంగా నివాళి అర్పించారు. అక్కడ నుండి బృందం సభ్యులు మోడీకు హటావో, దేశ్‌కు బచావో అనే నినాదాలతో ప్రచారం నిర్వహించారు. ప్రచార రణభేరి బృందానికి సున్నంవారిగూడెం గ్రామంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు వద్దాది రమేష్, దానబోయిన అచ్యుతరావు, కారం కృష్ణమూర్తి, దేవయ్య, నరసింహ మూర్తి, చందర్‌రావు, చల్లా హజ్రత్, కమ్మిరెడ్డి సత్తిబాబు (సత్యనారాయణ), సోడి మల్లయ్య, నాళ్ళవరపు ప్రకాష్‌రావు, గుండిపూడి లక్ష్మణ్‌రావు, పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, ఆత్మకూరు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎల్‌టీసీ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలి

అరకులోయ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



అరకులోయలోని పద్మాపురం, కొత్తవలస, చింతపల్లి నర్సరీలో పని చేస్తున్న హెచ్ఎల్‌టీసీ కార్మికులకు మూడు నెలల బకాయి జీతాలను తక్షణమే చెల్లించి, ఇతర సమస్యలను పరిష్కారం చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పద్మాపురం, కొత్తవలస, చింతపల్లి కేంద్రాల్లో 73 మంది హెచ్ఎల్‌టిసి కార్మికులు పని చేస్తున్నారని 56 మందికి అనేక సాకులు చెప్పి జీతాలు చెల్లించలేదని, తక్షణమే మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ కాలంలో నియమించిన 16 మందికి కలెక్టర్ గెజిట్ జీవో అమలు చేయడం లేదని, వెంటనే కలెక్టర్ గెజిట్ జీవో అమలు చేయాలని, 2022-23 కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని, కొత్తగా చేరిన కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని, హెచ్ఎల్‌టీసీ కార్మికులకు నెలకు కనీసం ఒకరోజు కూడా సెలవు ఇవ్వడం లేదని, వారానికి సెలవు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## చిల్లపేటలో మా నమ్మకం నువ్వే జగనన్నకు విశేష స్పందన





భీమునిపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు చిల్లపేటలో శనివారం మన నమ్మకం నువ్వే జగనన్నకు విశేష స్పందన లభించింది. వైకాపా యువజన అధ్యక్షుడు బింగి హరి కిరణ్ రెడ్డి, చిల్ల భాస్కర రెడ్డి, మునకాల ఆది నారాయణ రెడ్డి, శివ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రతి ఇంట్లో జగనన్న పథకాలు అందుతున్నాయని, మళ్లీ జగనన్నకే ఓటు వేస్తామని చెప్పారు. చిల్ల పేటలో వైకాపా పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బింగి హరి కిరణ్ రెడ్డి పార్టీ పరంగా చేసిన సేవలు, జన సమీకరణ, ప్రజల్లో వైకాపా అనుకూలతను చూసిన ఎమ్మెల్యే పార్టీ నాయకులను అభినందించారు. అవంతి నాయకత్వం కావాలని, రాష్ట్రంలో జగనన్న పాలన రావాలని మహిళలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్టకరణాల మహిళా అధ్యక్షురాలు డబీరు ప్రశాంతి, కంచుబోయిన వెంకటరావు, దల్లి అప్పల రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులోయలో పండుగలా మూడవ విడత వైఎస్సార్ ఆసరా



అరకులోయ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో శనివారం అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అధ్యక్షతన 3వ విడత ఆసరా కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. దీనిలో భాగంగా వైఎస్సార్ ఆసరా వారోత్సవంకు వేలాదిగా తరలి వచ్చిన మహిళలతో కలిసి సీఎం జగనన్న చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన తొమ్మిది పథకాలలో ఒకటని, వైఎస్సార్ ఆసరా పథకాన్ని డ్వాక్రా మహిళల కోసం ప్రారంభించారని తెలిపారు. ఈ పథకం కింద గత ఏప్రిల్ 11, 2019 వరకు మహిళలు తీసుకున్నటువంటి రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వారికి నాలుగు దశల్లోనూ చెల్లిస్తుందని చెప్పారు. ఈ పథకం అమలు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్నటువంటి నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం మహిళల సాధికారిక రేటును పూర్తిగా పెంచుతుందని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలందరూ వైసిపి పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందివ్వాలని కోరారు. అలాగే మన మన్యం ప్రాంతంలో మహిళలకోసం తనకు తోచినంత సహాయంగా గర్భిణుల వసతి గృహం, తల్లి బిడ్డ సురక్ష వంటి వ్యక్తి గత సేవలు అందిస్తున్నానని తెలిపారు. కాగా వైఎస్సార్ ఆసరా వారోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా 414 డ్వాక్రా సంఘాలు ఉండగా 4584 మంది సభ్యులకు వీరికి మూడవ విడతలో రూ.ఒక కోటి 20 లక్షల 22 వేల మెగా చెక్కును ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అందజేశారు. ఈ కార్యక్రమంలో అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్ బోస్, అల్లూరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, ఎల్‌బి కిరణ్ కుమార్, అరకులోయ, ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, డుంబ్రిగుడ మండల ఎంపీపీ బాకా ఈశ్వరి, మండలం జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఎంపిటిసిలు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రమేష్, సర్పంచ్‌లు, అధికారులు, ఎంపిడిఓ, ఏపీఎం, వెలుగు అధికారులు, వైసీపీ జిల్లా, నియోజకవర్గం, మండలం, పంచాయితీ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం మండల కన్వీనర్, సచివాలయం, పంచాయితీ కన్వీనర్లు, డ్వాక్రా సంఘాల అక్క, చెల్లమ్మలు పాల్గొన్నారు.

## ఉచిత పోలిసెట్ ఎన్ఎపిఆర్ఐసి శిక్షణ తరగతుల కరపత్రం విడుదల

చోడవరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ప్రతిభ కోచింగ్ సెంటర్ చోడవరం ఆధ్వర్యంలో చోడవరం ప్రేమ సమాజంలో పూసర్ల సంతోష్ కుమార్, రామ లక్ష్మి నేతృత్వంలో ఉచిత పోలిసెట్ ఎన్ఎపిఆర్ఐసి శిక్షణ తరగతుల ప్రారంభం అవుతున్నాయి. 15 సం.ల నుండి అజేయంగా అద్భుత ఫలితాలతో నిర్వహిస్తున్న సంస్థకి, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. గ్రామీణ యువతకి సువర్ణ అవకాశం అని ఈ శిక్షణ సందర్భంగా కరపత్రం విడుదల చేశారు. ఆర్కె ప్రసాద్, ప్రసాదరాజు, కృష్ణ, కొండలరావు, తిరుపతిరావు, సూర్యనారాయణ, పూసర్ల సంతోష్ కుమార్, రామలక్ష్మి పాల్గొన్నారు.

## బెన్నవోలు గ్రామంలో పారిశుద్ధి కార్యక్రమం



చోడవరం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

బెన్నవోలు గ్రామంలో పారిశుద్ధి కార్యక్రమం సర్పంచ్ మూడెడ్ల శంకరరావు దగ్గర ఉండి చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్ మొల్లి గోవింద్, కంఠం రెడ్డి రామారావు, మజ్జి సూర్యారావు, కె.అంజి, మూడెడ్ల సుధీర్, కె.మణికంఠ, వాలంటీర్స్ నంబారు శ్రీను, పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.. ముగ్గురికి తీవ్ర గాయాలు

మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



చింతూరు మండలం కాటుకపల్లి గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పసిపాపతో పాటు భార్యాభర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. భద్రాచలం నుంచి చింతూరు వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొనటంతో బైక్ వెళ్లి చెట్టును ఢీకొంది. ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం సుకుమార్ జిల్లా కుంట నుంచి ద్విచక్ర వాహనంపై భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం కుంటకు వెళుతుండగా కాటుకుపల్లి సమీపంలో ప్రమాదం జరిగింది. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఏడుగురాళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించగా అక్కడ చికిత్స తర్వాత భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు బైక్ ప్రమాదంలో ఉన్న వారి వివరాలు కేహెచ్ బహదూర్ ఖాన్(36) భార్య సాను(30) కూతురు ఫాతిమా(5) కాగా కార్లో ఉన్న వ్యక్తులు కారును అడవిలో వదిలేసి పారిపోగా ఈడిపల్లి పోలీసులు కారును గుర్తించారు.

## రేవిడి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పద్మనాభం ఎంపీడీవో



పద్మనాభం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రేవిడి గ్రామ సచివాలయాన్ని శనివారం పద్మనాభం ఎంపీడీవో ఎం.విజయకుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టీలు సమయ వేళలను పరిశీలించారు. సచివాలయంలో రిజిస్టర్ల బుక్కులు క్యాష్ బుక్కులు పరిశీలించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారుల లిస్టు ప్రతిదీ నోటీస్ బోర్డులో ఉండాలని అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విధిగా చెప్పాలని అది సచివాలయ ఉద్యోగుల బాధ్యత అని సేవలను మరింత వినియోగించాలని రిజిస్టర్ల నిర్వహణపై సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్‌తో పాటు పద్మనాభం మండల పరిషత్ విస్తరణాధికారి ఎం.ఉషారాణి తనిఖీల్లో పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

పద్మనాభం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం పోలీస్ స్టేషన్ వర్గాలు సమాచారం మేరకు 6 కేజీలు కలిగి ఉన్న నిషేధిత గంజాయిని తరలిస్తూ ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నామని పట్టుబడిన ఇద్దరు వ్యక్తులలో ఒకరు ఎస్.కోట వాస్తవ్యుడైన జలగడుగుల గణేష్ ఇంకొకరు మద్ది గ్రామ వాస్తవ్యుడైన కాళ్ళ ఉమా శంకర్ను పద్మనాభం పోలీసులు శనివారం అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరితోపాటు వీరు వినియోగించే సెల్‌ఫోన్లను ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తున్నామని పద్మనాభం పోలీస్ స్టేషన్ సిఐ ఎన్.సన్యాసి నాయుడు తెలిపారు.

## 17న ఆర్ అండ్ ఆర్ గ్రామసభలు

కూనవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఈనెల 17న కూనవరం, టేకులబోరు గ్రామాలకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ (రీ సెటిల్మెంట్ అండ్ రీ హాబిటీషన్) గ్రామసభను స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని కూనవరం తహశీల్దార్ అనసూయ తెలిపారు. ఆర్ అండ్ ఆర్ సభకు సంబంధించి పత్రికలలో వచ్చిన కథనాలు, అపోహలకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కూనవరం గ్రామానికి సంబంధించిన గ్రామ సభను, మధ్యాహ్నం 3గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు టేకుల బోరు గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ గ్రామ సభలకు గ్రామ ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు పంచాయితీ కార్యదర్శిని, గ్రామ రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

## ప్రజా సేవలో పోలీసులు

### విజిటర్స్ కోసం డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు -విశాఖ శాంతిభద్రతల డీసీపీ-2 ఆనందరెడ్డి

విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

పోలీసులు నిత్యం ప్రజాసేవలో ఉంటారని విశాఖ శాంతిభద్రతల డీసీపీ-2 ఆనందరెడ్డి అన్నారు. గాజువాక పోలీసు స్టేషన్‌కు వచ్చే విజిటర్స్ కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ ఆనందరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా ఈ డ్రింకింగ్ వాటర్ ఫ్లాంట్‌ను పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, పర్యాటకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఏసిపి త్రినాధ్, గాజువాక సీఐ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భీమిలి రూరల్ మండలం రాజుల తాళ్లవలసలో రచ్చబండ

భీమునిపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గ పరిధి భీమిలి రూరల్ మండలం రాజుల తాళ్లవలసలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రమాదానికి గురై కాలు విరిగిన వ్యక్తిని పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వాటిని రాసుకొని వారి సమస్యలపై భరోసా కల్పించడానికి రచ్చ బండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను చర్చించి వాటిని ఏరకంగా పరిష్కరిస్తామో ప్రజ లకు వివరించారు. గ్రామ స్థాయి నుండి మ్యానిఫెస్టో రూపకల్పన జరుగుతుందని మన సమస్యలు మనమే తీర్చుకునే విధంగా కింద స్థాయి నుండి పరిపాలన సాగిద్దామని తెలియజేస్తూ, ఈ సైకో వైఎస్ఆర్‌సిపి పాలన 12 నెలల్లో ముగుస్తుందని ఆ పై వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తీసుకొచ్చే బాధ్యత మన అందరిపై ఉందని యువగళం పాదయాత్రతో యువ నేత రాష్ట్రమంతా చుట్టి ప్రజల సమస్యలపై సరైన అవగాహన కలిగినవాడై రాష్ట్రానికి అవసరమైన మేనిఫెస్టోని రూప కల్పన చేస్తారన్నారు. అదేవిధంగా ప్రజలు అభద్రతాభావం నుండి బయటపడాలన్నా నిత్యావసర ధరలు తగ్గాలన్న ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే ఈ వైసిపి ప్రభుత్వ పాలన నుండి విముక్తి చెందాలన్నా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసు కునే అవసరం మన రాష్ట్రానికి ఉందని ఆ బాధ్యత ప్రాథమికంగా మనం తీసుకొని అది మన నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ వీలైనంతమందిని చైతన్య పరచాలని తెలిపారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లే దానికి నిదర్శనం అని మార్పుకు నాంది పలికాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, జనరల్ సెక్రెటరీ దంతలూరి సిద్ధార్థ వర్మ, నియోజకవర్గ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ మోటూరి కనకరత్నం, గిడుతూరి శ్రీను సన్యాసిరావు, ఎర్ర బంగారం నాయుడు (బన్నీ), లోడగల వెంకట్రావు, సిర్ల అప్పలనాయుడు రాజులు తాళ్లవలస గ్రామనాయకులు, పాల్గొన్నారు.

## చోడవరం కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి



చోడవరం, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి.గోపి శనివారం చోడవరం కోర్టులను సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టులో రికార్డులను పరిశీలించి స్థానిక న్యాయమూర్తులతో సమీక్షించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆహ్వాన మేరకు కోర్టుల సముదాయంలో నిర్వహించిన ఆత్మీయ కలయికలో జిల్లా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనుషులలో అహంకారం అసూయ అభద్రతాభావం ఆత్మ నూన్యత భావం వంటివి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అవి ప్రతి మనిషిలోను సహజంగా ఉంటాయని కానీ వాటిని ప్రక్క వ్యక్తిపై ప్రదర్శిస్తానే ఇబ్బందిగా ఉంటది అని లేని ఎడల అంత సవ్యంగానే ఉంటుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మనుషులమనే గుర్తించుకుంటారని కానీ మనలో లోపాలు అంగీకరించరని అన్నారు. నీలో లోపాలు నువ్వు గుర్తించిననాడే నువ్వు మనిషిగా గుర్తింపు పొందగలవని చెప్పారు. ముఖ్యంగా ఎదుటి వ్యక్తి మీద ఫిర్యాదు లక్షణం పనికిరాదన్నారు. నీ పరిస్థితిని బట్టి నువ్వు సంతృప్తి పడాలి తప్ప ఎదుటివారి పరిస్థితిని చూసి అసూయ పడరాదని చెప్పారు. ఈరోజు అడవిలో ఉండాల్సిన జంతువులు బాహ్య ప్రపంచంలోకి వస్తున్నాయంటే వాటి ఆవాసంలోకి మనం చొరబడ్డం వల్లే మన ఆవాసుల్లోకి వస్తున్నాయని వాటికి విచక్షణ జ్ఞానం ఉందని మనిషికే విచక్షణ జ్ఞానం కరువుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సామరస్యభావంతో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ సమాజంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఇక కోర్టులకు సంబంధించి సమస్యలపై మాట్లాడుతూ సమస్యలన్నీ పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డేవిడ్ చోడవరం కోర్టుకు సంబంధించిన మూడు సమస్యలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం అందజేశారు. చోడవరం గల ఫాస్ట్ ట్రాక్ కోర్టును పర్మనెంట్ కోర్టుగా మార్పు చేసి, శాశ్వత న్యాయమూర్తిని నియమించాలని, నిర్మాణంలో నిలిచిపోయిన చోడవరం కోర్టు భవనాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు స్పందించిన జడ్జి తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా చోడవరం బార్ అసోసియేషన్ తరపున జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తొమ్మిదవ అదనపు న్యాయమూర్తి ఫణి కుమార్, చోడవరం సబ్ జడ్జి ఎస్ అరుణశ్రీ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమాదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చోడవరం బార్ అసోసియేషన్ ప్రతినిధులందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మట్టి నమూనాలపై ఆర్‌బి కే సిబ్బందికి శిక్షణ

మాడుగుల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



కొద్ది రోజుల్లో తొలకరి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆర్.బి.కె సిబ్బంది అంతా రైతులను అప్రమత్తం చేసి మట్టి నమూనాలపై అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. శనివారం మాడుగుల మండలం కేజే పురం రైతు భరోసా కేంద్రంలో ఆర్‌బికే సిబ్బందితో మట్టి నమూన సేకరణ వాటి ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మట్టి నమూనాలపై రైతులను అవగాహన పరచాలని ప్రతి రైతు పంట వేసే ముందు మట్టి నమూనా పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు ఎందువల్ల నేలలో సూక్ష్మ స్థూల పోషకాల లభ్యతను తెలుసుకోవచ్చని చెప్పారు. వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించుకుంటే ఖర్చు తగ్గడమే కాకుండా ఆ నెలలో సారాన్ని కాపాడుకోవచ్చని మరోపక్క పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు కాబట్టి రైతులకు మట్టి నమూనాలపై సలహాలు సూచనలు అందజేయాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు డి సత్యనారాయణ, బి.జగన్నాథ రావు, ఎంపీటీసీ భీశెట్టి శ్రీను, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## పాండ్రంగి పంచాయితీలో జగనన్న నీవే మా నమ్మకం నీవే మా భవిష్యత్తు కార్యక్రమం



పద్మనాభం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో జగనన్న నీవే మా భవిష్యత్తు నీవే మా నమ్మకం కార్యక్రమాన్ని పద్మనాభ ఎంపీపీ కే.రాంబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఇటువంటి సంక్షేమ పథకాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తప్ప వేరే ఎవరికీ సాధ్యం కాదని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటలో గొప్ప మనసు ఉన్న వ్యక్తిని తెలిపారు. జగనన్న ఫోటోతో ఉన్న స్టిక్కర్ను ప్రతి ఇంటికి అంటించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జ్ మహేష్ పద్మనాభ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ స్థానిక సర్పంచ్ పల్లి మహేష్ పిఎస్‌సిఎస్ అధ్యక్షులు అముజూరి అప్పారావు ఎంపిటిసి పి.రమణ వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పీఓను కలిసిన ఎపి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

పాడేరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



పాడేరు నూతన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపిటిడబ్ల్యుటిఎ (ఏపి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం) రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ ఫలాసి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలకంఠం జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్ మజ్జి, బాణం శ్రీనివాస్, పిజి హెచ్ఎంలు సింహాచలం, గంగాభవాని, సీనియర్ సంఘ సభ్యులు రవిశంకర్, జిల్లా సభ్యులు అనిల్ కుమార్, రవికుమార్, శోభన్ పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా ఏజెన్సీలో కరోనా కలకలం

### ఐదుగురికి కరోనా పాజిటివ్

పాడేరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త

కరోనా జ్ఞాపకాలు ఇప్పుడెప్పుడే మరుస్తూ స్వేచ్ఛా జీవితాన్ని గడుపుతున్న ప్రజల్లో ఒక్కసారిగా కరోనా పిడుగు పడినట్లైంది. ఏజెన్సీలో ఫస్ట్ వేవ్‌లో అత్యధిక మంది గిరిజనులు కరోనా సోకి మృత్యువాత పడిన విషయం తెలిసిందే. దీంతో ఏజెన్సీలో విస్తృతంగా కోవిడ్ వ్యక్షిన్ గిరిజన ప్రాంత ప్రజలు వేసుకున్నారు. దీంతో ఉపసమనం పొందుతున్న గిరిజన ప్రాంత ప్రజల్లో అల్లూరి జిల్లా ఏజెన్సీలో కరోనా ప్రబలిందనే వార్త వ్యాప్తి చెందటంతో ప్రజల్లో భయాందోళనకు గురౌతున్నారు. ఒక్కసారిగా అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఐదు కరోనా కేసులు నమోదు కావడంతో ఇటు ప్రజల్లో ఆటు వైద్య శాఖలో కలకలం మొదలైంది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఐదు కరోనా పాజిటివ్ నమోదు కావడంతో ప్రజలు మళ్లీ బెంబేలెత్తిపోతున్నారు. కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తులు పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో పాతపాడేరు గ్రామం చెందిన ఒకరు, పెదబయలు ఇద్దరు, మాడుగుల 2 కేసులు, ఒక వ్యక్తికి కరోనా సోకి సీరియస్‌గా ఉండటంతో విశాఖ తరలించినట్టు తెలిసింది. జిల్లా ఆస్పత్రి ఇన్‌చార్జి డా.కె.కృష్ణారావు మాట్లాడుతూ కరోనాతో ప్రజలు అప్రమ్తంగా ఉండాలని, జాగ్రత్త పాటించాలని, భౌతిక దూరం పాటిస్తూ మాస్క్ తప్పనిసరి వినియోగించాలని డా.కృష్ణారావు సూచించారు. పాడేరు జిల్లా ఆసుపత్రిలో కోవిడ్ టెస్ట్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలు ఫంక్షన్‌లకు, పండుగల్లో జాగ్రత్తలు పాటించాలని డా.కృష్ణారావు పేర్కొన్నారు.

# యోగి కులం వారైతే చాలు అందరికీ రక్షణ



## ఎన్‌కౌంటర్లపై సమాజ్‌వాది అధినేత అఖిలేష్‌యాదవ్

**లక్నో, ఏప్రిల్ 15:** రాష్ట్రంలో రాజ్‌పుత్ కులానికి చెందినవారు అనేకమంది క్రిమినల్‌కేసుల్లో ఉన్నారని, ఇప్పటివరకూ ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదని, వారంతా ఇపుడు యథేచ్ఛగా మాఫియాగా వ్యవహరిస్తున్నారని, నేరసిండికేట్లు నడుపుతున్నారని అయినా ఇవన్నీ ముఖ్యమంత్రి దృష్టికి రాలేదా అని మాజీ సిఎం సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ ఆరోపించారు. వీరంతా కూడా ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ కులానికి చెందినవారు కావడంవల్లనే వారికి చట్టాలనుంచి రక్షణ లభిస్తోందని ఆయన ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో నేరచరిత్ర ఉన్న రాజకీయనేతగా ఎదిగిన ఆతిక్ అహ్మద్ కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్ అనంతరం ఎస్‌పినేత భారీ ఎత్తునయుపి లోని యోగిప్రభుత్వంపై విమర్శలతో నిప్పులు చెరిగారు. యుపిలోముఖ్యమంత్రి కులానికి చెందినవారు ఎలాంటి ఆగడాలుచేసినా వారిపై కేసులుండవని, వారికి చట్టాలనుంచి రోణ లభిస్తోందని,అదే మైనార్టీ వర్గాలయితే వారిని యథేచ్ఛగా ఎన్‌కౌంటర్లుచేస్తారని అఖిలేష్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కొందరు నేరచరిత్ర ఉన్న రాజ్‌పుత్‌నేతల జాబితాలను విడుదలచేశారు. మాజీ బిజెపి ఎమ్మెల్యే కులదీప్‌సింగ్‌సెంగార్; ఎమ్మెల్యే రాజాభయ్యాఅలియాస్ రఘురాజ్‌ప్రతాప్‌సింగ్, బ్రిజేష్‌సింగ్, మాజీ లోక్‌సభ ఎంపి ధరంజయ్ సింగ్; ఎమ్మెల్యే వినీత్‌సింగ్; లోక్‌సభ ఎంపి బ్రిజ్‌భూషన్‌సింగ్‌ల పేర్లను ఈసందర్భంగా ప్రస్తావించారు. వీరంతా యోగికి స్పెషల అని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి వారంతా యోగి కులానికి చెందినవారేనని అందువల్లనే వారు ఇప్పటికీ చట్టాలనుంచి రక్షణ పొందగలుగుతున్నారన్నారు. వీరు నేరాలు, హత్యలు, అత్యాచారాలు, దోపిడీ, కిడ్నాపులు వంటి వాటికి పాల్పడు తున్నారని అఖిలేష్ ఆరోపించారు. ఇలాంటి ఘాటుకపు ఎన్‌కౌంటర్ల సాయంతో వాస్తవ సమస్యలను పక్కదారిపట్టిస్తోందని ఆరోపించారు. ఇటీవలకాలంలోని ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తుజరగాలని, నిందితులను ఎల్లపరిస్థితుల్లోను ఉపేక్షించకూడదని డిమాండ్‌చేసారు. అధికారంఉన్నంత మాత్రాన ఏది తప్పు ఏది రైటు అనేది నిర్ధారించే హక్కులేదని, న్యాయస్థానాలున్నాయని ఆయన అన్నారు.

# వాతావరణమార్పులపై కృషి ప్రతి పౌరుడిబాధ్యత

## ప్రపంచ బ్యాంకు సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** వాతావరణ మార్పులపై కృషిచేయాల్సిన బాధ్యత ప్రపంచంలోని ప్రతిపౌరుడిపైనా ఉందని, ఇపుడు పర్యావరణ ఉద్యమం ప్రపంచ వ్యాప్తం కావడం వల్లనే కర్బన ఉద్గారాలను సాధ్యమైనంతగా తగ్గించుకో గలుగు తున్నామని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రపంచబ్యాంకు ఆధ్వర్యంలో వాతా వరణ మార్పులపై నిర్వహించిన సదస్సులో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. వాతావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని కేవలంప్రభుత్వంపైనే వదిలివేయ కూడదన్నారు. మన భూగోళంలో వ్యక్తులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్నారు. నిత్యజీవనశైలిలో చేపట్టే మార్పులే వాతావరణ మార్పులకుసైతం దోహదంచేస్తాయన్నారు. 2015 ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధుల సభలోనే వ్యక్తిగతంలో మార్పులు అవసరమని, జీవనశైలి మార్పులతోనే వాతావరణ మార్పులు జరుగు తాయని నిర్ణయించిందని, ఆదిశగా పిలుపు నిచ్చిందన్నారు. 2022 అక్టోబరులో సమితి సెక్రటరీజనరల్ లైఫ్ మిషన్‌ను ప్రారంభించారన్నారు. కాప్27కు ముందుగా విడుదలచేసిన ఈ లైఫ్‌మిషన్‌తోనే సుస్థిర వాతావరణ జీవనశైలి మార్పులు, వినియోగ మార్పులవల్లనే సాధ్యం అవుతుందనిమోడీ పేర్కొన్నారు. సదస్సులు సమావేశాలద్వారా వాతావరణ మార్పులపై పోరాడలేమని ప్రతి కుటుంబంలోని భోజన టేబుళ్లనుంచి కూడా సాధ్యం అవుతుందన్నారు. అప్పుడే అదొక భారీ ఉద్యమంగా మారుతుందని ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు వారివారి చర్యలద్వారానే వాతావరణపరిరక్షణ చర్యలుచేపట్టగలుగు తారన్నారు. ప్రపంచ వ్యాప్తంగాచేపట్టిన లైఫ్‌మిషన్‌వల్ల వాతావరణ మార్పులపై జరిగే ఉద్యమాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేయగలుగుతామని మోడీ అన్నారు. రోజువారి జీవితాల్లో చేపట్టే చిన్నచిన్న మార్పులే వాతావరణంపై శక్తివంతంగా పనిచేస్తాయని, దీనితో పర్యావరణంపై భారీ సానుకూల మార్పులుచూపిస్తాయని ప్రధాని అన్నారు.



గడచిన కొన్నేళ్లుగా అనేక వాతావరణ మార్పులపై అనేక ఉద్యమాలు నడిచాయని, లింగనిష్పత్తి, సామూహిక పరిశుభ్రత కార్యాచరణ, లెడ్ బల్బుల వినియోగం వంటివాటి ద్వారా 39 మిలియన్ టన్నుల బొగ్గుపులుసువాయువు ఉద్గారాలను తగ్గించగలిగాయని మోడీ పేర్కొన్నారు. సూక్ష్మనీటి పారుదలతో సుమారు 7లక్షల హెక్టార్లలో వ్యవసాయ భూమిని సాగుచేయగలిగామన్నారు. లైఫ్ కార్యా చరణ ద్వారా భూగోళంలోనే ఎక్కువప్రాంతాలకు వాతావరణ పరిరక్షణ కార్యాచరణ విస్తృతం అయిందని మోడీ అన్నారు. స్థానిక సంస్థల్లోకూడా పర్యావరణ స్నేహపూర్వక చర్యలు చేపట్టాయని, జలవనరుల సంరక్షణ, ఇంధన పొదుపు, వ్యర్థా అదుపు ఈవేస్ట్‌జి విధానం అనుసరణ, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రకృతి వ్యవసాయం చిరుధాన్యాల సంరక్షణ వంటివి ఎక్కువ చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యాచరణతోనే సుమారు 22 బిలియన్‌యూనిట్ల ఇంధనం ఆదా అయిందని, తొమ్మిది లక్షలకోట్ల లీటర్లజలవనరులు ఆదాచేయగలిగామన్నారు. 375 మిలియన్ టన్నుల వేస్ట్‌జిని కూడా తగ్గించుకోగలిగామని అన్నారు. ఒక మిలియన్ టన్నుల ఈవేస్ట్‌జని రీసైకిలింగ్‌చేయగలుగుతున్నామని, 2030 నాటికి ఈవర్గాల ద్వారా 170 మిలియన్ డాలర్ల అదనపు వ్యయం ఆదాచేయగలుగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 15 బిలియన్ టన్నుల ఆహార వృధాను అరికట్టగలుగుతామని, ప్రపంచ వ్యాప్తంగా 2020లో ఆహార వ్యవసాయ ఉత్పత్తులు 900 కోట్ల టన్నులుగా ఉందని ఆయన గుర్తుచేసారు. అలాగే వాతావరణ మార్పులపై అందించే సాయం కూడా ప్రపంచ బ్యాంకు 26 నుంచి 35శాతానికి పెంచుతోందని, సాంప్రదాయ పద్ధతుల్లో ఇంధనవనరుల సంరక్షణద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించుకోగలుగుతామని అన్నారు. ప్రజల వ్యవహారశైలిలో మార్పులవల్లకూడా ఇంధన వనరుల ఆదాతోపాటు వాతావరణ మార్పులతో సంరక్షణకు మార్గం ఏర్పడుతుందనిమోడీ గుర్తుచేసారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## 13మంది మృతి, 27మందికి గాయాలు

**ముంబయి, ఏప్రిల్ 15:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున రాయ్‌గఢ్ జిల్లాలోని ఓల్డ్ ముంబయి.. పుణె హైవే మీదుగా వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో 13మంది మృతి చెందగా, 27మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేట్ బస్సులో ఓ సంగీత బృందం పుణె నుంచి ముంబయికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులంతా ముంబయిలోని గొరెగావ్‌కు చెందినవారు. మృతులంతా 25 యేళ్లలోపువారే. పుణెకు సమీపంలోని పింప్రి చింద్వాడ్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్చారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోడి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.



మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున ప్రధాని పరిహారం ప్రకటించారు.

# బీహార్‌లో కల్తీ మద్యం సేవించి 20మంది మృతి

**పాట్నా, ఏప్రిల్ 15:** బీహార్‌లో మరోసారి కల్తీ మద్యం కాటేసింది. తూర్పు చంపారన్ జిల్లా కేంద్రం మోతీహారీకి సమీపంలోని గ్రామాల ప్రజలు శుక్రవారం రాత్రి కల్తీ మద్యం తాగి తీవ్ర అస్వస్థ తకు గురయ్యారు. వారిలో 20మంది చనిపోగా, ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులంతా లక్ష్మీపూర్, పహర్‌పూర్,సుగావులి, హార్‌సిద్ధి గ్రామాలకు చెందినవారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై బీహార్ సిఎం నితీశ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. జరిగిన విషాదంపై పూర్తి సమాచారమివ్వాలని అధి కారులను కోరానని ఆయన తెలిపారు. కల్తీ మద్యం అమ్మకాలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వం 2016లో మద్యంపై నిషేధం విధించింది.

దాంతో, కల్తీ మద్యం అమ్మకాలకు అవకాశం ఏర్పడింది. గతేడాది డిసెంబర్‌లో సరన్ జిల్లాలో కల్తీ మద్యం కారణంగా 72మంది చనిపోయారు. ఈ యేడాది జనవరిలో సివాన్‌లో కల్తీ మద్యం సేవించి నలుగురు చనిపోయారు.

# నాకు టికెట్ ఇవ్వకపోతే సీట్లు గల్లంతే

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 15:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ బిజెపిలో టికెట్ల రగడ నానాటికీ ముదురుతోంది. అటు మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ అభ్యర్థిత్వంపై పార్టీ ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంతో అసమ్మతిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో శెట్టర్ మరోసారి బిజెపి హైకమాండ్‌కు హెచ్చరికలు జారీ చేశారు. తనకు టికెట్ ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో పార్టీ కనీసం 20,25 సీట్లను కోల్పోవాల్సి వస్తుందన్నారు. బిజెపి ఇప్పటివరకు రెండు విడతల్లో అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా ఇంకా 12 స్థానాలకు అభ్యర్థులను కేటాయించలేదు. ఇందులో మాజీ సిఎం శెట్టర్ పోటీ చేయాలని భావిస్తున్న హుబ్బళి, ధార్వాడ్ నియోజకవర్గం కూడా ఉంది. ఈ నేపథ్యంలో తనకు టికెట్ కేటాయింపు అంశంపై ఇప్పటికే ఢిల్లీ వెళ్లిన శెట్టర్ బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో సమావేశమయ్యారు. అయినప్పటికీ పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీ హైకమాండ్‌ను హెచ్చరిస్తూ వ్యాఖ్యలు చేశారు. నాకు టికెట్ కేటాయింపుపై పార్టీ నిర్ణయం కోసం ఎదురు చూస్తా. ఆ తర్వాత భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. సీనియర్లకు టికెట్లు నిరాకరించడంపై బిజెపి పునరాలోచించుకోవాలి. ఇది వచ్చే ఎన్నికల్లో బిజెపిపై ప్రతికూల ప్రభావం పడుతుందని మాజీ సిఎం యడియూరప్ప కూడా హైకమండ్ దృష్టికి తీసుకెళ్లారు. నాకు టికెట్ ఇవ్వకపోతే బిజెపి 20 నుంచి 25 సీట్లు కోల్పోయే అవకాశముంది రాష్ట్రమంతటా కూడా ఆ ప్రభావం ఉంటుంది అని శెట్టర్ వ్యాఖ్యానించారు. యువ నాయకులకు అవకాశం ఇచ్చేందుకు వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలగాలని పార్టీ హైకమాండ్ తనకు సూచించినట్లు శెట్టర్ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు తాను అంగీకరించలేదని, టికెట్ దక్కకపోతే రెబల్‌గా పోటీ చేస్తానని ఆయన హెచ్చరించారు.



అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి ఇప్పటికే 212 స్థానాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మిగతా 12 స్థానాలకు అభ్యర్థులను కేటాయించాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్లను పక్కనబెట్టి కొత్తవారికి అవకాశం ఇవ్వడం పార్టీలో అసమ్మతి రాజేసింది. ఇప్పటికే కీలక నేత లక్ష్మణ్ సవది సహా పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడిని విషయం తెలిసిందే.

# 5 ఎల్పీజి సిలిండర్లు ఫ్రీ

## జెడిఎస్ మేనిఫెస్టో విడుదల

## మహిళా సాధికారతకు పెద్దపీట



**బెంగళూర్, ఏప్రిల్ 15:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జెడిఎస్ మేనిఫెస్టోను మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ శనివారం విడుదల చేశారు. 12 అంశాల్ని తమ ఎన్నికల ప్రణాళికలో జెడిఎస్ ప్రధానంగా పేర్కొన్నది. మహిళా సాధికారత, రైతు సంక్షేమానికి జెడిఎస్ ప్రాధాన్యత ఇచ్చింది. స్త్రీశక్తి గ్రూపులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. యేడాదికి ఐదు ఎల్‌పిజి సిలిండర్లను ఉచితంగా ఇస్తామని, గర్భిణీలకు నెలకు రూ.6000 చొప్పున ఆరు నెలలపాటు ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. వితంతు పెన్షన్లను రూ.900 నుంచి రూ.2500కు పెంచుతామని తెలిపింది. రైతులకు ఎకరాకు రూ.10,000 సబ్సిడీ కింద ఇస్తామని, వ్యవసాయ కూలీలకు నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చింది. రైతు కుటుంబాల యువకులను వివాహమాడిన యువతులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థినులకు 6 లక్షల 80 వేల సైకిళ్లు, 60,000 ఇవి మోపెడ్లను ఉచితంగా ఇస్తామని జెడిఎస్ హామీ ఇచ్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,747, మృతులు 21

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,08,022

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,747 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,08,022కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,23,211మంది కోలుకోగా 53,720మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,091కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,54,529కి చేరగా,80,00,126మంది వరకు కోలుకున్నారు.1,48,475మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,63,603కి చేరింది.అందులో 67,73,259మంది కోలుకున్నారు.

# యేడాదిపాటు ఆఫీసుకెళ్లకుండానే జీతం

## కంపెనీ లక్కీ డ్రాలో ఉద్యోగికి బంపరాఫర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఉద్యోగులకు కంపెనీ పది రోజుల పాటు సెలవులు ఇస్తేనే ఎగిరి గంతేస్తారు. అలాంటిది ఓ కంపెనీ తన ఉద్యోగికి ఏకంగా 365 రోజులు వేతనంతో కూడిన సెలవులను ఇచ్చింది. దీంతో ఏడాది పాటు ఎలాంటి విధులు నిర్వహించకుండానే అతడు నెలనెలా జీతం పొందే అవకాశం లభించింది. అదెలా అంటే అదంతా కంపెనీ నిర్వహించిన లక్కీ డ్రా పుణ్యమే? చైనాలోని గ్వాంగ్‌డాగ్ రాష్ట్రం షెన్‌జెన్ పట్టణంలోని ఓ కంపెనీ కరోనా కారణంగా మూడేళ్ల తర్వాత ఇటీవల వార్షిక విందును ఏర్పాటు చేసింది. తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం కల్పిస్తూ వారిలో నైతిక స్థైర్యాన్ని పెంపొందించడం కోసం ఆ విందులో లక్కీ డ్రాను నిర్వహించింది. ఓ గాజు కుండీలో కొన్ని చిట్టీలు రాసి డ్రా తీయమని ఉద్యోగులను కోరింది. అందులో అధిక వేతనం, పెనాల్టీలు, ఇతర బహుమతులతో పాటు ఏడాది పాటు వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా చిట్టీలు రాసి పెట్టింది. ఇందులో మేనేసర్ స్థాయిలో ఉన్న ఓ ఉద్యోగి ఏకంగా బంపర్‌ప్రైజ్ అందుకున్నాడు. డ్రాలో అతడు ఏడాది పాటు వేతనంతో కూడిన సెలవులను బహుమతిగా గెలుచుకున్నాడు. దీంతో అతడు ఆనందంతో ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కంపెనీ అందించిన చెక్కును పట్టుకున అతడితో పాటు ఓ మహిళ, ఇద్దరు పిల్లలు కూర్చున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా దీనిపై అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన చెన్ అనే ఉద్యోగి మాట్లాడుతూ ఆ విజేత తన సెలవులను ఉపయోగించుకోవచ్చు. లేదంటే నగదుగా మార్చుకునే వెసులుబాటు కూడా ఉందని తెలిపారు. దీనిపై యాజమాన్యం అతడితో చర్చింస్తుందన్నారు. ఇది చూసిన నెటిజన్లు తమ కంపెనీల్లో ఇలాంటి డ్రాను నిర్వహిస్తే బాగుంటుందని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆ కంపెనీలో ఇంకా ఖాళీలు ఉన్నాయా? అంటూ పోస్టులు పెడుతున్నారు. అయితే చైనా నిబంధనలు గురించి తెలిసిన కొందరు మాత్రం అదంతా ఫేక్ అని కొట్టిపారేస్తున్నారు. ఒకవేళ అతడు యేడాది తర్వాత తిరిగొస్తే అతడి స్థానంలో మరో వ్యక్తి ఉంటాడని, లేదంటే ఈ బంపరాఫర్‌కు అతడు శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని వ్యంగ్యాస్త్రాలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా ఇలా పని చేయకుండానే జీతం వస్తే ఎవరికైనా ఆనందమే కదా!




# సూడాన్‌లో ఘర్షణలు

## బయటకు రావద్దంటూ భారతీయులకు హెచ్చరికలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఆఫ్రికా దేశం సూడాన్ మరోసారి అల్లర్లతో అట్టుడుకుతోంది. ఆర్మీ, పారామిలిటరీ బలగాల ఘర్షణలు చెల రేగడంతో పలు చోట్ల కాల్పులు, బాంబు పేలుళ్ల చోటు చేసుకుంటున్నాయి. దీంతో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించింది. పలు ప్రాంతాల్లో కాల్పులు, ఘర్షణలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. బయటకు వెళ్లకండి. ఇంట్లోనే సురక్షితంగా ఉండండి. ఆందోళన చెందకుండా తదుపరి అప్‌డేట్స్ కోసం ఎదురుచూడండి అని సూడాన్‌లోని భారత ఎంబసీ ట్విటర్ వేదికగా దేశ పౌరులను హెచ్చరించింది. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈ విషయమై సైన్యాధినేత అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు ఇప్పుడు తీవ్రస్థాయికి చేరాయి. ఈ క్రమంలోనే సూడాన్ రాజధాని ఖార్టూమ్ సహా పలు ప్రాంతాల్లో ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఇరు వర్గాలు పరస్పరం కాల్పులు, బాంబు దాడులకు పాల్పడ్డారు. దీంతో పౌరులు భయాందోళనలకు గురై వీధుల నుంచి పరుగులు పెట్టారు. ఇదిలా ఉండగా సూడాన్ అధ్యక్ష భవనం, బుర్హాన్ నివాసం, ఖార్టూమ్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో రానున్న గంటల్లో ఈ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**జమ్మూ,ఏప్రిల్ 15:** దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర దర్శనం కోసం సాగే వార్షిక యాత్ర జులై 1నుంచి మొదలై ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని అధికారులు వెల్ల డించారు. ఏప్రిల్ 17నుంచి యాత్రికులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) మనోజ్‌సిన్హా అధ్య క్షతన రాజ్‌భవన్‌లో జరిగిన శ్రీ అమర్ నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు 44వ సమావేశంలో యాత్ర షెడ్యూల్‌ను నిర్ణయించారు. షెడ్యూల్‌ను ప్రక టించిన సందర్భంగా ఎల్‌జి మాట్లాడుత్తా.. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా యాత్ర సాఫీగా సాగేలా చూస్తామన్నారు.

# జపాన్ ప్రధానిపై బాంబుదాడి యత్నం

## తప్పిన ప్రమాదం, నిందితుడి అరెస్ట్

**టోక్యో, ఏప్రిల్ 15:** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదాకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన పాల్గొన్న ఓ వేదికకు సమీపంలో బాంబు పేలుడు జరిగింది. అధికారులు అప్రమత్తమై ఆయణ్ని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. కిషిదా శనివారం వకయామలో పర్యటించారు. కొద్ది సేపట్లో ప్రధాని ప్రసం గించాల్సి ఉండగా.. వేదికకు సమీపంలో పేలుడు శబ్దం వినిపించింది. దాంతో, ఒక్క సారిగా అంతా ఉలిక్కిపడి అక్కడి నుంచి పరుగులు పెట్టారు. గందరగోళం మధ్య ప్రధానిని భద్రతా సిబ్బంది అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనలో ప్రధానికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. పేలుడు జరగ్గానే ఘటనా స్థలం నుంచి పారిపోతున్న ఓ యువకుడిని భద్రతాసిబ్బంది పట్టుకున్నారు. అందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ యువకుడే ప్రధాని ఉన్న వేదికపైకి స్మోక్ బాంబు విసిరాడని అధికారులు తెలిపారు.



# 44యేళ్లపాటు ఏలిన నేర సామ్రాజ్యం

## 103 కేసులు: 1400 కోట్లఆస్తులు

## 48రోజుల్లోనే కుప్పకూల్చిన యోగి సర్కార్



**లక్నో, ఏప్రిల్ 15:** నేరసామ్రాజ్యంనుంచి చట్టసభలకు ఎన్నికవుతూ అటుప్రజాప్రతినిధిగాను ఇటు మాఫియాడాన్‌గాను ఎదిగిన ఆతిక్ అహ్మద్ సామ్రాజ్యాన్ని ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ కూకటివేళ్లతో పెకలించారు. కేవలం 48 రోజుల్లోనే ఆతిక్ అహ్మద్‌సామ్రాజ్యం భూస్థాపితం అయింది. ఆతిక్‌అహ్మద్ ఆతడి అనుచరులకు చెందిన 1400 కోట్లఆస్తులను జప్తుచేసారు. నేరాలతోనే ఈ ఆస్తులు సంపాదించారని పోలీసులు తెలిపారు. ఈడీ కూడా రంగంలోకి దిగి 100 కోట్లకుపైగా ఆస్తులు, 50 డొల్లకొంపెనల గుట్టును బయటపెట్టింది. ఈ డొల్లకంపెనీలను ఉపయోగించుకుని ఆతిక్ నేరాలుచేసి సంపాదించిన నల్లధనాన్ని వైట్‌గా మార్చుకునేవాడని తేలింది.ఆతిక్ అహ్మద్‌తోపాటు ఆతడి ఇద్దరు కొడుకులు జైలులో ఉండగా మూడో కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఇద్దరు మైనర్‌కుమారులు జువైనల్ హోంలో ఉండగా ఆతడిభార్య షైస్టాపర్వీన్‌పరారీలో ఉంది. ఆతిక్‌సోదరుడు అష్రఫ్‌సైతంజైలు జీవితంలో ఉన్నాడు. 1400 కోట్ల విలువైన ఆతిక్ గ్యాంగ్ ఆస్తులు జప్తుకాగా ఇడికి చెందిన1 5 బృందాలు 108 కోట్ల విలువైన ఆస్తులు బయటపెట్టాయి. ఆతిక్‌పై మనీలాండరింగ్‌కేసులు విచారణ ముమ్మరంచేసాయి. 50కిపైగా డొల్లకంపెనీలు వేరే వ్యక్తులపేరిట నడుస్తున్నప్పటికీ ఆతిక్ ఆతడి గ్యాంగ్ ఆకంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లుచూపించారని ఈడీ గుర్తించింది. ఆతిక్‌ముఖ్య అనుచరులందరికీ ఇడి నోటీసులు జారీచేసింది. 1989నుంచి 2004 వరకూ అలహాబాద్‌వెస్ట్ ఎమ్మెల్యేగాపనిచేసిన ఆతిక్ తర్వాత లోక్‌సభకు వెళ్లాడు. వందకుపైగా కేసులున్నప్పటికీ 2017 ప్రారంభానికి ముందువరకూ ఆతడు బెయిల్‌తెచ్చుకుని బయట తిరిగేవాడు. 1979లో అంటే 44 ఏళ్లక్రితం ఆతడిపై తొలిసారి కేసునమోదయింది. అయితే గత ప్రభుత్వాలు ఆతడిని ఏ ఒక్కకేసులోనూ దోషిగా తేల్చలేకపోయాయి. ఉమేష్‌పాల్ హత్యకేసు సీరియస్‌గా తీసుకున్న యోగి సర్కారు విచారణ వేగవంతంచేసి చర్యలుచేపట్టింది. దీనితో తొలిసారి ఆతిక్‌కు జీవితఖైదు పడింది.

# 43మంది అభ్యర్థులతో కాంగ్రెస్ 3వ జాబితా

**బెంగళూర్, ఏప్రిల్ 15:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 43మంది అభ్యర్థులతో కూడిన మూడవ జాబితాను కాంగ్రెస్ శనివారం విడుదల చేసింది. టికెట్ రాకపోవడంతో బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉపముఖ్యమంత్రి లక్ష్మణ్‌సవాడేకు అథానీ స్థానాన్ని కేటాయించారు. కోలార్ స్థానాన్ని కొత్తూరు జి.మంజునాథ్‌కు కేటా యించారు. కోలార్ నుంచి పోటీ చేయాలనుకున్న సిద్ధరామయ్యకు ఇప్పటికే మైసూర్ జిల్లాలోని వరుణ స్థానాన్ని కేటాయించారు.

# 68.58 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు - 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 15:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 68.58 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.42 లక్షలమందిచనిపోయారు. మరో 39,519 మందిపరిస్థితి విషమించింది. ప్రతి పదిలక్షల జనాభాలో 87,954 మందికి కరోనాసోకుతుంటే 878 మంది చనిపోతున్నారు. రికవరీలపరంగా చూసప్తే 65.83 లక్షలవరకూ ఉన్నాయి. మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ఆరోగ్యసంస్థ ప్రకటించింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.34 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 24.41 కోట్లకపైగా నమోదుకాగా 21.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగారో 27.10 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.59 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,509 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.01 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండామరో 1.42 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,74,359 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 26,940 మంది చని పోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,56,703 మంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవు తున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలు వరించాయి.

# తొలి షెడ్యూల్ పూర్తి

పవన్ కల్యాణ్ తన బ్లాక్‌బస్టర్ గబ్బర్‌సింగ్ దర్శకుడు హరీష్ శంకర్‌తో మరో మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం చేతులు కలిపారు.. ప్రఖ నిర్మాత సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రధాన తారాగణం ఇతర ముఖ్య నటీనటులపై తెరకెక్కించిన కీలక సన్నివేశాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈసినిమా మొదటి షెడ్యూల్ ఈ వారంలో ముగిసింది. ఎని మిది రోజులు పాటు జరిగిన మొదటిషెడ్యూల్‌లో మేకర్స్ పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్‌లక్ష్మణ్ పర్యవేక్షణలో పవన్‌కల్యాణ్ పవన్ కల్యాణ్ వెయ్యి



మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనగా హై ఓల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కిం చారు.. మరియు పలువురు పిల్లలతో వినోదభరితమైన సన్నివేశాలు తెరకెక్కించారు.. అలాగే రొమాంటిక్ సన్నివేశాలను, భారీగా రూపొందిన పోలీసు స్టేషన్ సెట్‌లో మరికొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. నాయిక శ్రీలీల తో పాటు నర్రా శ్రీను, చమ్మక్‌చంద్ర, గిరి, టెంపర్ వంశీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో నిండిన కథతో ఈచిత్రం భారీ స్థాయిలో రూపొందు తోంది.. అశుతోష్ రాజా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు నటిస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఇతర వివరాలు తదుపరి షెడ్యూల్ వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

## 'రామబాణం' ఆస్థాయిలో పెద్ద విజయం సాధిస్తుంది: గోపీచంద్

గోపీచంద్ హీరోగా చేస్తున్న చిత్రం రామబాణం.. ప్రమోషన్స్ జోరు పెంచారు.. శ్రీవాస్ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తోంది.. ఇప్పటికే ఈసినిమా ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ నెలకొల్పింది.. ఈసినిమా ఫస్ట్ సింగిల్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. కర్నూలులో గ్రాండ్‌గా జరిగిన ఈవెంట్‌లో సెకండ్ సింగిల్ పాటను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. మిక్కీ జే మేయర్ అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఈ పాటలో




గోపీచంద్, ఖుష్బూ, జగపతిబాబు, డింపుల్ హయత్ అందరూ సంప్రదాయదుస్తుల్లో ఆకట్టుకు న్నారు.. ఈసందర్భంగా హీరో గోపీచంద్ మాట్లాడారు.. నిర్మాత విశ్వప్రసాద్‌గారితో తనకు తొలి చిత్రమన్నారు. ఆయనకు విజయాలు వస్తున్నాయన్నారు.. ఇలాగే మంచి సినిమాలు చేస్తూ ఇంకా చాలా పెద్ద నిర్మాత అవ్వాలని ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలనకుంటున్నట్టు తెలిపారు. లక్ష్యం, లౌక్యం వంటి విజయవంతమైన చిత్రాలు చేశానని, ఈ చిత్రం కూడ ఆస్థాయలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. సినిమాను చాలా బాగా తీశారన్నారు. ప్రేక్షకుల ఆశీర్వాదం తప్పక ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో టీజీ వెంకటేష్, దర్శకుడు శ్రీవాస్, డింపుల్ హయతి, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రానికి కూచిభొట్ల వివేక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## 'నారాయణ అండ్ కో' నుంచి పాట

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. చిన్న పాపిరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.తాజాగా శనివారం ఈచిత్రం మ్యూజిక్ జర్నీని స్టార్ట్ చేశారు. ఈచిత్రం నుంచి దండక డన్ డన్ అనే పాటను విడుదల చేశారు. ఫుల్



పైసా వసూల్ సాంగ్ ఇది. నాగవంశీ ఈ పాటను క్యాచిఫుల్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ ఈ పాటను ఫుల్ ఎనర్జిటిక్‌గా ఆలపించారు. పూర్ణచారి లిరిక్స్ అందించారు. ఈ పాట కొరియోగ్రఫీ చాలా డిఫరెంట్‌గా ఉంది.. లాటరీ తగిలిన ఆనందలో నారాయణ అండ్ కో కింగ్స్‌లా ఫీలవుతూ రాజుల వస్త్రధారణలో హంగామా చేయటం ఆకట్టుకుంది.. ఈ పాటలో సుధాకర్ కోమాకులతోపాటు దేవి ప్రసాద్, ఆమని దాదాపు నారాయణ అండన కో అంతా సందడి



## మరో అరుదైన ఘనత

ప్రతిష్టాత్మక ఐఎండిబి ప్రముఖ భారతీయ సెలబ్రిటీల జాబితాలో ప్రముఖ నటి రష్మిక మందన్న చేరింది.. ఆమె 3వ స్థానంలో నిలిచింది. మంచి నటన, ప్రతిభ క్రేజ్‌తో ఈ వారం ఐఎండిబి పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ ఫీచర్ల జాబితాలో చేరినందుకు రష్మిక మందన్న అభిమానులు సంతోషంలో మునిగితేలుతున్నారు. కాగా ఇటీవల ఆమె తన పుట్టిరోజును జరుపుకున్న సంగతి తెలిసిందే.. కాగా ఇంటర్నెట్‌లో ఎక్కువగా మాట్లాడుకునే సెలబ్రిటీల్లో ఆమె ఒకరు. ఈసందర్భంగా ఐఎండిబి ట్వీట్ చేసింది.. 'గతవారం అభిమానులు ఆమె పుట్టినరోజును జరుపుకున్నారు. పుష్ప 2 టీజర్ విడుదలతో ఐయామ్ రష్మిక ఐఎండిబి పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ ఫీచర్‌లో3వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం ఆమె తెలుగు , తమిళ ద్విభాషా చిత్రం 'రెయిన్'లో నటిస్తోంది.. ఈచిత్రానికి శాంతరూలన్ దర్శకత్వం వహిస్తున్నారు.. అంతేకాకుం డా త్వరలో వెంకీ కుడుముల , నితిన్ తదుపరి చిత్రంలో,అల్లు అర్జున్ పుష్ప2 సెట్స్‌లోకి చేర నున్నారు.. హిందీలో ఆమె రణబీర్ కపూర్‌తో చేస్తున్న యానిమల్ విడుదలకు రెడీ అవుతోంది.

## మోహన్‌లాల్ కొత్త చిత్రం లుక్

కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ కొత్త చిత్రం 'మలైకొట్టై వలిబన్' ప్రకటన వచ్చినప్పటి నుంచి అందరూ సినిమా గురించి ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. అందుకు బ్రిలియంట్ డైరెక్టర్ లీజో జోస్ పెల్లిసరీ ఈచిత్ర దర్శకుడు రావటం మరో కార ణం.. విషు పర్వదినానా టీం చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. ఒక యాక్షన్ సీక్వెన్స్‌లో మోహన్‌లాల్ ఇంటెన్స్‌లుక్‌ను ఫస్ట్‌లుక్‌గా విడుదల చేశారు. ఈ సీన్ తెరపై చూస్తున్నపుడు ఎంత ఉత్కంఠగా ఉండనుందో ఈ ఫస్ట్‌లుక్



చూస్తే తెలుస్తోంది... జానీ మేరీ క్రియేషన్స్, సెంచరీ ఫిల్మ్స్, మాక్స్ ల్యాబ్ బ్యానర్లపై బేబీ జాన్, కొచుమొన్, అనూప్ నిర్మాతలుగా సంయుక్తంగా ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నా రు. జనవరి 18న రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ప్రారంభమైన షూటింగ్ అక్కడే కొనసాగుతోంది. ఎన్నో అంచనా లున్న ఈచిత్రం గురించి ప్రేక్షకులు చాలా ఎగ్జయిటింగ్‌తో ఉన్నారు. హైబడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రం మలయాళంతోపాటు ఇతర ప్రముఖ భాషలన్నింటిలో విడుదల కానుంది.. మధు నీలకం దన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.. ప్రశాంత్ పిళ్లై సంగీతం అందిస్తున్నారు.

## వెట్రిమారన్ నుంచి మరో కల్ట్ మూవీ

వెట్రిమారన్ తమిళ చిత్ర పరిశ్రమలో ప్రముఖ దర్శకుడు, తెలుగులో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ దర్శకుడి విడుతలై సినిమా తెలుగులో విడుదల పార్ట్ 1 తొలిసారి విడుదలై అన్ని చోట్లా మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.. విడుదల పార్ట్ 1 పేరుతో తెరకెక్కిన ఈచిత్రం తాజాగా థియేటర్లలో విడుదలైంది.. ఈచిత్రం ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు




అందుకుంది.. వెట్రిమారన్ ఈ రా స్టోరీని అద్భుతమైన సన్నివేశాలతో తెరకెక్కించారు.. యాక్షన్ సీన్స్ రియలిస్టిక్‌గా ఉన్నాయి. రైలు ప్రమాదసన్నివేశం మొత్తం సినిమాకే హైలెట్‌గా నిలిచింది.. ప్రతి పాత్ర వెనుక ఆయన కృషి తెరపై కన్పించింది.. ఈసినిమాలో సమాజాన్ని ప్రశ్నించే సామా జిక సందేశం మరియు సాధారణ ప్రజలు వ్యవస్థ యొక్క మరోవైపు కూడ చూసేలా చేస్తుంది.. సూరి, విజయ్ సేతుపతి భవానీ శ్రీల నటన కూడ ప్రేక్షకులను ఆశ్చర్య పరిచింది.. వెట్రిమారన్ తెరకెక్కించిన ఈథ్రిల్లర్ మూవీ తప్పక చూడాల్సిందిగా ఉంది.. త్వరలో స్ట్రెయిట్ తెలుగు సినిమాకు దర్శకత్వం వహించే ఆలోచనలో ఆయన ఉన్నాను. ఆర్ ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ , గ్రాస్ రూల్ ఫిల్మ్ కంపెనీ బ్యానర్లపై ఎల్రెడ్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. . ఈచిత్రానికి ఆర్ వేల్‌రాజ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తారు. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు.. గీతా ఫిల్మ్


## 'ఏజెంట్' హై ఆక్టేన్ రోలర్ కోస్టర్ రైడ్: హీరో అఖిల్ అక్కినేని

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని , స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు ఏజెంట్ .. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రమోషన్స్ జోరుపెంచారు. ట్రైలర్ ఈనెల 18న విడుదల అవుతుందని మేకర్స్ తెలిపారు. కాకినాడలో భారీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ప్లాన్‌చేస్తున్నారు. ఈసంరద్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అఖిల్ మాట్లాడుతూ, ఏజెంట్ మోస్ట్ మెమరబుల్ జర్నీ అన్నారు. మెంట్‌గా, ఫిజిక ల్‌గా నా జీవితాన్ని మార్చిన చిత్రమన్నారు. నేను మిమ్మల్ని ఇబ్బంది పెడతాను.. మీరు పడాలి..



అని సురేందర్‌రెడ్డిగారు నాకు మొదటి నుంచే చెప్పారన్నారు. ఆరోజే ఆయనకు మాటిచ్చానని అన్నారు. ఆ ప్రామిస్‌తో సినిమా పూర్తిచేశామన్నారు. ఇవాళ నేను కొత్తగా కన్పిస్తున్నానంటే కారణం సురేందర్‌రెడ్డి గారే అన్నారు.. ఏజెంట్ జర్నీ చాలా సంతృప్తి నిచ్చిందన్నారు.. అంతేకాదు మానసి కంగా బలాన్ని ఇచ్చిందన్నారు.. ఈ జర్నీలో చాలా మంది భాగమయ్యారని అన్నారు.. సాక్షి చాలా గొప్పగా చేసిందన్నారు ఈసినిమాతో ఆమెకు మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు.. మమ్ముట్టిగారు నాకు స్ఫూర్తి అన్నారు.. ఆయనతో స్క్రీన్ పంచుకోవటం చాలా గౌరవంగా ఫీలవుతున్నానని అన్నా రు. ఈచిత్రానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారన్నారు.. ఇలాంటి సినిమాను అనిల్‌గారు లాంటి నిర్మా తలే చేయగలుగుతారని, ఏజెంట్‌తో ప్రేక్షకులకు బ్లాక్‌బస్టర్ మూవీ ఇస్తున్నామని ఆయన మొదటి రోజు నుంచే చెప్పారన్నారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, అనిల్ సుంకర, సాక్షి వైద్య, డినో మోరియా, రసూల్ ఎల్లోర్ తదితరులు మాట్లాడారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మల యాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపా రెడ్డి సహనిర్మాతలు .

## 'సైంధవ్'లో మనోజ్ఞగా శ్రద్ధా శ్రీనాథ్



విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్ మూవీ సైంధవ్... ప్రస్తుతం వైజాగ్‌లో చిత్రీకరణ జరుపు కుంటోంది. టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం హైదరాబాద్ లో తొలి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. చిన్న విరామం తర్వాత ప్రధాన తారాగణంతో రెండో షెడ్యూల్ వైజాగ్‌లో జరుగుతోంది. ఈచిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది. శనివారం ఆమె పాత్రను మనోజ్ఞగా పరిచయంచేశారు.. పోస్టరలో ఏదో లోతుగా ఆలోచిస్తున్నట్టు చాలా సీరి యస్‌గా కన్పిస్తోంది.. చేతిలో లంచ్ బాక్స్‌తో కారులో కూర్చొని ఉంది.. కానీ ఆమె దృష్టి మరెక్కడో ఉంది.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి పరిచయం అవుతున్నారు. ఇతర నటీనటులను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

## 'ఊహాలో తేలాల' ఆల్బమ్ సాంగ్

అభయ్ ప్రొడక్షన్స్‌లో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందిన ఊహాలో తేలాల..ఆల్బమ్ సాంగ్ ఆవిష్కరణ తాజాగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.. ధనుంజయ్ ఆధ్వర్యంలో రూపొందిన ఈఆల్బమ్ సాంగ్‌ను సంగీత దర్శకులు కోటి, ఆర్పీ పట్నాయక్ కలిసి ఆవిష్కరించారు. ఈ సాంగ్ లాంచ్ వేడుకకు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సిఇఒ రమణస్వామి నాయుడు,



రచయిత లక్ష్మీభూపాల, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, సుబ్బారావు వంటి వారు హాజరయ్యారు.. ఈసందర్భంగా అభయ్ ప్రొడక్షన్స్ అధినేత ధనుంజయ్ మాట్లాడారు.. ఈ ఆల్బమ్‌లోని పాటలు మనసుకు హత్తుకునేలా చిత్రీకరించటం జరిగిందన్నారు. మా డైరెక్టర్ ఫణి గణేష్ అద్భుతంగా ఈ పాటను చిత్రీకరించారనానరు. ప్రముఖ నేపథ్య గాయకులు కారుణ్య, చిన్మయి, యాసిన్ నజీర్ వంటి ప్లేబ్యాక్ సింగర్స్ ఆలపించిన ఆల్బమ్ అన్నారు. అలాగే ఇందులో నటించిన వారు కూడ జీవం పోశారన్నారు. వారందరినీ మీ ముందుకు తీసుకొస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.



న్యూఈవెంట్ పిక్: తాజాగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నిఖిల్

# భావనపాడు పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్రలో అభివృద్ధి వెలుగులు

## -19న సిఎం జగన్ చేతుల మీదుగా నిర్మాణ పనులు ప్రారంభం

## -ఎంపీ విజయసాయిరెడ్డి



శ్రీకాకుళం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా భావనపాడు సాగర తీరాన చేపట్టనున్న పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానుందని, అభివృద్ధి వెలుగుల మరింతగా విరజిమ్ముతాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. పోర్టు నిర్మాణంతో భావనపాడు పోర్టు ఐదు రాష్ట్రాల ఎగుమతులు దిగుమతులకు కేంద్రం కానుందని అన్నారు. తొలిదశలో రూ.4361.91 కోట్ల వ్యయంతో నాలుగు బెర్తులు నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో 23.5 మిలియన్ టన్నుల సామర్థ్యం అందుబాటులోకి రానుండగా మలిదశలో 83.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో పోర్టు పూర్తిస్థాయిలో సేవలందించనుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 19న నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు.

### దేశ అత్యుత్తమ పంటల బీమా పథకంగా డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా:

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని దేశంలో అత్యుత్తమ పంటల బీమా పథకంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈక్రాప్ ప్రామాణికంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద యూనివర్సల్ కవరేజ్‌కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన తెలిపారు. నోటిఫైడ్ పంటలకు 100 శాతం బీమా, పంట బీమాలో పూర్తి అంకితభావంతో జగన్ ప్రభుత్వం సేవలందిస్తుందని అన్నారు. ఏపీ స్ఫూర్తితో జాతీయ స్థాయిలో ఫసల్ బీమాలో మార్పులు చేసినట్లు కేంద్రం వెల్లడించిందని అన్నారు. ఇన్నోవేషన్ కేటగిరిలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందించినట్లు తెలిపారు.

### గుంటూరు మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి:

గుంటూరు మిర్చికి అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని మిర్చి అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ఈ మేరకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కోరుతున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. గుంటూరు మిర్చిలో బ్యాడిగి, తేజ, సన్నం రకాలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో రైతుల ఆదాయం 20శాతం పెరిగిందని అన్నారు. ప్రత్యేక బోర్డు ఏర్పాటు ద్వారా గుంటూరు మిర్చి అభివృద్ధి, ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

### వడగాలులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

దేశంలో వివిధ ప్రాంతాల్లో వడగాలులు ఇప్పటికే ప్రభావం చూపుతున్నాయని, ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి కోరారు. వడదెబ్బ తగలకుండా డాక్టర్లు సూచించిన జాగ్రత్తలు పాటించాలని ప్రత్యేకించి చిన్నారులు, వయోవృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

# సనపల కుటుంబానికి పిరియా దంపతులు పరామర్శ



సోంపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన ప్రముఖ న్యాయవాది సనపల రామారావు కుటుంబ సభ్యులను జెడ్పీ చైర్‌పర్సన్‌పిరియా విజయ సాయిరాజ్‌తో పాటు ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ సంబంధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మేరకు శనివారం పలాసపురం పంచాయతీ లక్కవరం స్వగ్రామంలో న్యాయవాది సనపల రామారావు (58) క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ విశాఖపట్నంలో ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో సంబంధిత కుటుంబ సభ్యులకు జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు పరామర్శించారు. సోంపేట పట్టణంలో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ న్యాయ సేవలు అందిస్తూ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన మన మధ్య లేకపోవడం సమాజానికి ఎంతో లోటని జడ్పీ చైర్‌పర్సన్ విజయసాయిరాజ్ కన్నీటి పర్యంతమయ్యారు. పరామర్శ కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ రమణ, గ్రామపెద్దలు, సనపల శ్రీరామ్మూర్తితో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# సీఎం పర్యటనకు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాట్లు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలో మూలపేటలో నిర్మాణం కానున్న పోర్టుకి ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో సమగ్ర ఏర్పాట్లులో భాగంగా మూలపేట, నౌపడ గ్రామాల్లో సభ ప్రదేశాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి తెలిపారు. ఈ మేరకు మూలపేట, నౌపడ గ్రామాల్లో ఆమె పర్యటించి సభా స్థలాలను ఆమె పరిశీలించారు. ప్రత్యేక మెడికల్ క్యాంపులలో మెడికల్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించినట్లు తెలిపారు. లక్షల్లో వచ్చే జనాలకు ఎండ తీవ్రత ఉంటుంది కనుక ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మాస్కులు మందులు అన్ని మెడికల్ క్యాంపులో ఉండాలని ఆదేశించారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిఎం పర్యటనలో ఎవరికి వైద్య ఇబ్బందులు కలగకుండా సిద్ధంగా ఉండాలన్నారు. మందుల స్టోర్, డెలివరీ గది, కాన్పుల గది పరిశీలించి పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రదేశాలను పరిశీలించడానికి డిఎం అండ్‌హెచ్ఓ వెళ్లినా స్థానిక వైద్యాధికారిణిలు వెళ్లకపోవడంతో డిఎంఅండ్‌హెచ్ఓ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారిణులు పరిమళ, నందిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంతబొమ్మాళి, మేఘవరంలో ఉపాధిపనులు ప్రారంభం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త


సంతబొమ్మాళి పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, ఉపసర్పంచ్ అట్టాడ ఇందుమతి రమణ చేతుల మీదుగా ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం తొందరగా పనుల్లోకి వచ్చి పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ వాసునాయుడు టెక్నికల్ అసిస్టెంట్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ కింజరాపు కృష్ణమూర్తి, వాదాల దుర్గారావు, మేట్లు, వేతనదారులు పాల్గొన్నారు. అలాగే మేఘవరం పంచాయతీలో కూడా ఉపాధి పనులు జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్‌రెడ్డిల లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపెద్దలు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మా నమ్మకం నువ్వే జగనన్న

హిరమండలం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

శనివారం మండల కేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీలోని చిన్న కోరాడవీధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం వాలంటీర్లుతో కలిసి వైసీపీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సిఎం జగన్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పాలనను ఓటర్లకు వివరించారు. ఓటర్లుచే జైజగన్, జై రెడ్డిశాంతి అని హోరెత్తించారు. సిఎం స్టిక్కర్‌ను ఇంటింటికి, సెల్‌ఫోన్‌కి అంటించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ రెడ్డిశాంతిని పాతపట్నం ఎమ్మెల్యేగా సిఎం జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జగనన్న సచివాలయ కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, సచివాలయ కన్వీనర్ బూర శ్రీనివాస్, గొర్లె సురేష్, టి.తవుడు, పి.శంకర్, వి.గణేష్, గ్రామ వాలంటీర్లు, టి.రమేష్, ఎ.శంకర్, యమున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనిని ఒక్కపూటకు కుదించాలంటూ ఎంపీడీఓకు వినతి



కొత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

దూరాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధిహామీ పనిని ఒక్క పూటకు కుదించాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావని దృష్టికి శనివారం తీసుకెళ్లారు. గూనభద్ర గ్రామపంచాయతీ పరిధిలోని కంఠమానుగూడలో జరుగుతున్న ఉపాధిహామీ పనులకు గూనభద్ర గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు పనులకు వెళ్లడానికి దూరం అవుతుందని ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా కూలీలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇదే విషయమై అంపిలి ప్రశాంత్‌కుమార్ జిల్లా నీటియాజమాన్య సంస్థ కార్యాలయ అధకారులకు మరియు కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావనికి జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జరుగుతున్న డిసిసి సమావేశంలో కలిసి ఆమెకు వినతిపత్రాన్ని అందజేసినట్లు స్థానిక విలేకర్లకు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అగ్నిప్రమాదాలపై అవగాహన

కోటబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ స్థానిక అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు శనివారం మండలంలోని కొత్తపేట కూడలిలో ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. కేంద్రం అధికారి ఎన్.బుచ్చోడు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో గృహములు, పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం డెమో నిర్వహించారు. ఎత్తయిన భవనాల్లో ప్రమాదాలు ఏర్పడితే నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు.

# మేడేను విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

విశాఖపట్నంలో నిర్వహించనున్న మేడే వేడుకలను పెద్దఎత్తున శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని టిఎన్‌టియుసి వైజాగ్ జోన్ 1 రాష్ట్ర కార్యదర్శి లెనిన్ కోరారు. ఈ మేరకు శనివారం శ్రీకాకుళంలోని 80 అడుగుల రహదారి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణరావు, ప్రధాన కార్యదర్శి కోల శ్రీనివాస్‌దేవులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గుంటముక్కల రఘురామరాజు ఆదేశాలు, అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు మేడే వేడుకలు టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు జి.నర్సింగరావు పాల్గొని ప్రసంగించారు. శిమ్మ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు

# పొంచి ఉన్న ప్రమాదం... రహదారిపై ఏర్పడిన గొయ్యి



సంతబొమ్మాళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

సంతబొమ్మాళి-వడ్డితాండ్ర ప్రధాన రహదారిపై పాలేశ్వరస్వామి ఆలయం సమీపంలో ప్రధాన రహదారిపై పెద్ద గొయ్యి ఏర్పడింది. దీనితో రహదారి వెంబడి వెళ్లే వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని చెప్పక తప్పదు. నిత్యం ఈ రహదారి వెంబడి బస్సులు, లారీలు, ఆటోలు తిరుగుతుంటాయి. ఎవరైనా అదమర్చి వాహనాలు నడిపితే గోతిలో పడాల్సిందే. ఇటీవల గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం గ్యాస్ పైప్‌లైన్ కోసం కాలువలు తవ్వి వేశారు. ఈ పైప్‌లైన్ కోసం ప్రధాన రహదారులు రోడ్లు తవ్వకుండా అండర్ గ్రౌండ్‌లో తవ్వినచోట రహదారి కుంగిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. ప్రస్తుతం దీనిపై చెట్టుకొమ్మలు వేసి ప్రమాదం జరగకుండా కొంత మంది యువకులు తాత్కాలిక చర్యలు చేపట్టారు. అతి భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదరిపై ప్రమాదం జరగకుండా ఏర్పడిన గుంతను పూడ్చివేసి చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

# రేపటి ప్రయోజనం సేవా సంస్థకు గౌతమ బుద్ధ అవార్డు



ఆమదాలవలస, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం లొద్దల కాగితాపల్లికి చెందిన రేపటి ప్రయోజనం సేవా సంస్థకు ఫిలంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ ఫెలోషిప్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా గౌతమ్ బుద్ధ అవార్డును విజయవాడ, కన్వెన్షన్ సెంటర్ హోటల్ ఐలాపురంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ భాన్న భార్గవ (బాలు) అతిమహారధుల చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం బాలు మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని, దాతల సహకారాలతో సహాయం చేస్తున్నానని, అందరూ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించడంతో ముందుకు వెళ్తున్నానని అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రేపటి ప్రయోజనం సేవా సంస్థకు, బాలుకు అభినందనలు తెలిపారు.

# బంకు సేవలను వినియోగించుకోవాలి



వీరఘట్టం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

డీసిఎంఎస్ ఆధ్వర్యంలో అరసవిల్లిలో సూర్యదేవ హెచ్‌పి సర్వీస్ సెంటర్ పేరిట ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసారం అమ్మకాలు చేపట్టి, వినియోగదారుల నమ్మకాన్ని వమ్ము చేయని రీతిలో ఈ సర్వీస్ సెంటర్‌ను నడపాలని సూచించారు. డిసిఎంఎస్ చైర్మన్ చల్లా సుగుణ దేవరాజ్, డీసీఎంఎస్ సహకార అధికారి శీలం సుబ్బారావు, బిజినెస్ మేనేజర్ పొందర లక్ష్మణరావు, మేనేజర్ మార్పు జగ్గునాయుడు, సహకార శాఖ ప్రతినిధులు, జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ప్రతినిధులు, సివిల్ సప్లయ్ సిబ్బందితో సహా పలువురు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# విజేత స్కూల్‌లో నవోదయ గ్రాండ్ టెస్ట్ విజయవంతం



మందస, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలో హరిపురం గ్రామంలో ప్రసిద్ధి చెందిన విజేత స్కూల్‌లో జవహర్ నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ విజయవంతంగా జరిగిందని మండల విద్యాశాఖ అధికారి మఠ్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. లక్ష్మణరావు మాట్లాడుతూ సుమారు 8 మండలాల్లో 270 మంది విద్యార్థులు మోడల్ గ్రాండ్ టెస్ట్‌లో పాల్గొనడం విజేత స్కూల్‌కి దక్కిందని లక్ష్మణరావు తెలిపారు. లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మోడల్ గ్రాండ్ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలైన విద్యార్థులకు ప్రైజ్‌మనీ మరియు షీల్డ్‌లను అందజేశారు. ప్రతి సంవత్సరం విజేత స్కూల్ నుంచి సుమారు 8 మంది విద్యార్థుల నుంచి పది మంది విద్యార్థుల వరకు జవహర్ నవోదయ విద్యాలయ వెన్నులవలసకు ఎంపిక అవుతున్నారని విజేత స్కూల్ కరస్పాండెంట్ మాధవరావు తెలిపారు. మాధవరావుకు పాఠశాల తల్లిదండ్రులు పూలమాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మహాసింగి గ్రామంలో స్థానిక వైకాపా నేతలు కర్లెమ్మ సర్పంచ్‌లు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్పతనాన్ని కొనియాడారు. అంత కంటే ముందు ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతులను గుర్తు చేసుకుంటూ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావు నాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి గండివలస ఆనందరావు లోతుగడ్డె తిరుపతిరావు, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, గుడబండి సింహాచలం, పసుపురెడ్డి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కణితి సేవలు మరవలేనివి



పలాస, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

శ్రీకాకుళంజిల్లా రాజకీయ కురువృద్ధులు, రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుని సుదీర్ఘకాలం రాజకీయ ప్రస్థానం కొనసాగించిన మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాధం అకాల మరణానికి చింతిస్తూ పార్టీ నాయకులతో కలిసి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ డాక్టర్ విశ్వనాధం ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సేవలు, సామాజిక కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు అందించారని, నేటికి కూడా రూపాయి తీసుకోకుండా ఫ్రీగా వైద్యం అందస్తున్న గొప్ప వ్యక్తి మన డాక్టర్ విశ్వనాధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్సీ నర్తురామారావు, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, మహిళా అధ్యక్షురాలు బోర చంద్రకళ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ జెడ్పీ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస్, పలాస మండలం అధ్యక్షులు పైల చిట్టి, ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, యువజన నాయకులు ఎంఎన్‌మూర్తి, సర్పంచ్‌లు సంఘ అధ్యక్షులు దువ్వాడ రవి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ మాధవరావు, బల్ల శ్రీనివాస్, బమ్మిడి సంతోష్, తూముల శ్రీనివాస్, గూన మన్మధరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# కోటదుర్గ ఆలయ కార్యనిర్వహణాధికారిగా మురళీకృష్ణ



పాలకొండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఉత్కళాంధ్ర ఆరాధ్యదైవం, శ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారిగా బివిఎస్ఎస్ మురళీకృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. గ్రేడ్ 2 కార్యనిర్వహణాధికారిగా నియమిస్తూ ఈయనకు పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ డివిజన్‌కు దేవాదాయశాఖకు ఉత్తర్వులు అందించింది. ఇప్పటివరకు ఇక్కడ కార్యనిర్వహణాధికారిగా రాధాక్రిష్ణ విధులు నిర్వహించారు.

# ఎట్టకేలకు పాలకొండ-రాజాం రోడ్డుకు మోక్షం



పాలకొండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

గత కొన్నేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్న పాలకొండ-రాజాం రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. శనివారం పాలకొండ, రాజాం ఎంఎల్ఎలు విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌లు పాలకొండ నుండి సంకిలి వరకు దాదాపు 3 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్వహణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాలకొండ పట్టణంలో కార్గిల్ పాయింట్‌లో ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు మాట్లాడుతూ ఎన్నాళ్లనుండో ప్రయాణికులు రాజాం వైపు వెళ్లే రహదారితో నానా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, ఈ కోవలో నిధులు మంజూరైనట్టు వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ రహదారి పనులు పూర్తయితే ప్రయాణ కష్టాలు నెరవేరుతాయన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం ఎల్లప్పుడు చిత్తశుద్దితో వుందన్నారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంబరాల కోసం వచ్చి శవమయ్యాడు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ప్రతి దశాబ్దానికి ఒకసారి తన గ్రామంలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగే గ్రామదేవత స్వేచ్ఛావతి సంబరాలను చూద్దామని వచ్చిన యువకుడు శవమై పోయాడు. ఈదుపురం, బెల్లుపడ జంక్షన్ వాటర్‌ప్లాంట్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో బెల్లుపడకు చెందిన యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే బెల్లుపడ అనపానవీధికి చెందిన తిప్పన బైరయ్య (33) అనే యువకుడు నెల్లూరులో వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామదేవత స్వేచ్ఛావతి సంబరాల నిమిత్తం నాలుగు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. సంబరాలకు బంధువులను పిలుపు చేసేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరి ఈదుపురంలో ఉన్న బంధువులకు సమాచారమిచ్చి తిరిగి వస్తుండగా జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా పలాస నుంచి బరంపురం వైపు వెళ్తున్న ఏలూరుకు చెందిన కారు ఢీకొంది. దీంతో బైరయ్య తుళ్లిపడి రోడ్డుపై పడడంతో తలపై బలమైన రక్తగాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. మృతదేహాన్ని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి తిప్పన మోహనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ ఎలిశెట్టి లక్ష్మణకుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు.

# ఘనంగా సాయి విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

లొద్దపుట్టి సాయి విద్యానికేతన్ 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ పి.చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భూపతి, ఇన్‌చార్జ్ కె.హేమలత, భవానీ, సంతోష్, చాందిని, సౌందర్య, గీత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వీరులకు నివాళులు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఎఎస్‌పేట అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక అమరవీరులకు నివాళులు అర్పించారు. బెల్లుపడ కాలనీ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శించారు. జ్ఞానభారతి విద్యార్థులతో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి ప్రశాంత్‌కుమార్, సూర్యారావు, కామరాజు, కాశీనాథ్, ప్రసాద్, భీమారావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# లొద్దపుట్టి విద్యార్థులకు యునిసెఫ్ ప్రశంసాపత్రాలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యునిసెఫ్ ప్రసంశా పత్రాలను అందజేశారు. భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలు సింగంశెట్టి వాహిని 25 మంది విద్యార్థులకు ప్రాజెక్టులు రూపొందించి వెబ్‌సైట్‌లో ఉంచారు. వీరికి ప్రశంసాపత్రాలను హెచ్‌ఎం తిరుమలరావు, విద్యాకమిటీ చైర్మన్‌తాడి ఊర్వశి తదితరులు అందజేశారు.

# స్వేచ్ఛావతి సంబరాల ఆడియో సీడీ ఆవిష్కరణ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల నేపథ్యంలో వెంకటేశ్వర క్రియేషన్స్ జాతరో జాతర అడియో సీడీని ఆవిష్కరించారు. సీఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావులు ఆలయ ఆవరణలో సీడీ ఆవిష్కరించారు. వెంకటేశ్వరపట్నాయక్, చిన్నా గురుస్వామి ఈ సీడీని రూపొందించారు. నీలాపు మనీష, కొత్త లావణ్య గాత్రం, హేమంత్‌కుమార్ బాడిత్య, నిత్యానంద బాడిత్య, చిన్నా, మోహన్‌లు నేపథ్య సంగీతం అందించారు.

# వార్డు సభ్యుడు రమేష్ మృతి

బూర్జ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని ఎపిపేట పంచాయతీ పరిధిలో ఉన్న కెకె.రాజపురం వార్డు సభ్యుడు బొందల అప్పలనరసయ్య (రమేష్) (31) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన ప్రస్తుతం బూర్జ హెచ్‌పి గ్యాస్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వివాహం కాలేదు. ఆయనకు తండ్రి బొందల సంజీవరావు, తల్లి రమణమ్మ, ఇద్దరు అన్నదమ్ములు, వదినలు ఉన్నారు. వీరంతా బోరున విలపిస్తున్నారు. అందరితో కలిసిమెలిసి ఆనందంగా గడిపిన రమేష్ మరణించడంతో కెకెరాజపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



**శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుఉ మాజీ ఉపముఖ్యమంత్రి శాసన సభ్యులు నరసన్న పేట ధర్మాన కృష్ణ గంగాధర్ పేట గ్రమం జలమురు మండలంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని సాల్వతో సత్కరించి పూల బొకే అందజేసిన శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణి కుమార్**

# ఢిల్లీకేపిటల్స్‌కు వరుసగా ఐదో ఓటమి



## 23పరుగుల తేడాతో ఆర్సీబీ గెలుపు

**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ పరాజయం చవిచూసింది బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలోశనివారం జరిగిన మ్యాచ్‌లో23 పరుగుల తేడాతో ఆర్సీబీ జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 174 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీ కేపిటల్స్ 151/9కే పరిమితం అయింది. సీజన్‌లోబోణీ కొట్టని ఢిల్లీటీమ్ పాయింట్లపట్టికలో చివరకే పరిమితం అయింది. నాలుగోమ్యాచ్‌ఆడిన ఆర్సీబీ వరుసగా రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపు దిశగా వచ్చింది.

ఢిల్లీ కేపిటల్స్‌కు మొదటినుంచి వరుస షాకులు వచ్చాయి. ఓపెనర్ పృథ్వీషా తర్వాత వచ్చిన మిచెల్‌మార్ష్ యశ్‌ధూల్; అభిషేక్‌పోరెల్‌లు పూర్తిగా నిరాశపరిచారు. కెప్టెన్ డేవిడ్ వార్నర్ 19 పరుగులుచేసాడు. మనీష్‌పాండే 50 పరుగులు చేసి మిడిల్ ఓవర్లలో నిలకడగా ఆడాడు. కానీ బంతులు, పరుగులమధ్య అంతరంపెరిగిపోవడంతో ఆతడు ఒత్తిడికి గురయి టీమ్‌స్కోరు 98 పరుగులవద్ద ఏడో వికెట్‌గా క్రీజును వీడాడు. అలాగే అక్షర్‌పటేల్ 21, లలిత్‌యాదవ్‌నాలుగు, అమాన్‌ఖాన్ 18కూడా ఒత్తిడిని అధిగమించలేకపోయారు. చివరిలో అన్రిచ్‌నోకియా 23 నాటౌట్‌గా 4 బౌండరీలు కొట్టి ఢిల్లీటీమ్ ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఆర్సీబీ బౌలర్లలో విజయ్‌కుమార్‌మూడు మహ్మద్‌సిరాజ్‌రెండు పార్నెల్ హషరంగా హర్షల్‌పటేల్ ఒక్కోవికెట్‌తీసారు. తొలుతటాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన రాయల్‌ఛాలెంజర్స్ జట్టు ఆరువికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లి 50 పరుగులుచేసాడు. కెప్టెన్ డుప్లెసిస్ 22 పరుగులు చేసాడు. గ్లెన్ మాక్స్‌వెల్ 24 పరుగులుచేయగా మహిపాల్ లూమర్ 26పరుగులుచేసాడు.క్రీజులోఉన్నంతసేపు దూకుడుగా ఆడారు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ బౌలర్లలో కుల్దీప్ మార్ష్ రెండేసి వికెట్లు, అక్షర్ లలిత్‌యాదవ్‌చెరొక వికెట్‌తీసారు.



# డీకే.. కామెంట్రీ చెప్పుకోపో!

## డకౌట్‌పై దినేశ్ కార్తీక్ ఫ్యాన్స్ ఫైర్

**బెంగళూరు:** ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ గత ఏడాది ఐపిఎల్‌లో చెలరేగిపోయాడు. ఆర్సీబీని అనేకసార్లు విజయ తీరాలకు చేర్చిన క్రికెటర్‌గాను బెస్ట్ ఫినిషర్‌గాను పేరు తెచ్చుకున్నాడు. ఐపిఎల్ గతసీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 330 పరుగులుసాధించిన డీకే జాతీయ జట్టులోకి వచ్చాడు. ప్రపంచ కప్‌వంటి ఐసిసి టోర్నీల్లో ఆడే ఛాన్స్ రాబట్టాడు. ఇదేక్రమంలో ఐపిఎల్ 2023లో గత ఎడిషన్ మాదిరిగానే మెరుస్తాడని అందరూ ఊహించారు. అయితే అందుకు విరుద్ధంగా పూర్తిగా నిరాశపరిచాడు. దినేశ్‌కార్తీక్ ఇప్పటివరకూ ఈసీజన్‌లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడిన డీకే మొత్తంచేసిన పరుగులు పదిమాత్రమే. ఢిల్లీకేపిటల్స్‌తో మ్యాచ్‌లో మరోసారి డకౌట్ అయ్యాడు. దీనితో ఫ్యాన్స్ డీకేపై ఫైర్ అయ్యారు. అంచనాలు అందుకోలేక పోతున్నావు.

ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎక్కువ సార్లు డకౌట్ అయింది నువ్వే. వెళ్లి కామెంట్రీ చెప్పుకో పో అయినా చాలా మంది డీకేను ధోనీతో పోల్చారు కదా దయచేసి ఇప్పటికైనా అలాచేయడం మానేయండి లేదంటే అలాంటి వాళ్లను జైల్లో పడేయాలి. ధోనీ వరస్ట్ సిట్యుయేషన్‌కూడా డీకే బెస్ట్‌కంటే మెరుగ్గానే ఉంటుందని గుర్తుపెట్టుకోండి అని ఫ్యాన్స్‌ట్రోలింగ్ డీకేకు చికాకు పుట్టిస్తోంది.

ఈ డకౌట్‌తో డీకె చెత్తరికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో 15సార్లు ఔట్‌అయిన బ్యాటర్‌గా మన్‌దీప్‌సింగ్‌తోకలిసి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగులతేడాతో గెలిచింది.

# అరంగేట్రంలోనే విజయ్‌కుమార్ అదుర్స్

**బెంగళూరు:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ రెండు వరుస విజయాల తర్వాత రెండో విజయం నమోదుచేసింది. శనివారం ఢిల్లీకేపిటల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో విజయం అందుకున్నది. ఆర్సీబీ తరపున తొలి ఐపిఎల్ మ్యాచ్ ఆడిన బౌలర్ విజయకుమార్ వైశాక్ అందరినీ ఆకర్షించాడు. తొలిమ్యాచ్‌లోనే మూడు కీలక వికెట్లుతీసి ఢిల్లీపతనం శాసించాడు. ఫామ్‌లో ఉన్న డేవిడ్ వార్నర్ వికెట్‌ను తీసుక్ను విజయ్‌కుమార్ తొలి ఐపిఎల్ వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. తర్వాత ఆల్‌రౌండర్లు అక్షర్‌పటేల్, లలిత్‌యాదవ్‌ల వికెట్లుతీసి మొత్తం 4 ఓవర్లలో 20 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఆర్సీబీ తరపున డెబ్యూ ఐపిఎల్‌మ్యాచ్ ఆడుతూ బౌలింగ్‌లో బెస్ట్‌బౌలింగ్‌ఫిగర్స్ నమోదుచేసాడు. కర్ణాటకకు చెందిన విజయ్‌కుమార్క్ష 2020:21 సీజన్లఓ విజయహజారే ట్రోఫీలో కర్నాటక తరపున దేశవాళీ క్రికెట్‌లో అరంగేట్రంచేసి లిస్ట్‌ఎ మ్యాచ్ ఆడాడు. సయ్యద్‌ముస్తాక్ అలీట్రోఫీద్వారా టి20 క్రికెట్‌లోకి వచ్చాడు. కర్ణాటక తరపున రంజీట్రోఫీసీజన్‌బరిలోకి ప్రవేశించాడు. ఇప్పటివరకూ పది ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లో 38 వికెట్లు 14 టి20ల్లో 22 వికెట్లు, ఏడు లిస్ట్‌ఎ మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసాడు. యార్కర్లు,నకల్‌బాల్స్ వేయడంలో విజయ్ స్పెషలిస్టు. ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌తో ఆడిన తొలిమ్యాచ్‌లోనే తన బౌలింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలుపెట్టాడు. సిఎస్కే,ముంబయి ఇండియన్స్, ఎల్లెస్జీలకు నెట్‌బౌలర్‌గా వెళ్లాలనిచూసినా ఫ్రాంచైజీలు ఆసక్తిచూపలేదు. కెకెఆర్ నెట్‌బౌలర్‌గా ఛాన్స్ వచ్చింది. ఇక ఆర్సీబీ ఆటగాడు రజత్‌పాటీదార్ గాయపడటంతోఆతనిస్థానంలో విజయ్‌కుమార్‌ను రీప్లేస్‌చేసుకుంది.

# ఫ్రాంచైజీలు వెళ్లొచ్చు.. ఆటగాళ్లకు నో!

## సౌదీ లీగ్‌పై బిసిసిఐ కసరత్తులు

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్లు మరేదేశంలోనూ క్రికెట్ లీగ్‌ల్లో ఆడేదిలేదని ఇప్పటికే బిసిసిఐ స్పష్టంచేసినా ఐపిఎల్‌కు మించిన లీగ్‌ను రూపొందిస్తున్నసౌదీ అరేబియా ఫ్రాంచైజీ యజమానులకు సౌదీ కూడా భారీ ఆఫర్ ఇవ్వడంతో ఇపుడు వీరిపరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆ ఆఫర్‌పై బిసిసిఐ స్పందించినట్లు తెలుస్తోంది. తమ టాప్ ఆటగాళ్లు ఆడకపోయినా విదేశీలీగుల్లో భాగస్వామ్యం కాకుండా ఫ్రాంచైజీలను మాత్రం అడ్డుకోబోమని తెలిపింది. ప్రస్తుతం భారత క్రికెట్‌కు ఆడుతున్న టాప్ ప్లేయర్ అయినా సరే విదేశీ లీగుల్లో పాల్గొనేందుకు అనుమతించబోమని, ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అక్కడికి వెళితే ఆపలేమని అది వారి వ్యక్తిగత నిర్ణయం అని చెపుతోంది. ఇప్పటికే ఐపిఎల్‌ఫ్రాంచూఇజీలు దక్షిణాఫ్రికా,దుబాయ్ లీగ్‌ల్లో జట్లను సొంతంచేసుకున్నాయి. ప్రపంచంలో ఏ లీగులో అయినా తమ జట్టు ఉండాలనికోరుకోవడంలో ఆయా ఫ్రాంచేజీల తప్పులేదని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇపుడు సౌదీప్రారంభించే లీగ్‌లో అక్కడి దేశానికి విదేశీ ఆటగాళ్లు అంటే టీమిండియా ఆటగాళ్లు ఆడాలంటే ఇపుడు బిసిసిఐ అనుమతులు తప్పనిసరి అవుతున్నాయనే చెప్పాలి.





# వన్డే కప్‌కు బుమ్రా అయ్యర్ రెడీ!

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మిడిలార్డర్ బ్యాటర్‌శ్రేయస్ అయ్యర్‌ల ఫిట్‌నెస్‌పై బిసిసిఐ కీలక అప్‌డేట్ ఇచ్చింది. బుమ్రాకు సర్జరీ విజయవంతం అయిందని తెలిపిన బిసిసిఐ ప్రస్తుతం ఈ స్పీడ్‌స్టర్ వెన్నునొప్పినుంచి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపింది. ఇకశ్రేయస్ అయ్యర్‌కు వచ్చేవారం సర్జరీ జరగనుందని పేర్కొంది. వెన్నునొప్పితో బాధపడుతున్న అయ్యర్ రెండువారాలపాటు వైద్యులపర్యవేక్షణలోనే ఉంటాడని, తర్వాతనే ఎన్‌సిఎకు వస్తాడని బిసిసిఐ వెల్లడించింది. వెన్ను దిగువభాగంలో తీవ్ర నొప్పితో అల్లాడుతున్న జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ జరిగింది. ఆతడు ఇపుడు పూర్తిగా కోలుకున్నాడు. స్పెషలిస్టులసూచనమేరకు ఈఫాస్ట్‌బౌలర్ ఆరువారాలపాటు రీహ్యాబిలిటేషన్ సెంటర్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో ఆతడు ఎన్‌సిలో శిక్షణకు వస్తున్నట్లు బిసిసిఐ తెలిపింది. అయ్యర్‌కూడా వచ్చే వారం సర్జరీకి వెళుతున్నాడని, సర్జరీ పూర్తి అయ్యాక ఎన్‌సిఎకు వస్తాడని బిసిసిఐ స్పష్టంచేసింది. కాగా బుమ్రా మాదిరిగానే అయ్యర్‌కూడా పూర్తిగా కోలుకుంటే టీమిండియా మరింత పటిష్టం అవుతుంది. వన్డే వరల్డ్‌కప్‌నాటికి బుమ్రా జట్టులోకి వస్తాడని తెలుస్తోంది. మరోవైపు అయ్యర్‌సైతం ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు దూరం అయినా ప్రపంచకప్ టోర్నీకి అందుబాటులోకి వచ్చే ఛాన్స ఉంది.

# తుస్సుమనిపించిన కొత్తపెళ్లికొడుకు మార్ష్



**బెంగళూరు:** పెళ్లిచేసుకున్న వెంటనే నాలుగురోజులకే జట్టులోకి వచ్చిన కొత్తపెళ్లికొడుకు మిచెల్‌మార్ష్ బెంగళూరుజట్టుతో జరిగిన మ్యాచ్‌లో తుస్సుమనిపించాడు. మరోసారి మ్యాచ్‌లో డకౌట్ అయి ఫ్యాన్స్‌కు తీరని నిరాశ మిగిల్చాడు.అసలు ఢిల్లీ కేపిటల్స్‌కు కాలం కలిసిరాలేదు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి చవిచూసింది. ఎంతో ఇరగదీసేస్తాడని అంచనాలువేసిన మిచెల్‌మార్ష్‌కూడా డకౌట్‌తో పూర్తిగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్‌గాపేరున్న మార్ష్ డకౌట్ కావడంతో ఆజట్టు స్థైర్యాన్ని దెబ్బతీసింది. నాలుగు బతులు ఆడిన మార్ష్ ఖాతా తెరవకుండానే పార్నెల్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లి క్యాచ్‌కు వెనుదిరిగాడు.ఐపిఎల్‌లో తొలిరెండుమ్యాచ్‌లు ఆడిన మిచెల్‌మార్ష్ వరుసగా నాలుగుపరుగులేచేసాడు. అనంతరం పెళ్లికోసం ఆసీస్‌కువెళ్లాడు.వారంరోజులు అక్కడే ఉన్నమార్ష్ తన ప్రేయసినే వివాహంచేసుకుని కొత్తపెళ్లికొడుకు ట్యాగ్‌తో ఇండియాకువచ్చాడు. లేడీలక్‌తో అయినా మార్ష్ ఐపిఎల్‌లో చెలరేగుతాడని అందరూ నమ్మితే బోల్తా కొట్టించాడు. కామెంటేటర్లుసైతం కొత్తపెళ్లికొడుకు రష్ అంటూ వ్యాఖ్యానించారు. బౌలింగ్‌లో రెండు వికెట్లతో మెరిసినా బ్యాటింగ్‌లోమాత్రం పూర్తిగా నిరాశపరిచాడు. ఐపిఎల్‌లో 32 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ కేవలం 546 పరుగులుమాత్రమేచేసాడు. 27 వికెట్లుతీసాడు. మార్ష్‌ను ఢిల్లీకేపిటల్స్ 6.5 కోట్లకు సొంతంచేసుకుంది. ఐపిఎల్‌కుముందు భారత్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో మార్ష్ చెలరేగాడు. రెండు అర్ధసెంచరీలతో సిరీస్‌ను ఆస్ట్రేలియా గెలిచేందుకు ముఖ్య కారణం అయ్యాడు. అయితే ఐపిఎల్‌లో మాత్రం ఫామ్‌మెరుగుపరుచుకోలేకపోతున్నాడు.

# చోక్సీకే కోర్టు తీర్పు అనుకూలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** రూ.13వేల కోట్ల మోసం కేసులో భారత్‌లో వాంటెడ్‌గా ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ న్యాయ పోరాటంలో విజేతగా నిలిచినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆంటిగ్వా, బార్బుడా హైకోర్టు చోక్సీకి న్యాయ పోరాటంలో విజేతగా నిలిచినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆంటిగ్వా, బార్బుడా హైకోర్టు చోక్సీకి అనుకూలంగా తీర్పునిచ్చింది. అతను అక్కడ ఉండడానికి అనుమతినిచ్చింది. అప్పీల్‌లతో సహా అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన పరిష్కారాలను చోక్సీ పూర్తి చేయడానికి ఇది లోబడి ఉంటుందని కూడా పేర్కొంది. గత నెలలో, లియోన్-ప్రధాన కార్యాలయ ఏజెన్సీకి అతను చేసిన విజ్ఞప్తి ఆధారంగా రెడ్ నోటీసుల ఇంటర్‌పోల్ డేటాబేస్ నుంచి అతని పేరు తొలగించారు. భారత దేశంనుంచీ పారిపోయిన చోక్సీ ఆంటిగ్వా, బార్బుడాలో ఆశ్రయం పొందాడు. దాదాపు 10 నెలల తర్వాత 2018లో ఇంటర్‌పోల్ చోక్సీపై రెడ్ నోటీసు జారీచేసింది. తనపై రెడ్ నోటీసు జారీ చేయాలని కోరుతూ సిబిఐ దరఖాస్తును చోక్సీ సవాలు చేశారని, ఈ కేసు రాజకీయ కుట్ర ఫలితంగా జరిగిందని ఆరోపించారు. భారత దేశంలోని జైలు పరిస్థితులు, అతని వ్యక్తిగత భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై కూడా అతను ప్రశ్నలు లేవనెత్తాడు. 7,080.86 కోట్ల రూపాయలను చోక్సీ మోసగించాడని, దేశంలోని రూ.13వేల కోట్లకు పైగా బ్యాంకింగ్ స్కామ్‌లో ఇది ఒకటిగా నిలిచిందని సిబిఐ తన ఛార్జ్ షీట్లలో పేర్కొంది.



నీరవ్ మోడీ రూ.6వేల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. చోక్సీ కంపెనీలకు రూ.5వేల కోట్లకుపైగా రుణ ఎగవేతపై కూడా సిబిఐ విచారణ చేస్తోంది. 2021 మేలో ఆంటిగ్వా మరియు బార్బుడాలోని తన అభయారణ్యం నుంచి చోక్సీ అదృశ్య మయ్యాడు. పొరుగున ఉన్న డొమినికాలో కనిపించాడు. అక్కడ అతను అక్రమంగా ప్రవేశించడంతో నిర్బంధించారు. దీనిపై ఆయన కోర్టుకు వెళ్లడంతో ఉపశమనం లభించింది.

# వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 15:** ప్రస్తుతం దేశీయ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ కార్లకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ అండ్ సిఎన్‌జికార్లు విడుదలవుతున్నాయి. భారతీయ విఫణిలో సిఎన్‌జి కార్లకు డిమాండ్ భారీగానే ఉంది. ఈ తరుణంలో తక్కువ ధరలో

## టాప్ 5 సిఎన్‌జి కార్లు ఇవే..

సిఎన్‌జి కొనాలనుకునే వారు ఈ బెస్ట్ కార్లను ఎంపిక చేసుకోవచ్చు. మారుతిసుజుకి కంపెనీకి చెందిన ఆల్టో800 మన జాబితాలో చెప్పుకోదగ్గ బెస్ట్ సిఎన్‌జి కారు. మార్కెట్లో తక్కువ ధర వద్ద లభించే వాహనాల్లో మారుతీ సుజుకి 800 సిఎన్‌జి ఉత్తమ మైలేజ్ అందిస్తుందని రుజువైంది. ఎస్-ప్రెస్సో సిఎన్‌జి కూడా మారుతి సుజుకి కంపెనీకి చెందిన బెస్ట్ సిఎన్‌జి కారు. ఇది కేజీకి 32 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. ఎల్‌ఎక్స్‌ఐ వేరియంట్‌లో మాత్రమే సిఎన్‌జి ఆప్షన్‌లభిస్తుంది.ఇందులో ఒకలీటరు పెట్రోల్‌ఇంజిన్ 56బిహెచ్‌పి పవర్ 82 ఎన్‌ఎమ్ టార్క్ అందిస్తుంది. మారుతి సుజుకి ఆల్టో కే10 కేజీకి 34 కిలోమీటర్ల మైలేజీ అందిస్తూ ఉత్తమ సిఎన్‌జి కారుగా నిలిచింది. ఇందులోని 1.0 లీటర్ కే10 సిరీస్ ఇంజిన్ 56 బిహెచ్‌పి పవర్ 82ఎన్‌ఎమ్ టార్క్ అందిస్తుంది. వ్యాగన్ ఆర్ సిఎన్‌జి ఉత్తమ మైలేజ్ అందించే మారుతి సుజుకి బ్రాండ్. ఒకకేజీ సిఎన్‌జితో 34.05 కిలో మీటర్ల మైలేజ్ అందిస్తుంది.

# విమానాల సంఖ్య కుదిస్తున్న ఎయిరిండియా!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** టాటాల కిందకు వచ్చిన తర్వాత ఎయిరిండియా ఫేట్ మారిపోయింది. ఈ క్రమంలో తాజాగా కంపెనీకి ఉన్న రద్దీ కారణంగా కొన్ని రూట్లలో విమానాల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది. సిబ్బంది, విమానాల కొరతతో ఎయిరిండియా తాత్కాలికంగా ఒమన్, దుబాయ్, అబుదాబి, ఖతార్‌లకు విమానాల ఫ్రీక్వెన్సీని తగ్గించాలని నిర్ణయించింది. ఏప్రిల్ చివరి వారం నుంచి మే చివరి వరకు ఢిల్లీ-మస్కట్, ఢిల్లీ-దుబాయ్, ఢిల్లీ-అబుదాబిల మధ్య ఎయిరిండియా రెండు వైపులా ఒక వారపు విమానాన్ని రద్దు చేసిందని తెలిసింది. నెట్‌వర్క్ అలైన్మెంట్ కారణంగా ఎయిరిండియా విమానాల రద్దు జరిగినట్లు ఒక అధికారి తెలిపారు. ఏప్రిల్ 29 నుంచి మే 27 వరకు శనివారాల్లో తన వారపు ఢిల్లీ-మస్కట్ విమానాలను, ఏప్రిల్ 30 నుంచి మే 28 వరకు ఆదివారం వరకు ఢిల్లీ-దోహా విమానాలను నిర్వహించదు. అలాగే ఢిల్లీ-దుబాయ్ విమానాలను మే 2 నుంచి మే 30 వరకు మంగళవారం, మే 3 నుంచి మే 31 వరకు ఢిల్లీ-అబుదాబి విమానాలను బుధవారాల్లో నడపదు. ఎయిరిండియా ఈద్-ఉల్-ఫితర్ తర్వాత మధ్యప్రాచ్యానికి విమానాలను తగ్గిస్తుంది.



ఎందుకంటే ఆ దేశాల్లో ఈదా సెలవుల తర్వాత ట్రాఫిక్ బాగా పడిపోతుంది. ఇదేసమయంలోఇండియాలో స్కూళ్లకు వేసవి సెలవులు ఉంటున్నందున దేశీయ ట్రాఫిక్ పెరుగుతుందని ఎయిరిండియా అధికారి వెల్లడించారు. అంతర్జాతీయ కార్యకలాపాలను వేగంగా విస్తరించాలని చూస్తున్న ఎయిరిండియా టాటా గత ఆరు నెలలుగా సిబ్బందితో పాటు విమానాల కొరతతో పోరాడుతోంది. ఎయిరిండియా బోయింగ్777 విమానాలకు పైలట్ల కొరత కూడా ఉన్నందున డిమాండ్‌ను తీర్చడానికి తాత్కాలిక ప్రాతిపదికన విదేశీపైలట్‌లను నియమించుకోవాలని కంపెనీ చూస్తోంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 15:** బులియన్ మార్కెట్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ తరుణంలో శనివారం దేశంలో 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.550, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.600 మేర పెరిగింది. కాగా కిలో వెండి ధర రూ.1600 మేర పెరిగింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.61,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,650, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,800లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.57,300, 24 క్యారెట్లు రూ.62,500, కోల్‌కతాలో 22 క్యారెట్లు 56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది.



విజయవాడలో 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్లు రూ.56,650, 24 క్యారెట్లు రూ.61,800లుగా నమోదైంది. ఇక వెండి విషయానికి వస్తే ఢిల్లీలో కిలో వెండి ధర రూ.79,600లు, ముంబైలో కిలో వెండి రూ.79,600, చెన్నైలో కిలో వెండి ధర రూ.83 వేలు, బెంగళూరులో కిలో వెండి ధర రూ.79,600, కేరళలో కిలో వెండి రూ.83వేలు, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ.79,600లుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.83 వేలు, విజయవాడలో కిలో వెండి ధర 83వేల రూపాయలుగా, విశాఖపట్నంలో కిలో వెండి ధర 83వేల రూపాయలుగా నమోదయ్యాయి.

# జియో సినిమాకు ఇక డబ్బులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** జియో సినిమా ఒటిటి ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు షాక్ ఇవ్వనుంది. ప్రస్తుతం ఫ్రీగా సర్వీస్ అందిస్తున్న జియో సినిమా త్వరలో ఛార్జీలు వసూలు చేయనుంది. ఇండియన్‌ప్రీమియర్ లీగ్‌ను జియో సినిమా కోట్లు పెట్టి దక్కించుకుంది. ప్రస్తుతం జియో సినిమాలో ఐపిఎల్ మ్యాచ్‌లో ఫ్రీగా అందిస్తోంది. దీంతో జియో సినిమా ఒటిటి సబ్‌స్క్రిప్షన్ భారీగా పెరిగిపోయింది. వ్యూస్ కూడా భారీగా వస్తున్నాయి. అయితే ఐపిఎల్ ముగిసే నాటికి జియో సినిమా ఒటిటికి డబ్బులు వసూల్ చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా జియో సినిమా ప్లాట్‌ఫారమ్‌లో 100 కంటే ఎక్కువ సినిమాలు, టివి సీరియల్‌లను జోడించాలని కూడా ప్లాన్ చేస్తున్నారు. తద్వారా వాల్ట్ డిస్నీ, నెట్ ఫ్లిక్స్ వంటి ధ్దిగజాలకు పోటీ ఇవ్వాలని జియో ప్లాన్ చేస్తోంది. "రిలయన్స్ మీడియా, కంటెంట్ బిజినెస్ ప్రెసిడెంట్ జ్యోతి దేశ్‌పాండే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విస్తరణ తర్వాత జియో ఛార్జింగ్ ప్రారంభిస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. ధరకు సంబంధించి ఇంకా వ్యూహం ఖరారు కానప్పటికీ, త్వరలోనే ఖరారు కానుంది. వచ్చే నెలలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ముగిసేలోపు కొత్త టైటిల్స్ ప్రవేశపెడతామని, అప్పటి వరకు వీక్షకులు మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించవచ్చని" చెప్పారు. ఐపిఎల్ తర్వాత జియో సినిమాలో సబ్‌స్క్రిప్షన్ చార్జీని ప్రవేశపెట్టవచ్చు. అటువంటి పరిస్థితిలో, మీరు సినిమా లేదా టివి సీరియల్ చూడడానికి రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఎంత రుసుము వసూలు చేస్తారనేది జియో సినిమా త్వరలో తెలియచేస్తోంది. ముఖేష్ అంబానీ గ్లోబల్ మీడియా, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ దిగ్గజంగా మారడానికి ఈ వేదికను సిద్ధం చేస్తున్నారు.

# చాట్‌జిపిటికి పోటీగా కృత్రిమ మేధ : ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** కనీసం ఆరు నెలల పాటు కృత్రిమ మేధ (ఏఐ) వ్యవస్థలను నిలిపివేయాలని పిలుపునిస్తూ బహిరంగ లేఖపై సంతకం చేసిన టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ ఇప్పుడు సొంతంగా కొత్త కృత్రిమ మేధస్సు సంస్థను ఏర్పాటు చేయనున్నారు.



మస్క్ తన ఏఐ సంస్థను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ అనే కొత్త కృత్రిమ మేధస్సు కంపెనీని స్థాపించనున్నారని తెలిపాయి. నెవాడాలో కేంద్రంగా పనిచేయనున్న ఈ కొత్త కంపెనీలో మస్క్ ఏకైక డైరెక్టర్ ఉన్నారు. ఆయన కుటుంబ కార్యాలయాల డైరెక్టర్ జారెడ్ బిర్చాల్‌ను కార్యదర్శిగా పేర్కొంటూ రిజిస్టర్ అయింది. కాగా కృత్రిమ మేధస్సు అభివృద్ధి గురించి గతంలో ఆందోళన వ్యక్తం చేసిన మస్క్ తన కొత్త ప్రాజెక్టుకు నాయకత్వం వహించడానికి శాస్త్రవేత్త ఇగోర్ బాబూస్కిన్‌తో సహా ఇద్దరు మాజీ పరిశోధకులను నియమించినట్లు తెలిసింది. ప్రస్తుతానికి ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ గురించి పూర్తి వివరాలు రహస్యంగా ఉంచినప్పటికీ మస్క్ సత్యాన్ని అన్వేషించే ఏఐ మోడళ్లను రూపొందించడంపై దృష్టిసారించారని తెలుస్తోంది. ప్రముఖ ఏఐ లాంగ్వేజ్ మోడల్ చాట్‌జిపిటికి పోటీగా దీటైన ఏఐ వ్యవస్థను అభివృద్ధి చేయాలని చూస్తున్నట్లు సమాచారం. మస్క్ గతంలో చాట్‌జిపిటిని విమర్శించారు. దీన్ని రాజకీయ పక్షపాతం కోసం, కొందరు వ్యక్తుల నియంత్రణ కోసం అభివృద్ధి చేశారని ఆరోపించారు. అణుబాంబుల కంటే ఏఐ ఎక్కువ ప్రమాదకరం అని, దీనిబదులు అణ్వాయుధాలను తయారీకి అనుమతించడం ఉత్తమం అని వాదించాడు.

# ఐసిఐసిఐ వడ్డీరేట్లు పెంపు

**ముంబై, ఏప్రిల్ 15:** ఐసిఐసిఐ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు పెంచింది. రూ.2కోట్ల నుంచి రూ.5కోట్ల మధ్య ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. 7 రోజుల నుంచి 10సంవత్సరాల వరకు మెచూరిటీ ఉన్న డిపాజిట్లపై 4.75శాతం నుంచి 6.75శాతంమధ్య వడ్డీరేట్లు పొందవచ్చు. ఐసిఐసిఐ బ్యాంకు ఇప్పుడు ఒక సంవత్సరం నుంచి 15 నెలల కాలవ్యవధితో డిపాజిట్లపై గరిష్టంగా 7.25శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 7 రోజుల నుంచి 29 రోజులలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీరేటును ఇస్తుంది. 30 రోజుల నుంచి 45 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై ఐసిఐసిఐబ్యాంకు 5.50శాతం వడ్డీరేటును అందచేస్తోంది. ఐసిఐసిఐ బ్యాంకు ప్రకారం 46 రోజుల నుంచి 60 రోజుల వరకు డిపాజిట్‌అవధి 5.75శాతం చొప్పున వడ్డీని పొందనున్నాయి. అయితే 61 రోజుల నుంచి 90 రోజులలో ఒకదానికి 6శాతం చొప్పున వడ్డీ లభించనుంది. 91 నుంచి 184 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు ఇప్పుడు 6.50శాతం వడ్డీని పొందుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.